తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 73, పేజీలు : 10+4 వెల : 6.50




## సమున్నత విజ్ఞాన మూర్తి
## సామాజిక సమానత్వ స్ఫూర్తి

సామాజిక ఉద్యమ నిర్మాత, రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న

## డా.బాబా సాహెబ్ అంబేడ్కర్
## 125 అడుగుల
## కాంస్య విగ్రహావిష్కరణ

శుక్రవారం, 14 ఏప్రిల్ 2023

మధ్యాహ్నం 2 గంటలకు..

గౌరవ ముఖ్యమంత్రి

శ్రీ కె. చంద్రశేఖరరావు గారి చేతుల మీదుగా

ప్రపంచంలో కెల్లా ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందాం.

విశ్వ విజ్ఞాన మూర్తికి వినమ్ర నివాళులు అర్పించుకుందాం

షెడ్యూల్డ్ కులాల సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ



గౌరవ అతిథి

శ్రీ ప్రకాశ్ అంబేడ్కర్ గారు

మాజీ లోక్ సభ సభ్యులు,
బాబాసాహెబ్ అంబేడ్కర్
గారి మనుమడు

# దేశానికి దిక్సూచి తెలంగాణ దళితబంధు

## దళితుల స్వావలంబన కోసం వినూత్న విప్లవాత్మక పథకం.
## దేశంలోనే కాదు ప్రపంచంలోనే మరెక్కడా లేని అతిపెద్ద నగదు బదిలీ పథకం.

- దళితకుటుంబం తమకు వచ్చిన, నచ్చిన ఉపాధి లేక వ్యాపారం ప్రారంభించడానికి 10 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని ఉచిత గ్రాంటు రూపంలో ప్రభుత్వం అందిస్తున్నది.
- తిరిగి చెల్లించవలసిన అవసరం లేదు, బ్యాంకు లింకేజీ లేదు. • ఇప్పటి వరకు దళితబంధు పథకం ద్వారా రూ. 3,832 కోట్ల ఖర్చుతో 38,323 దళిత కుటుంబాలకు లబ్ది చేకూరింది. మేలైన ఉపాధి మార్గాన్ని ఎంచుకొని మెరుగైన జీవితాన్ని పొందారు. • ఈ ఆర్థిక సంవత్సరంలో దళితబంధు ద్వారా 1,77,000 మందికి లబ్ది చేకూర్చేందుకు బడ్జెట్‌లోరూ.17,700 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దశల వారీగా రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకూ ప్రభుత్వం దళితబంధు ప్రయోజనాలు అందించనుంది.

## ఎస్.సి. సబ్ ప్లాన్ : దళిత సామాజిక వర్గ సంక్షేమం కోసం ఏడేండ్లలో చేసిన మొత్తం ఖర్చు రూ.1,13,192 కోట్లు

**దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ప్రజల జనాభా దామాషాకు అనుగుణంగా నిధుల కేటాయింపు జరిగే విధంగా ఎస్.సి. ప్రత్యేక ప్రగతి నిధి చట్టాన్ని ప్రవేశపెట్టింది.**

- ఒక ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి. వర్గాలకు కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోతే వాటిని తరువాతి ఆర్థిక సంవత్స రానికి బదిలీ చేయాలనే నిబంధనను చట్టంలో పొందు పరిచిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం.
- 2004 నుండి 2014 వరకు దశాబ్ద కాలంలో ఆనాటి ప్రభుత్వం ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 16,000 కోట్ల రూపాయలు మాత్రమే.
- తెలంగాణ ప్రభుత్వం ఏడేండ్లలో ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 1,13,192 కోట్ల రూపాయలు.
- ఇది తెలంగాణ ప్రభుత్వానికి ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధికి బలమైన నిదర్శనం.

## చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారాల్లో దళితులకు 15% రిజర్వేషన్

దేశంలో ఎక్కడా లేని విధంగా లాభసాటి వ్యాపారాలైన ఫెర్టిలైజర్ షాపులు, మెడికల్ షాపులు, మద్యం షాపుల లైసెన్సుల కేటాయింపుల్లో షెడ్యూల్ కులాల వారికి 15 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ఏకైక ప్రభుత్వం.

## విదేశాలలో ఉన్నత విద్యకు రూ. 20 లక్షల స్కాలర్ షిప్

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులకు 20 లక్షల రూపాయల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నది
దేశంలో ఇంత పెద్ద మొత్తంలో స్కాలర్ షిప్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

## 1001 గురుకుల విద్యాలయాలు

- బలహీన వర్గాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం 1001 గురుకుల విద్యాలయాలను అందుబాటులోకి తెచ్చింది.
- మేలైన వసతులతో పాటూ ఇంగ్లీష్ మీడియంలో ప్రామాణిక విద్యను అందిస్తున్నది. అంత ర్జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునే విధంగా విద్యార్థులకు శిక్షణనిస్తున్నది.
- గురుకుల విద్యాలయాలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలలో ప్రవేశాలను సాధిస్తున్నారు.

తెలంగాణ ఆచరిస్తున్నది..
దేశం అనుసరిస్తున్నది

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



గురువారం న్యూఢిల్లీలోపోషకాహారంపై జరిగిన సదస్సులో కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

# 'ఉక్కు' సెగ

≫ మంత్రి ప్రైవేటీకరణ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నట్లుగా వ్యాఖ్యానించడంతో తమ దెబ్బకు కేంద్రం వెనకడు గు వేసిందని బిఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించింది. బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎపీలో ఈ అంశంలో తొలి విజయం సాధించిందని అన్నారు. మంత్రి కేటీఆర్ కేంద్రానికి లేఖరాయడంతో పాటు స్టీల్ ప్లాంట్‌కు తెలంగాణ నుంచి అధికారుల బృందాన్ని పంపడంతో బిజెపి వెనక్కు తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. తెలంగాణ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ విషయంలో తెగించి కొట్లాడాం కాబట్టే కేంద్రం తాత్కా లికంగా వెనకడుగు వేసిందని అన్నారు. కేసీఆర్ దెబ్బ అంటే అట్లుంటదని అన్నారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ దెబ్బకు కేంద్రం దిగి వచ్చిందని అన్నారు. ఇది బిఆర్ఎస్, కర్మాగారం కార్మికులు, ఎపి ప్రజల విజయమని ఆయన స్పష్టం చేశారు. తమపై ఇష్టం వచ్చినట్లు ఏపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని, తమ జోలికి రాకపోతేనే వారికి మంచిదని ఆయన హితవు పలికారు. అయితే దీనిపై ఎపి మంత్రులు ఘాటుగానే స్పంధించారు. మంత్రి సిదిరి అప్పలరాజు కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. హరీష్‌రావును ఉద్దేశించి మట్లాడుతూ నువ్వేమో మంత్రివి, మీ మామ గారు ముఖ్యమంత్రి, ఆయన కొడుకు ఒక మంత్రి, తెలంగాణ మీ జాగీరా అని ప్రశ్నించారు. ప్రాంతీయతను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. మా ఆంధ్ర వాళ్ల తెలంగాణకు రావడం మానేసస్తే అక్కడేమీ ఉండదని, అడుక్కోవడం ఒక్కటే మిగులుతుందని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తాము ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు అనుకూలంగా లేమని, కేంద్రంతో ఇప్పటికే తమ నేతలు, ముఖ్యమంత్రి పలుమార్లు చర్చించడం జరిగిందని అన్నారు. అయినా తెలంగాణను వదిలిపెట్టి ఆంధ్రకు సంబంధించిన అంశాల్లో జోక్యం చేసుకోవడానికి వారికి ఏ పని అని ప్రశ్నించారు. మంత్రులు పేర్నినాని, కారుమూరు నాగేశ్వర రావులు కూడా తెలంగాణ మంత్రుల తీరును విమర్శించారు. సింగరేణి వల్ల విశాఖ ఉక్కుకు ఎటువంటి ప్రయోజనం ఉండదని ఏపీ నేతలు పేర్కొంటున్నారు. సింగరేణిలో లభించే బొగ్గు కేవలం థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్‌లకు మాత్రమే ఉపయోగపడుతుందని, ఇది స్టీల్ ప్లాంట్‌కు ముడి సరుకుగా పడదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విడుదల చేసి టెండర్ నోటీసుల్లో వర్కింగ్ క్యాపిటల్‌ను సర్దుబాటు చేయడం కాని, ముడి సరుకును ఇవ్వడం ద్వారా గాని బిడ్డింగ్‌లో స్పష్టంగా పేర్కొంది. వివిధ సంస్థలు పెట్టిన పెట్టుబడికి ప్రతిగా స్టీల్‌ను ఇస్తామని కూడా పేర్కొంది. అయితే ఇక్కడ స్టీల్‌ను ఏ ధరకు ఇస్తామన్న స్పష్టత కూడా లేదు. తెలంగాణ సింగరేణి ఇచ్చే బొగ్గు ఉపయోగపడదని, నిధులు సమకూర్చే స్థాయి ఆ సంస్థకు లేదని వైఎస్సార్సీపీ నేతలు వాదిస్తున్నారు. మరోపక్క కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ఫగ్గల్‌సింగ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కేవలం రాజకీయ ఎత్తుగడగా మాత్రమే బిడ్డింగ్‌లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతోందని అన్నారు.

# పేదల ఇళ్లు త్వరలో పూర్తి

≫చేస్తోందన్నారు. జగనన్న కాలనీల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం రూ.32.909 కోట్లు ఖర్చు చేసామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల కింద 28,554.64 ఎకరాలు కేటాయించామని, వాటి విలువరూ.17,132.8 కోట్లు అని తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ(అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారిశుధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగన్ అన్నారు. ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీలంటే ఇళ్ల సుమహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి ముమ్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు. ప్రతి కాలనీలో విద్యాసంస్థ. విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు. ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.. జగనన్న కాలనీల్లోని ఇళ్ళు, టిడ్కో ఇళ్ల నిర్మాణంపై వస్తున్న అసత్య ప్రచారాలకు గట్టి ప్రతిఘటన ఇచ్చే రీతిలో నిర్మాణాలుండాలన్నారు. రాష్ట్రమంతటా వ్యర్ధ జలాల శుద్దికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విజయవాడ, విశాఖ నగరాలనఅభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి గ్రామం. పట్టణం, నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు. మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్దను చేపట్టాలన్నారు. ఎక్కడా మంచినీటి తలెత్తకూడదన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, బీచ్ కారిడార్ ప్రాజెకు, పోలవరం నుంచి గోదావరి జలాలను పైపుల ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు. ఈ పనులన్నింటిని శరవేగంగా పూర్తి చేయాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలన్నారు. టిడ్కో ఇళ్లను పట్టించుకోక పోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు. అందువలన ఏ రకంగా ఇళ్లను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు. ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు.

# పిటిషన్ ఉపసంహారించుకున్న అమరావతి రైతులు

**విజయవాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు వీలుగా ఆర్-5 జోన్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన జీవోపై స్టేపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. మీరు భూములిచ్చినందు వల్ల మీరు చెప్పినట్లు చేయాలనే వాదన అభ్యంతర కరమని పిటిషనర్లపై సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించినట్లు సమాచారం. మీరిచ్చిన 35 సెంట్ల భూమి నుంచి పేదలకు స్థలం ఇస్తున్నారా ?, 75వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే మీకు వచ్చే నష్టం ఏమీటని పిటిషనర్‌ను సుప్రీంకోర్టు ప్రశ్నిం చింది. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పేదలకు ఇళ్ళు ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. సీఆర్డీఏ చట్టంలో సవరణలు చేసింది. ఆర్-5 జోన్ ఏర్పాటు చేసి, అక్కడ ఇళ్ళ స్థలాలు కేటాయించింది. సీఆర్‌డిఎ చట్ట ప్రకారం పేదలకు 5శాతం ఇళ్ళస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన జీవో అమలు కాకుండా అమరావతి రైతుల పేరిట ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

# 100 ఆత్మీయ సమావేశాలు

≫ పర్యవేక్షణ లేకుంటే పిల్లలు మత్తు పదార్ధాలకు బానిస అవుతారన్నారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా నెంబరు1గా ఉండాలన్నారు. సమాజమే దేవాలయం అని ఎన్టీఆర్ అన్నారన్నారు. తాము అధికారంలోకి రాగానే ఆ పనిచేస్తామన్నారు. ఎన్టీఆర్ కుటుంబం ప్రజల మధ్యనే ఉంటున్నారన్నారు. ఆయన కుమార్తె భువనేశ్వరి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆయన కుమారుడు బసవతారకం ఆస్పత్రి ద్వారా క్యాన్సర్ రోగులు వైద్యం అందిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తుందన్నారు. పేదలను, మధ్యతరగతి వర్గాలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎన్నికల్లో చేస్తానన్న వాగ్దానాలన్నింటి జగన్ పక్కనపెట్టేసాడన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాక్షసపాలన అంతం అయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. టిడిపి కార్యకర్తలు గ్రామాల్లో అయిదు కుటుంబాలను స్థితిగతులకు గమనించి, వారి సంక్షేమ బాధ్యతను తీసుకుని వారికి అండగా నిలవాలన్నారు. నిమ్మకూరులో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు వచ్చిన చంద్రబాబుకు బంధువులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్టీఆర్ కుమారుడు నందమూరి హరికృష్ణ ఇంటిని, ఆయన అత్తగారింటిని చంద్రబాబు పరిశీలించారు.



గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తున్న కేంద్రమంత్రి జితేందర్ సింగ్

## డిగ్రీ విద్యార్థిని హత్య కేసులో

# నిందితునికి జీవితఖైదు

### పల్నాడు జిల్లాలోనే దిశ చట్టం ద్వారా శిక్ష పడిన మొదటి కేసు

**నరసరావుపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** డిగ్రీ విద్యార్థిని అనూష హత్య కేసులో గురువారం కోర్టు తుది తీర్పును ప్రకటించింది. నిందితుడు విష్ణువర్ధన్‌రెడ్డికి జీవితఖైదు విధించారు. 2021 ఫిబ్రవరి 21న నరసరావుపేటలో విద్యార్థిని అనూష హత్యగావించబడింది. కాగా వివరాలను పోలీస్ అధికారులు తెలియజేశారు.

పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో కోటా అనూష అనే విద్యార్థిని, మేడం విష్ణువర్ధన్‌రెడ్డి అనే విద్యార్థి బిఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్నారు. ఇద్దరూ ఏడాది కాలం పాటు ఇష్టపడి సన్నిహితంగా మెలిగారు. ఘటన జరిగిన ఒక నెల ముందు అనూష వేరొకరితో సన్నిహితంగా ఉండటాన్ని నిందితుడు విష్ణువర్ధన్‌రెడ్డి సహించలేకపోయాడు. తనని దూరం పెట్టడం సహించలేని నిందితుడు 2021 ఫిబ్రవరి 24న అనూషను కాలేజీ నుండి ఆటోలో ఎక్కించుకొని రావిపాడు గ్రామ శివారు పొలాల్లోకి తీసుకెళ్లాడు. అక్కడ ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది.

ఆవేశంతో అనూషపై విష్ణువర్ధన్‌రెడ్డి దాడి చేయడంతో అనూష అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని గోవిందాపురం మైనర్ కాలువలో పడవేశాడు. అనూష తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 24 గంటల్లోనే విష్ణువర్ధన్‌రెడ్డిని గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి పోలీస్ ఉన్నతాధికారులు ఆ కేసును దిశ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. దర్యాప్తు అధికారిగా దిశ డిఎస్పీ యు.రవిచంద్ర విచారణ చేశారు. వాదోపవాదాల అనంతరం సంఘటన జరిగిన రెండు సంవత్సరాల తర్వాత విష్ణువర్ధన్‌రెడ్డికి జీవితఖైదు, రూ.2500లు జరిమానా విధిస్తూ 13వ అదనపు సెషన్స్ జడ్జి తీర్పును ప్రకటించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి దర్యాప్తు అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# సిఐడి నోటీసులు

≫తదితర వివిధ సంఘాల నాయకులు అనేక సందర్భాల్లో పోలీసులు చర్యలను నిరసిస్తూ తమ గళాన్ని వినిపించారని పేర్కొన్నారు. ఈ అంశంపై సిఐడి పోలీసుల దుందుడుకు చర్యను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, భారత సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళడానికి ఆల్ ఇండియా యూనియన్ తగు చర్యలుతీసుకుంటుందని, ప్రస్తుతం న్యాయవాదులపై దాడులు, హత్యాయత్నాలు, హత్యలు జరుగుతున్న పరిస్థితుల్లో న్యాయవాదుల రక్షణ చట్టంకోసం దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్న దశలో ఎపి సిఐడి తీసుకున్న చర్య న్యాయవాదులపై చట్టాన్ని అతిక్రమించి జరుగుతున్న దాడిగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భావిస్తోందని తెలిపారు. రౌండ్‌టేబుల్‌లో పాల్గొన్న సుంకర, జడ శ్రావణకుమార్ తదితర వివిధ సంఘాల నాయకులకు జారీ చేసిన నోటీసులను సిఐడి పోలీసులు ఉపసంహరించుకో వాలని, లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమకార్యాచరణపడతామని హెచ్చరించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 465575
2nd Prize Rs.7000/- 85135
3rd Prize Rs.3500/-
08471 10361 32081 39186 51144
76518 76680 82606 88298 89323
4th Prize Rs.200/-
0880 0909 1944 2357 3877 3883 4139
5229 5997 9961
5th Prize Rs.100/-
0201 1411 4561 6500 7444 7799 8071
9276 9860 9878
6th Prize Rs.50/-
0096 1553 2928 3936 5393 7040 8640
0107 1595 2972 4040 5454 7041 8712
0269 1643 2996 4295 5479 7092 8729
0342 1711 3012 4343 5511 7162 8937
0381 1749 3052 4451 5534 7164 9159
0444 1799 3136 4459 5557 7401 9165
0456 1994 3266 4473 5798 7456 9190
0507 2100 3368 4498 6108 7580 9255
0685 2312 3373 4686 6129 7681 9554
1005 2472 3414 4747 6282 7803 9817
1024 2512 3627 4870 6620 7910
1108 2555 3630 4939 6646 8110
1141 2645 3650 5214 6689 8177
1305 2697 3725 5255 6759 8458
1431 2712 3856 5266 7007 8606

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 158762
2nd Prize Rs.7000/- 24970
3rd Prize Rs.3500/-
10752 10771 33331 44557 50577
66100 71306 74402 91271 91871
4th Prize Rs.200/-
0735 2649 3247 6144 6784 7406 8177
9656 9781 9794
5th Prize Rs.100/-
1260 1262 3376 3930 5093 7073 7334
7838 8032 8459
6th Prize Rs.50/-
0032 1635 2457 4395 5808 7355 8638
0056 1745 2548 4437 5813 7410 8816
0096 1793 2619 4532 6176 7483 8829
0357 1889 2690 4573 6253 7506 8838
0457 2002 2867 4653 6378 7629 8929
0770 2078 2916 4732 6416 7717 9035
0828 2092 3017 4773 6527 7860 9049
0855 2155 3114 5219 6643 7994 9111
0893 2173 3140 5275 6677 8091 9481
1017 2232 3540 5360 6888 8186 9963
1060 2256 3783 5462 7032 8278
1171 2319 3794 5464 7042 8357
1447 2362 4228 5500 7102 8415
1519 2416 4302 5545 7109 8563
1610 2438 4328 5796 7113 8582

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:13/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 769148
2nd Prize Rs.7000/- 44276
3rd Prize Rs.3500/-
04125 08666 19538 21072 35229
72686 83771 83910 85241 98043
4th Prize Rs.200/-
1598 2502 2675 3821 4185 5144 6927
8372 8711 9091
5th Prize Rs.100/-
0434 5091 6288 6455 6641 7193 8188
8455 9072 9548
6th Prize Rs.50/-
0024 1290 3235 5047 6590 7541 8965
0232 1401 3425 5148 6689 7631 9152
0240 1513 3499 5225 6696 7876 9175
0266 1580 3546 5355 6700 7892 9218
0320 1635 3596 5419 6771 8060 9226
0413 2132 3717 5601 6859 8071 9336
0421 2181 3736 5817 6901 8231 9586
0442 2230 4014 5964 6967 8321 9742
0793 2452 4158 6043 7191 8347 9783
0923 2646 4281 6091 7198 8513 9790
0960 2932 4421 6153 7267 8617
0974 2998 4444 6269 7278 8778
1016 3014 4481 6308 7306 8845
1083 3016 4897 6333 7335 8881
1125 3155 4936 6386 7425 8884

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 384957
2nd Prize Rs.7000/- 51485
3rd Prize Rs.3500/-
04026 09312 27466 34733 46355
48854 53140 55506 75671 77260
4th Prize Rs.200/-
0434 0869 1391 2621 4656 7381 8098
8210 8371 8598
5th Prize Rs.100/-
0819 1701 2998 4389 5030 5854 8088
8629 8855 8922
6th Prize Rs.50/-
0006 1258 2645 4604 5888 7503 9226
0195 1499 2838 4650 5935 7506 9233
0222 1637 3288 4675 5946 7528 9234
0236 1655 3329 4883 5960 7768 9362
0255 1656 3397 4960 5980 7809 9384
0272 1677 3417 4973 6099 7961 9484
0278 1763 3436 4978 6365 8215 9526
0336 1838 3501 5027 6572 8240 9804
0483 2106 3666 5047 6602 8291 9844
0527 2132 3700 5114 6803 8403 9967
0556 2172 3731 5421 6820 8458
0592 2242 3756 5562 6940 8722
0614 2382 3926 5634 7073 8844
1069 2448 3978 5645 7087 8974
1169 2504 4594 5862 7189 9060

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 817426
2nd Prize Rs.7000/- 75152
3rd Prize Rs.3500/-
09289 39884 40787 41582 47089
53447 59987 66591 69843 71711
4th Prize Rs.200/-
0580 0635 1302 2378 2459 3331 5606
9487 9783 9880
5th Prize Rs.100/-
0352 0767 0821 2266 3352 4377 7223
7437 9441 9933
6th Prize Rs.50/-
0064 1367 3147 4319 5910 7021 8620
0083 1413 3368 4497 6091 7042 8652
0129 1499 3548 4659 6163 7063 8965
0242 1658 3554 4664 6296 7120 9029
0374 1680 3564 4746 6329 7203 9218
0492 1765 3587 4782 6382 7211 9675
0511 1872 3626 4825 6461 7466 9745
0627 2036 3895 4903 6464 7515 9869
1035 2115 3951 5204 6490 7534 9881
1072 2310 4069 5406 6508 7665 9967
1114 2387 4085 5450 6555 7962
1169 2604 4096 5602 6634 8002
1303 2785 4139 5623 6813 8478
1323 2852 4176 5723 6845 8482
1331 2854 4195 5902 6981 8611

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 321735
2nd Prize Rs.7000/- 01814
3rd Prize Rs.3500/-
02647 04440 24916 32685 33476
48419 50685 78815 83019 90401
4th Prize Rs.200/-
1287 1375 1791 3538 4346 4579 5093
6348 7964 9561
5th Prize Rs.100/-
2943 3173 4015 6778 6844 7864 8908
9678 9775 9969
6th Prize Rs.50/-
0094 2006 2920 4243 6148 7416 9191
0480 2076 2946 4491 6317 7504 9244
0489 2163 3248 4506 6403 7705 9274
0588 2213 3252 4529 6449 7862 9524
0809 2249 3280 4703 6497 7878 9609
0838 2295 3449 4907 6638 7926 9670
0877 2299 3471 5170 6699 8057 9802
0942 2363 3636 5498 6828 8093 9810
1141 2485 3696 5509 6922 8484 9911
1467 2526 3796 5512 7052 8628 9932
1808 2537 3802 5701 7160 8755
1855 2574 4044 5833 7232 8783
1874 2591 4087 6001 7302 8851
1926 2787 4109 6041 7370 8980
1942 2908 4182 6122 7391 9183

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 624868
2nd Prize Rs.7000/- 87387
3rd Prize Rs.3500/-
00962 07669 12409 23721 27247
44494 59060 59129 82748 82859
4th Prize Rs.200/-
1374 1523 2150 3086 5550 5814 6302
7731 7832 9797
5th Prize Rs.100/-
0156 0930 3010 3566 5362 5817 6333
6483 9118 9489
6th Prize Rs.50/-
0351 1747 3712 4564 6104 7508 8785
0448 1849 3759 4908 6380 7642 8881
0631 2223 3804 5096 6479 7700 9074
0701 2226 3857 5118 6502 7782 9139
0886 2234 3881 5134 6535 7950 9504
0951 2243 3942 5152 6553 7962 9513
0990 2283 3955 5432 6791 7994 9523
1076 2298 3991 5447 6812 8066 9560
1163 2634 4013 5521 6919 8098 9801
1284 3299 4069 5535 7115 8188 9938
1416 3348 4071 5601 7192 8248
1519 3524 4105 5785 7235 8419
1587 3532 4323 5875 7273 8535
1606 3541 4333 5904 7285 8550
1627 3701 4505 5924 7349 8775

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 355617
2nd Prize Rs.7000/- 22949
3rd Prize Rs.3500/-
00021 02979 13247 16450 20920
27921 43902 70996 91186 96296
4th Prize Rs.200/-
0100 0755 2063 3028 4697 5318 5911
6281 6534 8191
5th Prize Rs.100/-
0670 1141 1238 2421 2868 3663 5901
7798 8501 9601
6th Prize Rs.50/-
0157 1365 2532 3922 5450 6981 8498
0268 1595 2667 3931 5463 6986 8842
0281 1769 2781 3935 5481 7311 9085
0296 1845 3047 4060 5495 7345 9242
0334 1878 3091 4200 5785 7412 9325
0355 1899 3159 4232 5888 7446 9354
0364 1919 3170 4241 5960 7489 9787
0374 1951 3176 4267 6042 7620 9816
0459 2000 3250 4268 6213 7787 9911
0742 2010 3302 4391 6385 7850 9918
0904 2130 3362 4483 6390 7892
0912 2156 3709 4662 6414 8058
0943 2199 3798 5114 6514 8174
1253 2351 3815 5402 6606 8266
1319 2396 3855 5436 6875 8346

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 172920
2nd Prize Rs.7000/- 65116
3rd Prize Rs.3500/-
02739 09290 25417 28863 30482
31251 57098 64215 79431 97478
4th Prize Rs.200/-
0742 0831 1551 3145 4818 5571 6289
7865 8673 9161
5th Prize Rs.100/-
0030 0147 1324 1443 6413 6568 6570
7373 7977 8094
6th Prize Rs.50/-
0145 1240 3442 4803 6407 7680 8835
0284 1271 3517 4891 6516 7775 8912
0395 1308 3521 5031 6549 7904 8995
0399 1682 3572 5110 6582 8007 9001
0515 1740 3635 5160 6699 8069 9071
0571 1754 3658 5205 6954 8075 9212
0625 2091 3776 5465 6976 8097 9242
0712 2200 4071 5573 6978 8171 9298
0745 2363 4076 5616 7013 8186 9592
0886 2373 4358 5674 7104 8188 9860
1034 2600 4412 5682 7186 8271
1035 2901 4587 5733 7352 8578
1115 3015 4619 5867 7391 8599
1138 3237 4781 6005 7628 8638
1206 3326 4785 6399 7642 8694

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 152711
2nd Prize Rs.7000/- 32302
3rd Prize Rs.3500/-
11067 12920 16530 22890 26670
26884 34977 63728 80113 95511
4th Prize Rs.200/-
0463 0741 1971 2650 4079 4443 6112
6624 7374 9975
5th Prize Rs.100/-
0339 0508 0698 1115 1881 2230 4506
7269 7851 7993
6th Prize Rs.50/-
0019 1929 3338 4215 5671 6607 8238
0140 2049 3341 4246 5706 6991 8262
0156 2306 3344 4317 5793 7093 8728
0271 2405 3401 4445 5808 7100 8780
0363 2417 3414 4494 5855 7155 8818
0504 2452 3493 4612 6096 7170 9051
0743 2460 3543 4661 6215 7213 9163
0849 2957 3635 4736 6282 7311 9340
1104 2995 3659 4765 6288 7397 9647
1172 3027 3664 4830 6348 7473 9825
1286 3093 3700 5148 6417 7531
1356 3193 3767 5170 6462 7708
1448 3221 3851 5440 6478 7873
1603 3264 4012 5494 6515 7991
1922 3330 4148 5565 6556 8015

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 831438
2nd Prize Rs.7000/- 64987
3rd Prize Rs.3500/-
18639 29209 31144 42739 53287
64734 75528 86396 86618 97316
4th Prize Rs.200/-
0953 2594 3306 3624 5797 5889 6379
6757 8521 9313
5th Prize Rs.100/-
1467 2043 2540 3694 5405 6305 6329
6552 7933 9553
6th Prize Rs.50/-
0000 1389 2782 4712 6085 7575 9005
0054 1423 2884 4860 6167 7626 9023
0128 1565 2941 5001 6399 7704 9196
0292 1568 2966 5096 6444 7765 9347
0444 1577 3089 5121 6641 7910 9362
0546 1753 3364 5330 6665 7974 9682
0593 1808 3526 5361 6714 8167 9869
0602 1828 3545 5628 6828 8393 9898
0616 2020 4205 5784 6902 8479 9944
0622 2106 4243 5787 6953 8571 9945
0659 2115 4352 5914 6964 8629
0782 2131 4400 5923 7042 8725
1039 2218 4512 6016 7285 8759
1181 2279 4550 6022 7290 8957
1381 2430 4579 6053 7291 8982

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 139846
2nd Prize Rs.7000/- 74782
3rd Prize Rs.3500/-
17305 17765 28944 39176 41936
52688 63453 74220 85378 96825
4th Prize Rs.200/-
0210 0728 2533 4522 4783 6018 6514
6997 7693 8520
5th Prize Rs.100/-
0398 4089 4332 5899 6040 6048 6096
6799 7861 8410
6th Prize Rs.50/-
0053 1108 2475 4369 5759 7188 8274
0273 1178 2510 4487 5866 7234 8341
0364 1375 2530 4821 6202 7318 8802
0472 1579 2568 4981 6444 7418 9255
0489 1583 2759 5050 6477 7477 9285
0491 1663 2965 5136 6551 7569 9312
0524 1782 2973 5155 6590 7576 9596
0756 1791 3114 5249 6762 7601 9710
0772 1862 3378 5368 6797 7652 9782
0927 2111 3416 5415 6901 7662 9841
0928 2123 3546 5505 6920 7928
0958 2195 3621 5521 6975 7938
0983 2349 3682 5622 7053 7961
1008 2359 3949 5658 7144 8092
1012 2437 4213 5738 7179 8093

# కుట్ర కోణం లేదు..

≫షనర్ ద్వారా సాక్ష్యం నమోదుకు అవకాశం ఇవ్వాలని పిటిషన్‌లో ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉందన్నారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో జగన్ పొందుపరిచారు. కోర్టు సిఎం హోదాలో హాజరైతే భద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు కుడా తలెత్తాయని పేర్కొన్నారు. అందుకే అడ్వకేట్ కమీషనర్‌ను నియమించి ఆయన సాక్ష్యంతో నమోదు చేయాలని పిటిషన్‌లో సీఎం జగన్ ఎన్ఐఏ కోర్టును అభ్యర్థించారు. ఈ కేసు దర్యాప్తును కుడా మరింత లోతుగా జరపాలంటూ మరో పిటిషన్ కుడా జగన్‌వేసారు. జగన్ రెండవ పిటిషన్ కొట్టివేయాలని ఎన్ఐఎ కోర్టును కోరింది.

# కరోనా తాజా కేసులు

≫ఉండగా కరోనా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. దేశంలో కొవిడ్ స్థానికంగా వ్యాప్తిచెందే రోగాలస్థాయికి చేరుకున్నదని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో మరో పదినుంచి 12రోజులపాటు కేసుల ఉధృతి కొనసాగుతుందని తర్వాత తగ్గుముఖం పడుతుందని చెపుతున్నారు. ఒమిక్రాన్, దాని ఉపవేరియంట్ ఎక్స్‌బిబి.1.16 కారణంగా కేసుల పెరుగుదల వేగంగా ఉన్నా వైరస్ తీవ్రత తక్కువగా ఉందని వెల్లడించారు. ఫిబ్రవరిలో 21.6శాతంగా ఉన్న ఈ వేరియంట్ మార్చినాటికి 35.8శాతానికి చేరింది. అయితే ఆసుపత్రుల్లో చేరికలు ఎక్కువ నమోదుకావడంలేదు. దేశంలో కొవిడ్ వైరస్ ఎండెమిక్ దశలోకి వెళుతోంది. వచ్చే 10నుంచి 12రోజులు కొత్తకేసులు పెరుగుతాయి. తర్వాతనుంచి వైరస్ వ్యాప్తి తగ్గతుందని కేసులు కూడా భారీగా తగ్గుతాయని, వైద్యరంగ నిపుణులుప్రకటించారు. అయితేకేసులు మళ్లీ పెరుగుతుండటంతో కరోనా కట్టడికి కొన్ని రాష్ట్రాల్లో మాస్క్‌లు తప్పనిసరి నిబంధనలు మళ్లీ అమలుకు తెచ్చాయి కేంద్రప్రభుత్వం కూడా అప్రమత్తం అయింది. కరోనా మరణాలు కూడా 1.19శాతంగా ఉన్నాయి. ఇప్పటివరకూ దేశంలో 22.0.66 కోట్ల వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్‌లోప్రకటించింది.

# సాగుకు రాష్ట్రం అనుకూలం

≫న్నిటిలో తృణధాన్యాలకు సంబధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ఆయా ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. అలాగే మహిళ సంఘాల ద్వారా తృణధాన్యాల ఉత్పత్తుల విక్రయానికి మహిళా మార్టుల పేరిట అమ్మకాలను ప్రోత్సహించాలని సెర్ప్ సిఇఓను, రాష్ట్ర సచివాలయంలో తృణ ధాన్యాల ఉత్పత్తులకు సంబంధించిన ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయాలని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదిని కూడా సిఎస్ ఆదేశించారు. అదే విధంగా సచివాలయంలో జరిగే వివిధ సమావేశాల్లో తృణధాన్యాలతో తయారు చేసిన స్నాక్స్‌ను అందించేందుకు ప్రోటోకాల్ విభాగానికి ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో తృణధాన్యాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్లుకు సర్కులర్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇకపై ప్రతి నెల తృణధాన్యాలపై రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ, అనుబంధరంగాల అధికారులతో సమీక్షించనునన్నట్లు సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో జెసి, వ్యవసాయశాఖ జెడి, రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో సమావేశం నిర్వహించి పెద్ద ఎత్తున తృణధాన్యాల సాగును ప్రోత్సహించే దుకు కృషి చేయాలన్నారు. జొన్నలు, సజ్జలు, రాగులు వంటి తృణధాన్యాల్లోని పిండి పదార్థాల వల్ల దైనందిన అవసరాలకు సరిపడా 70-80 శాతం శక్తిని అందిస్తాయని భారీ పరిమాణాల్లో వినియోగిస్తుంటే ఇవి ఇతర పోషక పదార్థాలైన మాంసకృత్తులు, కాల్షియం, ఐరన్ మరియు బి కాంప్లెక్స్ విటమిన్లను కూడా అందజేస్తాయన్నారు. ప్రస్తుత సమాజంలో గుండె జబ్బులు, చక్కెర వ్యాధి, బిపి వంటి జబ్బులు పెరుగు తున్న నేపథ్యంలో ప్రతి నిత్యం మన ఆహారములో రాగులు, జొన్నలు, సజ్జలు ఉండటం చాలా మంచిదన్నారు.

# 'యువగళం' పాదయాత్ర

≫త్వానికి నిదర్శనమన్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో పులివెందులలో దళిత మహిళ నాగమ్మను కిరాతకంగా హత్య చేస్తే పోరాడిన ఎస్సీ నాయకులపై కేసులు పెట్టడం దుర్మార్గమని ఖండించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే అవకాశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. దళితులపై అనేక అక్రమకేసులు పెట్టారని, విచారణ చేసి అక్రమ కేసులను బనాయించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సీ కార్పోరేషన్ నిధులను దారి మళ్లించి ఎస్సీలకు అన్యాయం చేస్తున్న జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిని వైఎస్సార్సీపీ నాయకులు లాక్కున్నారని కోచ్చెర్వు గ్రామానికి చెందిన దళిత మహిళ నారాలోకేష్ దృష్టికి తీసుకుని వచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత భూమిని ఇస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో టిడిపి జాతీయ ఉపాధ్యాక్షులు కోట్ల సూర్య ప్రకాశరెడ్డి, ఎమ్మెల్సీ కెయి.ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు బిసి.జనార్ధన్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మ, గౌరు చరితరెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, జయనాగేశ్వరరెడ్డి, మీనాక్షినాయుడు, భూమా బ్రహ్మానందరెడ్డి, పత్తికొండ ఇన్‌చార్జ్ కెయి.శ్యాంబాబు, డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**14-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్విని
నవమి రా.09-52; ఉత్తరాషాఢ ఉ.08-07
వర్జ్యం ఉ.11-50 ల 01-19
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండండి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

**కన్య:** ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. విద్యార్థులకు శుభ యోగం.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలుంటాయి. శుభ యోగం.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. సంతాన ప్రాప్తి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం. రుణాలు తీరుస్తారు.

**కుంభం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఆరోగ్య సలహాలు పాటించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 73, పేజీలు : 10+4 వెల : 6.50

కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వం? 5లో

బిబిసి ఇండియాపై ఇడి కేసు నమోదు

# పేదల ఇళ్లు త్వరలో పూర్తి


## ● 23-24లో రూ. 15,810 కోట్ల వ్యయం ● అన్ని ఇళ్లకు పూర్తి సదుపాయాలు ● 30,40,741 ఇళ్లు రెడీ, కొద్ది రోజుల్లో మరో 4,67,55 ఇళ్లు పూర్తి: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు అన్నట్లుగానే నిర్దిష్ట సమయంలో ఇళ్లను కేటాయిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.30లక్షల మంది పేదలకు నివేశన స్థలాలతో పాటు,గృహనిర్మాణం చేయిస్తామన్నారు.ఈ లక్ష్యంలో తొలిదశ పనులు దాదాపుగా పూర్తయినట్లు తెలిపారు.3,40,741 ఇళ్ళు నిర్మాణం పూర్తయ్యాయన్నారు.2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.15,810 కోట్లు పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో హౌసింగ్ కోసం రూ.10,203 కోట్లును అధికారుల నివేదికలను అనుసరించి ఖర్చు చేసామన్నారు. అంటే రోజు రూ.28కోట్లు చొప్పున ఖర్చు చేసామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రోజుకు రూ.43 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.టిడ్కో ఇళ్లను అత్యంత ఆధునీకంగా నిర్మించి ఇస్తామన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఇళ్లను నిర్మించి ఇవ్వలేక చేతులు ఎత్తివేసిన వాళ్లు ఇప్పుడు విష ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజా తిరస్కరణకు గురైన వ్యక్తులు, వారి అనుకూల మాధ్యమాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. టిడ్కో ఇళ్ల రూపంలో సామాన్య, మధ్యతరగతి వర్గాలకు చెందిన లబ్దిదారులకు రూ.21వేల కోట్లు ప్రయోజనం కల్పిస్తున్నామన్నారు. గృహ నిర్మాణ శాఖ సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయంలో పేదలకు ఇళ్లు కట్టించిన దాఖలాలు లేవన్నారు.

టిడిపి తన ప్రభుత్వ హయంలో ఒక్క లబ్దిదారుని కుడా ఇళ్లు ఇవ్వలేక పోయిందన్నారు. టిడ్కో ఇళ్ల విషయంలో తమ ప్రభుత్వం చేసిన కృషిని పేదల ముందుంచాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. పేదలకు నిర్మిస్తున్న ఇళ్ళలో శ్లాబు పూర్తి చేసుకున్నవి,శ్లాబుకు సిద్దం చేసినవి 4,67,551 ఇళ్ళు ఉన్నాయన్నారు. ఇవి కొన్ని రోజుల్లో పూర్తవుతాయన్నారు.ఇళ్ల నిర్మాణం జరుగుతున్న జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలపై సిఎం జగన్ అధికారులనుంచి సమాచారాన్ని ఆరా తీసారు.ఈ కాలనీలకు కచ్చితంగా కరెంటు,మంచినీటి వ్యవస్థ, భూగర్భ డ్రైనేజీలుండాలన్నారు.ప్రతి కాలనీకి రవాణా సదుపాయం ఉండాలన్నారు.పేదలకు ఇళ్ల స్థలాలను, సొంత ఇళ్లను అందించడంతో ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా పని ≫2



## విశాఖ నుంచి హైదరాబాద్ దాకా

# 'ఉక్కు' సెగ

## భగ్గుమన్న బిఆర్ఎస్ - వైఎస్సార్సీ

కెసిఆర్ దెబ్బ అట్టుంటది: మంత్రి కెటిఆర్

మా జోలికి వస్తే మంచిగా ఉండదు: మంత్రి హరీష్

మేం గట్టిగానే చెప్పాం: మంత్రి బొత్స


మీ కుటుంబం ప్రాంతీయ ఉగ్రవాదులు: మంత్రి సిదిరి

**అమరావతి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** విశాఖపట్నంలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రవేటీకరణ చేసే దిశగా ముందుకు వెళ్లడం లేదని కేంద్ర ఉక్కుశాఖా మంత్రి ఫగ్గన్ సింగ్ విశాఖపట్నంలో వ్యాఖ్యానించడంతో రెండు తెలుగు రాష్ట్రాల మంత్రులు, నేతల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధాలు ప్రారంభమయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయడానికి కేంద్రం పావులు కదుపుతోంది. స్టీల్‌ప్లాంట్ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఆసక్తి వ్యక్తీకరణకు బిడ్లు ఆహ్వానించడంతో ఇందులో పాల్గొనేందుకు బిఆర్ఎస్ నిర్ణయించింది. ఈ బిడ్డును సాధించుకుంటే ఇటు స్టీల్‌ప్లాంట్‌ను హస్తగతం చేసుకోవడంతో పాటు రాజకీయంగా బిజెపిని దెబ్బతీసే అవకాశం ఉంటుందని భావించింది. ప్రభుత్వాలు నేరగా ఈ బిడ్డింగ్‌లో పాల్గొన కూడదు కాబట్టి తెలంగాణలోని సింగరేణి సంస్థ ద్వారా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఉక్కుశాఖ ≫2

ఎన్టీఆర్ శతజయంతి

# 100 ఆత్మీయ సమావేశాలు

## అధికారంలోకి రాగానే రాష్ట్రం పునర్నిర్మాణం: చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ ఏం చేసినా చరిత్రేనని,చలనచిత్రరంగంలో ఉంటూ సామాజిక బాధ్యతతో ఆలోచించారని విపక్షనేత చంద్రబాబు నాయుడు అన్నారు. అమెరికాలో తెలుగువారికే ఎక్కువ ఆదాయం ఉంటుందన్నారు. రాష్ట్రంలో చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయన్నారు. ఎపిని పునర్ నిర్మించాల్సి ఉందని,వచ్చే ఏడాది తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.రాష్ట్రానికి పునర్ వైభవం వస్తుందన్నారు.గురువారం ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ముందుకు వచ్చి సాయం అందించారన్నారు. తెలుగు బాష అంతరిస్తే జాతి అంతరిస్తుందని ముందే ఊహించారన్నారు. కృషి, పట్టదలతో మహోన్నత వ్యక్తిగా ఆదర్శంగా నిలిచారన్నారు.తన జీవితంలో జరిగిన ఎన్నో సంఘటనలను ఎన్టీఆర్ తనతో చెప్పేవారని విశ్రాంతి తీసుకునే సమయంలో జనం కోసం పనిచేసారన్నారు. తెలుగుజాతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. సాంకేతికతను ముందు చూపుతో ప్రోత్సహించారన్నారు.

హైదరాబాద్ నెంబర్ వన్‌గా ఉందంటే అది టిడిపి పాలనకు నిదర్శనమన్నారు.ఓఆర్ఆర్, ఎయిర్ పోర్టు, హైటెక్ సిటీ టిడిపి పాలనను గుర్తు చేస్తాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు,ఎన్టీఆర్ పార్టీ పెట్టిన 9నెలల్లో సిఎంగా ఎన్నికయి చరిత్ర సృష్టించారన్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పి ప్రధానిని నిర్ణయించే స్థాయికి ఎదిగారని చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి ఉన్నంత కాలం ఎన్టీఆర్ స్ఫూర్తి, ఆలోచన,సిద్దాంతాలు ఉంటాయన్నారు. మే28లోపు ఎన్టీఆర్‌పేరిట 100 ఆత్మీయ సమావేశాలు పెట్టాలని నిర్ణయించామన్నారు.అన్ని చోట్లా ఎన్టీఆర్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరును లోకేష్ దత్తత తీసుకుని అభివృద్ది చేసారన్నారు.ఇప్పుడు నిమ్మకూరులో అన్ని వసతులు ఉన్నాయన్నారు. తల్లిదండ్రుల తీరు సరిగ్గా ఉంటేనే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ≫2

## మే 27, 28న రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడు

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త బ్యూరో:** మే 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలో రెండు రోజుల పాటు టిడిపీ మహానాడు నిర్వహిస్తున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఇప్పుడున్న షెడ్యూల్ ప్రకారం 27న మహానాడు, 28న భారీ బహిరంగ సభ జరగనుందని వెల్లడించారు. రాజమహేంద్రవరంలో విలేఖరుల సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. రాష్ట్రం నలుమూలల నుంచి, ఇతర దేశాల నుంచి భారీఎత్తున డెలిగేట్స్ రానున్నారని చెప్పారు. లక్షలాది మంది మహానాడుకు తరలిరానున్నారన్నారు. చంద్రబాబు, అచ్చెన్నాయుడు సారథ్యంలో కమిటీలువేసి త్వరలోనే పనులు అప్పగిస్తారన్నారు. కనీస సౌకర్యాలు లభించని చోట గ్రామాల్లో టిడిపీ అభిమానులు విడిదిలు ఇవ్వాలని సూచించారు. మహానాడు స్వర్గీయ ఎన్టీఆర్‌కు అంకితమివ్వబోతున్నామని అన్నారు. ఎన్టీఆర్ శత జయంతిఉత్సవాలు మహానాడులో జరగబోతున్నాయని తెలిపారు.

## కోడికత్తి కేసులో కుట్ర కోణం లేదు..

### స్పష్టంచేసిన ఎన్ఐఎ

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్ విపక్షనేతగా ఉన్న సమయంలో విశాఖలో కోడికత్తితో దాడి చేసిన ఘటనలో ఎటువంటి కుట్రకోణం లేదని ఈ కేసు విచారణ సంస్థ ఎన్ఐఎ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో బాధితుడు, సాక్షి సిఎం జగన్ విచారణను లోతుగా జరపాలంటూ దాఖలు చేసిన పిటిషన్ విజయవాడ ఎన్ఐఎ కౌంటర్ దాఖలు చేసింది.

దీనిలో పలు అంశాలను వివరించింది విశాఖ పట్టణం ఎయిర్‌పోర్టులో జరిగిన ఈ ఘటనతో అక్కడి రెస్టారెంట్ యాజమాని హర్షవర్ధన్‌కు సంబంధం లేదని కౌంటర్‌లో ఎన్ఐఎ తెలిపింది.ఈ కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాసరావు తెలుగు దేశం సానుభూతిపరుడు కాదని స్పష్టం చేసింది.ఈ కేసుకు సంబంధించి కోర్టులో విచారణ ప్రారంభమైనందన ఇంకా దర్యాప్తు అవసరంలేదని స్పష్టం చేసింది.బాధితుడు సిఎం జగన్ వేసిన పిటిషన్‌ను కొట్టి వేయాలని కోర్టుకు ఎన్ఐఎ విజ్ఞప్తి చేసింది. అయితే ఈ కేసులో వాదనలకు సమయం కావాలని సిఎం జగన్ తరపు న్యాయవాదులు కోరారు.కేసు తదుపరి విచారణను న్యాయస్థానం సోమవారం వాయిదా వేసింది.ఈ కేసులో ఇప్పటికే నేరుగా తాను విచారణకు రాలేనని,తనకు మినహాయింపు ఇవ్వాలని ఎన్ఐఎ కోర్టును సిఎం జగన్ అభ్యర్ధించారు. జగన్ తరపున న్యాయవాది రెండు పిటిషన్లు వేసారు. అడ్వకేట్ కమీ ≫2



## 10 వేలు దాటిన కరోనా తాజా కేసులు

### ముందు రోజుకంటే 38 శాతం పెరుగుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** దేశంలో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముందురోజుతో పోలిస్తే 38శాతం కొత్తకేసులు పెరిగాయి. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10వేలకుపైగా కొత్తకేసులు వచ్చాయి. ఎనిమిదినెలల విరామం తర్వాత రోజువారికేసులు పదివేలు దాటడం ఇదే మొదటిసారి. దేశంలో 2,29,958 మందికి కరోనాపరీక్షలు నిర్వహించగా 10,158 మందికి వైరస్ నిర్ధారణ అయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ గురువారం వెల్లడించింది. ముందురోజు నమోదయిన 7830 కేసులతో పోలిస్తే 38శాతంమేర అధికంగా వచ్చాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. కాగా ఇప్పటి వరకూ దేశంలో 4,42,10,127 మందివైరస్ బారిన పడ్డారు. రోజువారి పాజిటివిటీరేటు 4.42శాతానికి చేరుకోగా వారం ప్రనాతిపదికన చూస్తే 4శాతందాటింది. కొత్తకేసుల వ్యాప్త పెరుగుతుండటంతో క్రియాశీల కేసులు కూడా పెరిగాయి. ప్రస్తుతంక్రియాశీలకేసులు 44,998కి చేరాయి. మొత్తంకేసుల్లో 0.10శాతంగా ఉన్నాయి. దేశంలో రికవరీ రేటు 98.71 శాతం ≫2

# 'సుంకర'కు సిఐడి నోటీసులు

## రూల్ ప్రకారం కార్యాలయానికి పిలువరాదన్న సుంకర

## సిఐడి చర్యలను ఖండించిన లాయర్స్ యూనియన్

## నోటీసు ఉపసంహరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరిక



**విజయవాడ క్రైం, ఏప్రిల్ 13,ప్రభాత వార్త:** ఈ నెల 2వ తేదీన జరిగిన ఎపి ప్రొఫెషనల్ ఫోరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మార్గదర్శి చిట్‌ఫండ్ కేసుకు సంబంధించి దర్యాప్తుపైన, ఛార్టెడ్ అకౌంటెంట్ విధుల పైన పలు విమర్శలు చేసారని, రౌండ్ టేబుల్‌లో పాల్గొన్న సీనియర్ న్యాయవాది, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు, సుంకర రాజేంద్రప్రసాద్ నుండి దీనికి సంబంధించి వివరణ తీసుకోడానికి గాను ఆయన స్టేట్‌మెంట్ రికార్డు చేయాలని,సిఐడి అధికారులు ఆయనను సిఐడి కార్యాలయానికి ఈ నెల 15న హాజరుకావాల్సిందిగా కోరుతూ సెక్షన్ 160,91 సిఆర్‌పిసి క్రింద నోటీసును జారీ చేశారు. దీనికి సంబంధించిన సీనియర్ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ సిఐడి,విజయవాడ రీజియన్,సత్యన్నారాయణపురం వారికి తమ సమాధానాన్ని పంపారు. సెక్షన్ 160 సిఆర్‌పిసి ప్రకారం 15 సంవత్సరాల లోపు 65 సంవత్సరాల పైబడిన వ్యక్తి,మహిళను విచారణకు కార్యాలయానికి పిలువరాదని చట్టం చెబుతోందని,తనకు 66 సంవత్సరాలు నిండాయని, రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన వాక్ స్వాతంత్ర్యంను తెలుసుకోవాలని,తాను సదరు మీటింగ్‌లో మాట్లాడిన దానికి సంబంధించి ఎటువంటి స్టేట్‌మెంట్ కాని రికార్డులు కాని ఇవ్వనవసరం లేదని తాను వ్రాసిన సమాధానంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. తన సమాధానాన్ని పరిగణలోకి తీసుకోకుండా నోటీసుకు సంబంధించి తదుపరి చర్యలకు పూనుకుంటే న్యాయప్రకారం తాను ముందుకు వెళ్ళాల్సి ఉంటుందని తన సమాధానంలో పేర్కొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**సిఐడి చర్యలను ఖండించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్**

సీనియర్ న్యాయవాది,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,సుంకర రాజేంద్రప్రసాద్‌కు ఎపి సిఐడి శాఖ నోటీసులివ్వడాన్ని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అధ్యక్షులు,సిబి.సుబ్రహ్మణ్యేశ్వరరావు,కార్యదర్శి వేపాటి రాజారత్నం,కృష్ణా జిల్లా కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఖండించారు. ఎపి సిఐడి పోలీసుల చర్య అప్రజాస్వామికమని, రాజ్యాంగాన్ని ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు భంగంగా ఉందని,ఈ చర్యలతో పోలీసులు ప్రభుత్వ చర్యలను ప్రశ్నిస్తూ మాట్లాడిన,చట్ట వ్యతిరేక చర్యలను ప్రశ్నించిన వారిని హింసించే చర్యగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భావిస్తోందని పేర్కొన్నారు.

బెజవాడ బార్ అసోసియేషన్‌లో దివం గత న్యాయవాదులు కర్నాటి రామ్మోహన రావు, కంఠంనేని రవీంద్రరావు తదితరులతో కలిసి సుంకర రాజేంద్రప్రసాద్ ఇంకా అనేక మంది న్యాయవాదులు,మానవ హక్కులు,ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకై అనేక ఉద్యమాలు నడిపి, కస్టోడియల్ డెత్‌లు,ఎన్‌కౌంటర్‌లపై పౌర స్వేచ్ఛకు భంగం కల్గించే వాటిపై పోరాటాలను సల్పారన్నారు. రౌండ్ టేబుల్‌సమావేశంలో గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్,జడ శ్రావణ్‌కుమార్ ≫2

## డిగ్రీ విద్యార్థిని హత్య కేసులో నిందితునికి జీవితఖైదు

2లో

## తృణధాన్యాల సాగుకు రాష్ట్రం అనుకూలం

### 1.27 లక్షల హెక్టార్లలో తృణధాన్యాల సాగు

**సచివాలయం. ఏప్రిల్ 13. ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా తృణధాన్యాలవినియోగంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి అన్నారు. ఐక్యరాజ్య సమితి 2023 ఏడాదిని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ఈ అంశంపై గురువారం వెలగపూడి సచివాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ తృణధాన్యాల సాగుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో అనుకూలమైనదన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది లక్షా 27 వేల హెక్టార్లలో తృణధాన్యాలను సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. తృణధాన్యాలను సాగుచేసే రైతులకు ప్రభుత్వ పరంగా తగిన మద్దతు దరను ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు ఆయా ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అనుబంద శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా తృణధాన్యాల ప్రోసెసింగ్ యూనిట్లు నెలకొల్పే వారికి తగిన విధంగా ప్రోత్సహకాలను అందించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు తదితర పట్టణాల ≫2



గురువారం జక్కసానికుంట్లలో దళిత వర్గాలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్

## కర్నూలు జిల్లాలోకి 'యువగళం' పాదయాత్ర

**ప్యాపిలి ఏప్రిల్13(ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళితద్రోహిగా నిలిచారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. నంద్యాల జిల్లాలోని డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండలంలోని డి.రంగాపురం వద్ద యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దుల వద్దకు చేరుకున్న నారాలోకేష్‌కు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. డి.రంగాపురం నుండి పాదయాత్రను ప్రారంభించిన లోకేష్ నల్లమేకలపల్లి, రాంపురం క్రాస్ వద్ద స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జక్కసానికుంట్లకు చేరుకున్న నారాలోకేష్ దళిత సామాజిక వర్గీయులతో ముఖాముఖిని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయంలో దళితులకు సబ్సిడి ఇన్నోవాలు, జెసిబిలు అందించామని తెలిపారు. దళితులకు గ్రామాలలో స్మశానవాటికలు లేవని, ఉన్న స్మశానభూమిని వైఎస్సార్సీ నాయకులు కబ్జా చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవరు సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే సన్మానంచేసి పాలాభిషేకం చేయడం ఏమిటని నిలదీశారు. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే ఎస్సీలకు భూమి కేటాయిస్తామని స్పష్టం చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దళితులలో ఉన్న 62 ఉపకులాలకు న్యాయం చేస్తామని ప్రకటించారు.

గుంటూరులో రమ్య అనే దళిత యువతిని నడిరోడ్డుపై ఒక మృగాడు హత్య చేయడాన్ని అడిగినందుకు తనను పోలీసుస్టేషన్‌కు తీసుకుని వెళ్ళారని, రమ్య కుటుంబానికి ఐదు లక్షల రూపాయల సాయం చేశామని తెలిపారు. దళితుల భూములను వైఎస్సార్సీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం దారుణమని ఖండించారు. దళితుల ఉన్నత విద్య కోసం ప్రవేశపెట్టిన విదేశీ విద్య పథకానికి డాక్టరు బిఆర్.అంబేద్కర్ పేరును తొలగించడం జగన్‌రెడ్డి మూర్ఖ ≫2

వార్త


యధారాజా తథాప్రజా అనడం కాదు. ఈ ప్రజాస్వామ్య యుగంలో యధాప్రజా తథా రాజా అనడం యోగ్యం.

-గురూజీ గోల్వాల్కర్

# ఎన్నికల నినాదంగానే మద్యనిషేధం!


లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం ఎంత దుర్భరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వంకానీ ఆదాయం లేకుండా నడపడం, నడవడం సాధ్యమయ్యేపనికాదనేది జగమెరిగిన సత్యం.అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రెండుతెలుగు రాష్ట్రాలు ఇప్పటికే అప్పులబాటలో ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆర్థిక నిపుణులే వెల్లడిస్తున్నారు. ఆదాయం మూరెడు, వ్యయం బారెడు అన్నట్లుగా పాలన సాగుతున్నది. యేటా వేలాది కోట్ల రూపాయలు వడ్డీల రూపంలోనే చెల్లిస్తున్నారు. ఇప్పటికే గతఎన్నికల సందర్భంగా ప్రకటించిన హామీలు పూర్తి చేసేందుకు సకల అవస్థలుపడుతున్నారు. ఇప్పుడు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ప్రజాకర్షణ పథకాల రూపకల్పనకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీలు, కురిపించిన వాగ్దానాలు, త్రికరణ శుద్ధిగా అమలు చేయాలంటే ఎన్నిలక్షల కోట్లు అవసరమవుతాయో నేతలకు తెలియందికాదు. నిధులు సమకూర్చుకోవడం కత్తిమీద సాములాంటిదే. అధికారంలో ఎవరు ఉన్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేయకతప్పదు. అది సరిపోకపోతే అప్పులబాట ఉండనే ఉన్నది. ఇప్పటికే అప్పుల్లో తారాస్థాయికి చేరుకున్నారు. ప్రజలపై భారం వేయక తప్పదు. నిధులు సమకూర్చుకునేందుకు ఒక పద్ధతిఉండాలి. ఒక విధానం ఉండాలి. ఒక మార్గం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరెన్ని మరేరూపంలో నిధులు సేకరించే ప్రయత్నాలు చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. అందుకే చెప్తారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లు ప్రజల పట్ల పాలకుల వ్యవహారశైలి ఉండాలి. కిందపడకుండా, నోటితోపట్టుకొని ఒక చోట నుంచి మరొక చోటుకి దూకుతూ పరుగెత్తుతూ పిల్లి తన పిల్లలను తీసుకువెళ్తుతుంది. ఆ పిల్లలు ఏపరిస్థితుల్లోనూ పిల్లి నోట్లోనుంచి కిందపడవు. అలాగని పంటిగాట్లు ఆ పిల్లికూనల శరీరంపై పడవు. ప్రభుత్వం ప్రజలపై వేసే భారం అలా ఉండాలి. కానీ జరుగుతున్నది వేరు. పన్నులు వేసే కొద్దీ ధరలు పెరుగుతాయి.జిఎస్టీ అన్నా, లేక మరేరూపంలో పన్నులు ఏ వస్తువులపై వసూలు చేసినా కావడి ఎన్ని వంకలు తిరిగినా చివరకు ఇంటికి చేరాల్సిందేనన్నట్లు ఈ భారమంతా మోసేది ప్రజలనేది వాస్తవం. అంతేకాదు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యయం చేయాలి. కానీ పరిస్థితులు మారిపోతున్నాయి. ఎన్నికలప్పుడు పదవుల కోసం, అధికారం కోసం ఇష్టానుసారంగా వాగ్దానాల మీద వాగ్దానాలు చేస్తున్నారు. ఓట్లకోసం, సీట్లకోసం జనాకర్షణ పథకాలకు అంతేలేకుండాపోతున్నది. వేలాదికోట్ల రూపాయలు నీళ్లలా వెచ్చిస్తున్నారు.ఆదాయం పెంచుకునేందుకు అప్పులు తెచ్చుకునేందుకు నిత్యాన్వేషణ జరుగుతూనే ఉన్నది.అన్నింటికంటే ముఖ్యంగా మద్య ఆదాయం పెంచుకునేందుకు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. చివరకు మద్యాదాయమే మహాప్రసాదంగా ప్రధాన ఆదాయంగా మారిపోయింది. ఎక్సైజ్ ఆదాయం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది.పెంచేందుకు అన్ని మార్గాలను పాలకులు ఆలోచిస్తున్నారు. తెలంగాణ మాత్రమేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆమాటకొస్తే దేశవ్యాప్తంగాకూడా కొన్ని రాష్ట్రాల్లో తప్ప మద్యం వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో దశాబ్దకాలంలోమద్యం వినియోగం రెట్టింపయినట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి.2005లో తలసరి వార్షిక మద్యం విని యోగం 2.4లీటర్లు ఉండగా 2016నాటికి 5.7 లీటర్లకు చేరుకున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థే గతంలో వెల్లడించింది. అయితే ఆసియా,పసిఫిక్ దేశాల్లో ఇది 22 లీటర్లుగా ఉందని భారత్‌లో మరింత పెంచుకునే అవకాశాలున్నట్లు అందువల్ల లాభాలు కూడా పెరుగుతాయని మద్యం వ్యాపారులు అంచనావేస్తున్నారు. యేడాదియేడాదికి పెరుగుతున్న మద్యం ఆదాయాన్ని పరిశీలిస్తే వినియోగం ఏమేరకు పెరుగుతున్నదో స్పష్టమవుతుంది. ఇందువల్ల ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే అయినా అంతిమంగా సమాజంపై ఆప్రభావం అనేక రూపాల్లో చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు, హత్యలు, తదితర నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ప్రమాదాల్లో యేడాదికి దాదాపు పదిహేనువేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు శాశ్వత వికలాంగులవుతున్నారు.ప్రమాదాల కారణాల్లో మద్యం కీలకపాత్ర వహిస్తున్నది.మహిళలపై అత్యాచారాలు, వేధింపులు తదితర నేరాలు ఊహించనిరీతిలో పెరుగుతున్నాయి.ఎన్ని చట్టాలు తెచ్చినా మరెంత మంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు.అటు ప్రమాదాల్లో కానీ, ఇటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మత్తులో ఉండి చేసిన వారేననేది అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరొకపక్క దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు మద్యానికి బానిసై ఆరోగ్యపరంగానూ, ఇటు ఆర్థికపరంగానూ చితికిపోతున్నాయి. ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితమై తాగి, తాగి కృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచిపోషించడం ఆదాయంకోసం ప్రజలకు తాగించడం ఎంతవరకుసమంజసమో పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి.దశలవారీగా తగ్గిస్తామని, వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చి ఇప్పుడు అదే దశలవారీగా పెంచడం బాధాకరం. ఏదిఏమైనా మద్యనిషేధం ఒక ఎన్నికల నినాదంగా ఉపయోగపడడం అత్యంత బాధాకరం.

చక్కని ప్రతిభకు సరైన తోడ్పాటు నివ్వడం ప్రతిభను సృష్టించినంత ప్రత్యేక విషయం.




ఎడ్గార్ డబ్ల్యు.పర్స్

పరిపాలనలో పాల్గొనడానికి బుద్ధిమంతులు నిరాకరించి దూరంగా ఉంటే దుష్పరిపాలన కింద జీవితం గడిపే శిక్షను వారు అనుభవించవలసి ఉంటుంది.



ప్లేటో

## ప్రజావాక్కు



### ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు!

కొవిడ్‌మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రిగారు విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వైద్య,ఆరోగ్య శాఖను ఆదేశించారు.అయితే వాస్తవ పరిస్థితులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఆందోళనకరంగా ఉంది. ప్రభుత్వాస్పత్రులలో ఆక్సిజన్ ప్లాంట్లు పనిచేయడంలేదు. రోగనిర్ధారణ కిట్లు, మందులు అందుబాటులో లేనిపరిస్థితి! ఇకసిబ్బంది కొరత చెప్పనవసరం లేదు. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. కానీ అమలుకు నోచుకొని దుస్థితి నెలకొంది. తమఆదేశాల పర్యవసానం ఏమిటి సమీక్షించుకోకుండా ప్రచార ఆర్భాటాలతో సరిపెడితే ప్రయోజనం ఉంటుందా? సమస్యలు ఎదుర్కోవడం, పరిష్కరించడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లేదన్న అపప్రద మోయాల్సి వస్తుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

### ఇది ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా?

ఇటీవలకాలంలో మనదేశంలో పాలకులు నియంతపోకడలు అనుసరిస్తున్నారు.భారత్‌జోడోయాత్రతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జైలుశిక్ష వేసి ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం.మన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం, వాక్ స్వాతంత్ర్యం ఇలా రాజ్యాంగ హక్కులను అంబేద్కర్‌రాజ్యాంగంలోపొందుపరిచారు.రాజ్యాంగ హక్కులకుభంగం వాటిల్లకుండా పాలకులు పాలన చేయాలి. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు ఇలా నియంతపోకడలతో ప్రవర్తిస్తేబిజెపి అధికారంలోకి వచ్చేదా? మోడీ ప్రధాని అయ్యేవారా? కావున ప్రభుత్వాలు ప్రజాస్వామ్య విలువలతో పాలన చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### నీటి ఎద్దడి నుండి కాపాడాలి

ఏప్రిల్‌నెల ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. నదులు, కాలువలలో నీటినిల్వలు అడుగంటడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మూగజీవాల పరిస్థితి వర్ణనాతీతం. ఇటువంటి పరిస్థితుల్లో గత ప్రభుత్వాలు వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడం లేదు. గడపగడప నల్లానీరు అన్నారు. కానీ దాని జాడ లేదు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదిరే ప్రమాదముందని వాతావరణశాఖ హెచ్చరిస్తున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్య తాగునీటి ఇబ్బందుల నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత పాలకులదే.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### హామీల అమలులో విఫలం

బిజెపి ప్రతిపక్షంలో ఉండగా మహిళా సాధికారత, మహిళా హక్కులు,మహిళ సమస్యలపై ఎన్నోప్రసంగాలు చేసింది. ఎన్నికలలో పోటీ చేసేందుకు అధిక సంఖ్యలో మహిళలకు టికెట్లు ఇస్తామన్నారు.పార్లమెంటులో మహిళాబిల్లు ప్రవేశపెడతామన్నారు. అధికారంలోకి వచ్చాక వారి మాటలన్ని నీటి బుడగలయ్యాయి. పార్లమెంటులో మహిళాబిల్లు పాస్ కాలేదు. బిజెపి పాలకులు దానిఊసే ఎత్తడంలేదు. మహిళా బిల్లుకోసం ఎమ్మెల్యేసి, ఎమ్మెల్యేలు, ఎంపిలు దీక్షలు, ధర్నాలు, పార్టీలన్ని కలిసి పోరాడినా పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. గతంలో ఆంధ్ర ప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కూడా బిజెపి నాయకులు ఇలానే చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగ అధికారంలోకి వచ్చాక మరోలాగ మాట్లాడి ప్రజలను మోసం చేశారు. ఇలాంటి వారు అధికారంలో ఉండగా పార్లమెంటులో మహిళా బిల్లు పాస్ అవడం అనేది జరగనిపని..

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులను జరిపింది. అయితే గ్రామీణ స్థాయిలో పేదలకు అందించే వైద్యం నానాటికీ విస్మరణకు గురవుతుండడం బాధాకరం. ముఖ్యంగా రాష్ట్రంలో మారుమూల పల్లెలు, దళితవాడలు, గిరిజన గూడెం ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. నేటికీ ఇక్కడి ప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60 మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో వికలాగులు ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వాటిని చుట్టుపక్కల వారు ఆక్రమించుకుంటున్నారు. పోలీసులు దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. అక్రమదారుల బెదిరింపులకు, దాడులకు, దౌర్జన్యాలకు, దూషణలకు వికలాంగులపై వివక్షత చూపుతున్నారు. ప్రతిపోలీసు స్టేషన్‌లో 2016 వికలాంగుల చట్టం అమలు చేయాలి. వికలాంగులు కష్టపడి కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను ఆక్రమణ కబ్జాదారుల నుండి రక్షణ కల్పించి తగిన న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమసమాజ ప్రవక్త అంబేద్కర్

**అంబేద్కర్ తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగంచేసి భారతీయ సమాజంలోగల సామాజిక అసమానతలకోసం నిరంతరం పోరాడిన ఒకగొప్ప జాతీయవాది.అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం. అంబేద్కర్ అంటే ఓటుఖడ్గం. అంబేద్కర్ అంటే రాజ్యాధికారం, అంబేద్కర్ అంటే జ్ఞానసైన్యం, అంబేద్కర్ అంటే సమానత్వం, అంబేద్కర్ అంటే రాజకీయయుద్ధం. వర్ణవ్యవస్థ, కులవ్యవస్థను భారతరాజ్యాంగం అనే ఆయుధం ద్వారా ధ్వంసం చేసి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే గొప్ప విలువలను భారత ప్రజలందరికీ ఆపాదించి ప్రతి పౌరునికి సమున్నత స్థానాన్ని కల్పించిన గొప్ప మహనీయుడు.**

సంపతి రమేశ్ మహారాజ్

భారతదేశంలో మలివేదకాలం నుంచి పాతుకుపోయిన మానవ నిర్మిత అడ్డుగోడలైన కులవ్యవస్థ, అంటరానితనం అనే అణగారిన శిక్షలు బడుగు బలహీన వర్గాలను దీనస్థితికి దిగజార్చాయి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో ఎలాంటి హక్కులు లేకుండా సామాజిక బహిష్కరణకు గురైన జాతిలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబేవాడ పట్టణంలో అంటరాని కులమైన మహర్‌కులంలో జన్మించిన అంబేద్కర్ బాల్యం దశలో బడి నుండే అనేక అవమానాలకు గురైనారు. అయినప్పటికీ చదువుకోవాలన్న పట్టుదలతో ఉన్నత చదువులు చదివారు. 1913లో బరోడా మహారాజు గారి ఆర్థిక సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో 'ది ప్రాబ్లమ్ ఆఫ్ ఇండియన్ రూపీ' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పూర్తి చేశారు. అంతటితోనే ఆగకుండా లా శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం లాంటి అనేక విషయాలలో పట్టా పొందారు. అంతగొప్పజ్ఞాని ఉన్నత చదువులు పూర్తి చేసుకుని విదేశాల నుండి భారతదేశానికి తిరిగి వచ్చి బరోడా మహారాజు ఆస్థానంలో ఉద్యోగంలో చేరారు. అక్కడ ఆఫీసులో నౌకర్లు అంబేద్కర్‌ను అస్పృశ్యుడుగా చూడడంతో పెద్ద అవమానంగా భావించారు. దళిత జాతులను పీడిస్తున్న అంటరానితనాన్ని, కులవివక్షతకు వ్యతిరేకంగా డాక్టర్ అంబేద్కర్ మహారాష్ట్రలోని నాసిక్‌లో 'మహద్ చెరువు' పోరాటం చేసి అందులోని నీటిని దళితులచే తాగించి జాతి దృష్టిని ఆకర్షించడం జరిగింది. ఆలయాల ప్రవేశాలు, పాఠశాలలో చదువు, తాగునీరు బలహీనవర్గాలకు అందాలని పట్టుపట్టారు. 1927లో సైమన్ కమిషన్ నూతన రాజ్యాంగ సంస్కరణల కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్న క్రమంలో కమిషన్ ముందు దళిత జాతి సమస్యలను నివేదించడం జరిగింది. అంబేద్కర్ 'అఖిలభారత దిగువ కులాల సమైక్య'ను స్థాపించి దిగువ కులాల ఉన్నతికై పోరాటం చేయడం జరిగింది. దిగువ కులాల తరపున ఇంగ్లాండులో మూడు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని దళిత జాతి సమస్యలను బ్రిటిష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. భారతదేశంలో హిందువులచే దిగువ కులాలు నిర్మించబడ్డారు. కావున వీరికి ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని డిమాండ్ చేయడం జరిగింది. తద్వారా 1932లో ఇంగ్లాండ్ ప్రధాని రామ్సే మెక్‌డోనాల్డ్ కమ్యూనల్ అవార్డు ద్వారా ప్రత్యేక నియోజకవర్గాలు దిగువ కులాలను మంజూరు చేశాడు. కానీ ప్రత్యేక నియోజకవర్గాల విషయంలో గాంధీ నిరాహార దీక్షవలన చివరికిపూనా ఒప్పందంతో కమ్యూనల్‌అవార్డు ఆచరణలో సాధ్యం కాలేదు. 1927లో అంబేద్కర్ బహిష్కృత భారతి అనే పత్రికను ప్రారంభించి, ఒక వ్యాసం రాస్తూ అంబేద్కర్ తిలక్ గురించి ఇలా ప్రస్తావించారు. తిలక్ గనుక అంటరానివాడిగా పుట్టి ఉంటే స్వరాజ్యం నా జన్మహక్కు అనేవాడు కాదు, అస్పృశ్యత నివారణ నా ధ్యేయం, నా జన్మహక్కు అని నినాదించేవాడు అని రాశారు. అనగా భారతీయ సమాజంలో అంబేద్కర్ కులతత్వవాదులచే ఎంత బాధ అనుభవించాడో తెలుస్తుంది. యువతీ యువకుల్లో వ్యక్తిగత క్రమశిక్షణ నేర్పిస్తూ అగ్రవర్ణ సమాజం దాడులను అన్యా యాలను ఎదుర్కొంటూ సమానత్వ సాధనకై 1924లో 'సమతా సైనిక్ దళ్' అనే సంస్థను ఏర్పాటు చేశారు. 'మూక్ నాయక్' అనే పత్రికను నడిపి మూలవాసుల చరిత్రను ప్రచురించారు.



నేడు డాక్టర్ అంబేద్కర్ జయంతి

అంబేద్కర్ రాకతో సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అనేక దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటిజాతీయస్థాయి ఉద్యమాలుగా రూపాంతరం చెందాయి.అవిబోధించు, సమీకరించు, పోరాడు నినాదాలతో దళిత సమాజాన్ని సంఘటితం చేసి వారి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారాలను వెతకడం జరిగింది. వివక్ష, అంటరానితనం అనే సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారాలతో అంబేద్కర్ విభేదించి అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీ యంగా బలపడనిదే వారి సమస్యలకు సమగ్రమైన పరిష్కారం దొరకదని భావించాడు. భారతదేశంలో రాజ్యాంగ రచన కమిటీ ఏర్పడినప్పుడు అత్యంత అర్హత కలిగిన వ్యక్తిగా రచన కమిటీకి అధ్యక్షత వహించాడు. ప్రపంచంలోని చాలా దేశాల రాజ్యాంగా లను అధ్యయనం చేసి మనదేశ పరిస్థితులకు అనుగుణంగా అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను రాజ్యాంగంలో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా పేరు పొందాడు.బడుగు బలహీనవర్గాలతోపాటు అణచివేయబడిన ఇతర కులాలకు సైతం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించడానికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను, రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారిని ఉన్నతీక రించాడు. భారతదేశంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని డిమాండ్ చేసి రాజకీయ సమానత్వం కొరకు కృషి చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్. నేడు ప్రతి పౌరునికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా జీవితాన్ని ఇస్తున్నారు. స్వాతంత్ర్యనంతరం ఏర్పడిన నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడినారు. అంబేద్కర్ ' నా పుట్టుక నా చేతిలో లేదు కానీ నా చావు నా చేతిలో ఉందని' ప్రకటించి తన జీవిత చరమాంకంలో హిందూ మతంలో అనుభవించిన అంటరానితనం, అస్పృశ్యత అనే గాయాలను వీడి, మానవ విలువలతో నెలకొల్పిన బౌద్ధ మతాన్ని స్వీకరించి 1956 డిసెంబర్ 9న తుది శ్వాస విడిచారు. నేడు సమాజంలో అంబేద్కర్ అంటే నిమ్న వర్గీయుడు అని, కేవలం నిమ్న వర్గాల హక్కుల నాయకుడనే సంకుచిత భావాలు కొనసాగుతున్నాయి. ఇది సరైనది కాదని చెప్పవచ్చు. అంబేద్కర్ తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి భారతీయ సమాజంలోగల సామాజిక అసమానతల కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప జాతీయవాది. అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం. అంబేద్కర్ అంటే ఓటు ఖడ్గం. అంబేద్కర్ అంటే రాజ్యాధికారం, అంబేద్కర్ అంటే జ్ఞానసైన్యం, అంబేద్కర్ అంటే సమానత్వం, అంబేద్కర్ అంటే రాజకీయ యుద్ధం. వర్ణవ్యవస్థ, కులవ్యవస్థను భారత రాజ్యాంగం అనే ఆయుధం ద్వారా ధ్వంసం చేసి స్వేచ్ఛ, సమా నత్వం, సోదరభావం అనే గొప్ప విలువలను భారత ప్రజలందరికీ ఆపాదించి ప్రతి పౌరునికి సమున్నత స్థానాన్ని కల్పించిన గొప్ప మహనీయుడు. భారతదేశంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు చట్టబద్ధమైన పరిష్కారాలు చూపించిన బహుముఖ ప్రజ్ఞాశీలి.కావున ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తించి ఆయనజయంతిని 'ప్రపంచ విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించింది. ఇది భారత ప్రజలందరికీ గర్వకారణంగా చెప్పవచ్చు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం, సచివాల యానికి ఆయన పేరే పెట్టడం గర్వించదగ్గ విషయం. ఈ స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగాలి. అంతేకాకుండా దేశంలోని ప్రతిపౌరులు ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కులను అనుభవించే అవకాశం కల్పించినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుంది. దేశంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ సంస్కరణలకు అంబేద్కర్ పెక్కు గ్రంథాలు రాశారు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ' ప్రొవిన్షియల్ డీ సెంట్రలై జేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా', ది బుద్ధా అండ్ కార్ల్‌మార్క్స్' 'ది బుద్ధా అండ్ హిజ్‌ధర్మ' ప్రధాన మైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికోలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు.మహనీయునికి 'భారత రత్న' అవార్డును ప్రభుత్వం ఇచ్చి గౌరవిం చడం జరిగింది. ప్రపంచ జ్ఞానిగా అంబేద్కర్ ఆశయాలను ప్రభుత్వాలు సక్రమంగా కొనసాగిస్తూ సమసమాజ నిర్మాణానికై కృషి చేయాలి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరిచినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళి. ●

# పెను భారంగా మారుతున్న వలసలు

ఐ.ప్రసాదరావు

ప్రపంచవ్యాప్తంగా ప్రతీరోజూ ఒక ప్రాంతం లేదా దేశం నుంచి మరొక ప్రాంతానికి లేదా దేశానికి ప్రజలు విద్యా, వివాహం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం వలస వెళ్లడం జరుగుతూ ఉంటుంది. అయితే శరణార్థులుగా వలస వెళ్లడం అంతర్జాతీయ స్థాయిలో పెద్ద సమస్యగా మారుతుంది. యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ 2022 నివేదిక ప్రకారం 103 మిలియన్ల మంది శరణార్థులుగా వివిధ దేశాల్లో ఉంటున్నారు అని తెలిపారు. ముఖ్యంగా ఐదు దేశాల నుంచి ఎక్కువగా శరణార్థులుగా ఉన్నట్లు సమాచారం. వీటిలో సిరియా నుంచి 6.8 మిలియన్లు, వెనిజులా 5.6 మిలియన్ల మంది, ఉక్రెయిన్ 5.4, అఫ్ఘానిస్థాన్ 2.8, సౌత్ సుడాన్ నుంచి 2.4 మిలియన్ల మంది శరణార్థులుగా ఉన్నట్లు తేలింది. ఇక మనదేశానికి ఇరుగు పొరుగు దేశాల మయన్మార్, బంగ్లాదేశ్ నుంచి అధిక సంఖ్యలో శరణార్థులుగా వస్తున్నారు.దీంతో వలస వెళ్లిన దేశాలకు పెనుభారంగా, అనేక రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలు తలెత్తుతున్నాయి. గతంలో తమిళనాడు నుంచి శ్రీలంకకు వలస వెళ్లిన తమిళులు వలన ఎన్ని సమస్యలు ఇరు దేశాలు ఎదుర్కొన్నాయో అందరికీ తెలిసిందే. యుద్ధాలు, సైనిక పాలన, అస్థిరత, ఉగ్రవాదం, మతతత్వం, కరవు, భయాందోళనలు వంటి నేపథ్యంలో ప్రజలు వలసబాట పడుతూ, పొరుగు, ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లడం జరుగుతుంది.32 శాతం మంది బలవంతంగా తమ దేశాల నుంచి ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లడం జరుగుతుంది అని నివేదికలు చెబుతున్నాయి. శరణార్థులుగా వెళ్లిన వారిని సాటి మానవులుగా చూడాలని అంతర్జాతీయ చట్టాలు చెబుతున్నా, వాస్తవంగా పరిశీలించి చూస్తే వారి బాధలు, ఇబ్బందులు మాటలకు అందనివి. ఒక పూట తిండి కోసం తమ శీలాన్ని అమ్ముకుంటున్న సిరియా మహిళా శరణార్థులు ఎందరో అనే విషయం తెలిస్తే మానవ హక్కుల ఉల్లంఘన ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. శరణార్థుల వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. వలసలు,



శరణార్థులు వంటివి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో అరికట్టేందుకు ఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా ప్రజలకు భద్రత, రక్షణ కల్పించడంతోపాటు విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉగ్రవాదం, కరవు కాటకాలతో నిత్యం సతమతమవుతున్న ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలి. ఫుడ్ సెక్యూరిటీ కల్పించాలి. మహిళల ఆరోగ్యానికి భద్రతకు ప్రత్యేక దృష్టి సారించాలి. చిన్న పిల్లలు, బాలల హక్కులకై ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి, విద్య, ఆరోగ్య చర్యలు చేపట్టాలి. ఉగ్రవాదం అరికట్టేందుకుఅంతర్జాతీయస్థాయిలో చర్చలు జరిపి, సంయుక్తంగా చర్యలు చేపట్టాలి. మతతత్వ శక్తులు చేసే వికృత చేష్టలపై ఉక్కుపాదం మోపాలి. విద్వేష ప్రసంగాలకు చరమగీతం పాడాలి. చర్చల ద్వారానే సమస్త సమస్యలకు పరిష్కారమని అందరూ గ్రహించాలి.శాంతి,సహనం ద్వారానే ఈ యావత్ ప్రపంచం మనగలుగుతుంది అని గ్రహించాలి. ఇతరులను ఉసిగొలిపే మత, జాతి, వివక్షతలు, సైనిక పాటవాలు, విన్యాసాలు, బలప్రదర్శనలు, అణుపరీక్షలు, క్షిపణి ప్రయోగాలు, సైనిక బడ్జెట్ కేటాయింపులు వంటి కార్యక్రమాలు ఎల్లప్పుడూ ప్రజల్లో భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీంతో వలసలు శరణార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇతర దేశాలకు భారంగా మారుతోంది. కావున ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత, జాతి వివక్షతలు తొలగించడానికి అన్ని దేశాలు అంతర్జాతీయ సంస్థల సహకారంతో ముందుకు వచ్చి ఆయా ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి. మహిళలు, చిన్నపిల్లల, దివ్యాంగుల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి. విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. స్వచ్ఛంద సంస్థలు, మీడియా కీలకపాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితి, జి-20, బ్రిక్స్, ఐయల్‌ఓ, అంతర్జాతీయ న్యాయస్థానం వంటి సంస్థలు కీలకపాత్ర పోషించాలి. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు చెప్పినట్లు కాకుండా, అంతర్జాతీయ న్యాయసూత్రాలను అనుసరించి పని చేసినప్పుడు మాత్రమే ఈ వలసలు శరణార్థుల సమస్యలు తొలగిపోతాయి అని గ్రహించాలి. ●

# అన్ని రంగాలను బెంబేలెత్తిస్తున్న ఆన్‌లైన్ మోసాలు

జి.ఈశ్వరయ్య

సైబర్ నేరాలు నానాటికీ విపరీతంగా పెరుగుతున్నాయి. అంతర్జాలాన్ని ఊతంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో అమాయకుల నుంచి డబ్బులు దోచుకుంటున్నారు. రోజురోజుకూ బాధితుల సంఖ్యపెరిగిపోతోంది. సూదూర రాష్ట్రాల నుంచి నేరాలకు పాల్పడుతుండడంతో నిందితులను పట్టుకుని సొమ్ము రికవరీ చేయడం పోలీసులకు సవాలుగా మారింది. అమాయకత్వం, అత్యాశతో ప్రజలు నేరగాళ్లకు చిక్కి మోసపోతున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక కొందరు కుమిలిపోతున్నారు. మరికొందరు బయటకు చెప్పుకుంటే పరువు పోతుందని భయపడుతున్నారు. ఇంకొందరు ఏకంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల కర్నూలులో ఓ యువకుడు విదేశీ ఉద్యోగం నెపంతో ఏకంగా రూ. 20లక్షలు మోసపోయాడు. కొందరు ప్రముఖ సంస్థల వస్తువులను వార్షికోత్సవం సందర్భంగా తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు రాయితీల పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలిచ్చి మోసగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం జిల్లాల్లోని పలువురు ఉన్నత అధికారుల పేరుతో ఫేక్ ఖాతాలు తెరిచి వారి సన్నిహితులను డబ్బులు అడిగి ఖాతాలో వేయించుకునే యత్నం చేశారు. కరోనా సమయంలో బీమా సొమ్ము పేరుతోనూ మోసాలకు పాల్పడ్డారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తులను నమ్మి పంపిన చిత్రాలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్‌కు గురైన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇటీవల పెట్టుబడుల మోసాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఒక లక్ష రూపాయల పెట్టుబడితో నెలకు ఐదు నుండి పదివేల వరకు పొందవచ్చని యేడాదికి రెట్టింపు ఆదాయమంటూ సైబర్ నేరగాళ్లు పలు నకిలీ వెబ్‌సైట్ల ప్రకటనలతో అమాయకులను ఆకర్షించే యత్నం చేస్తున్నారు. పెళ్లి సంబంధాల వెబ్‌సైట్లో మోసపోయిన బాధితులున్నారు. రెండో పెళ్లి చేసుకునే ఆలోచనలతో ఉండేవారే ఎక్కువగా బోల్తాపడుతున్నారు. కర్నూలులోని కల్లూరు ముజఫర్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తికి అపరిచితుడి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తమ సంస్థ లక్కీడ్రాలో మీ ఫోన్ నెంబర్ ఎంపికైందని, కారు బహుమతిగా ఇస్తున్నట్లు చెప్పాడు. ఓ కారు చిత్రాన్ని పంపాడు. కారును త్వరలో డెలివరీ ఇస్తామని చెప్పేసరికి నిజమేననుకున్నాడు. తర్వాత ప్రాసెసింగ్ ఫీజు ఆదాయపన్ను,రిజిస్ట్రేషన్ రుసుము పేరుతో మొత్తం రూ.47వేలు ఖాతాలో జమ చేయించుకొని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఓఎల్‌ఎక్స్‌లో ఓ అపరిచిత వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని విక్రయిస్తున్నట్లు ప్రకటన ఇచ్చి వాహనం



చిత్రాన్ని ఉంచాడు. జిల్లాకు చెందిన ఓ యువకుడు నమ్మి అతనికి ఫోన్ చేయగా తాను మిలిటరీలో పనిచేస్తున్నానని బదలీ అయినందున విక్రయిస్తున్నట్లు చెప్పి నమ్మించాడు. అతని మాటలు నమ్మి కొంత మొత్తాన్ని అడ్వాన్సుగా ఖాతాలో జమచేశాడు. తర్వాత వాహనాన్ని ప్రముఖ ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపుతున్నట్లు చిత్రాన్ని పోస్టు చేయడంతో నమ్మి మిగిలిన మొత్తం జమచేశాడు. మొత్తం 80వేల రూపాయలు పంపిన అతడు సదరు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాన్ని సంప్రదించగా వాహనం రాలేదని చెప్పారు. అతనికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని రావడంతో మోసపోయినట్లు తెలుసుకున్నాడు. నైజీరియాకు చెందిన సైబర్‌నేరగాళ్లు ఎమ్మిగనూరుకు చెందిన ఓ వ్యక్తిని పరిచయం చేసుకున్నారు. యూకెలో నూనె వ్యాపారం చేస్తున్నట్లు నమ్మించారు. ముంబైలో ముడి సరుకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. తమది విదేశీ సంస్థ అయినందుకు ఎక్కువ పన్ను చెల్లిస్తున్నామని, భాగస్వామిగా చేరితే తక్కు చెల్లించవచ్చని తెలిపారు. ఆయన ఏకంగా రూ. 11.24 లక్షలు వారి ఖాతాలో డిపాజిట్ చేసి మోసపోయారు. చదువులేని వాళ్లు, పేదరికంలో ఉన్న వాళ్లు కాదు. ఉన్నత చదువు అభ్యసించి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నవాళ్లు సైతం మోసపోతున్నారు. ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువుతు చదివిన విద్యార్థులు సరైన ఉపాధి లేక విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి నేరాలు ఎంత సులువుగా చేయాలి, ఎలా తప్పించుకోవాలి సినిమాల ద్వారా తెలుసుకుని నేరాలకు పాల్పడుతున్నట్టు పోలీసు, నిఘా లేదా సర్వేలద్వారా తెలుస్తుంది. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలు ఇతర వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇవ్వరాదు. కొత్తకొత్త లింకులను క్లిక్ చేసి అందులో వ్యక్తిగత వివరాలు నమోదు చేయకూడదు. పాస్‌వర్డ్, ఓటిపి, పిన్ నెంబరు ఇతర వివరాలు ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు చెప్పరాదు. పంపరాదు. లాటరీ తగిలిందని మెసేజ్ వచ్చినా, ఫోన్ చేసినా నమ్మరాదు. మెసేజ్‌లు ఆగిపోవడం, సిమ్ పనిచేయకపోవడం, సిగ్నల్స్ తగలకపోవడం, అవాంఛనీయ మెసేజ్‌లు రావడం సిమ్ స్వాప్‌కు సంకేతాలు, వెంటనే సంస్థ సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించాలి. లోన్‌యాప్స్‌కు దూరంగా ఉండాలి. సైబర్‌నేరానికి గురై ఆర్థికంగా నష్టపోయిన బాధితులు వెంటనే పోలీసులను సంప్రదించాలి.సైబర్ మోసాల పట్ల యువతలో అవగాహన పెంచేందుకు ఆలిండియా యూత్ ఫెడరేషన్ నడుం బిగించింది.దేశవ్యాప్తంగా అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లో సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించనున్నది. ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తారు. ఒకవేళ మోసపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలకు సంబంధించి అందు బాటులో ఉన్నచట్టాలపై యువతలో అవగాహన పెంచేందుకు కృషి చేస్తారు. ప్రతి మండల రెవెన్యూ కార్యాలయం లేదా పోలీసు స్టేషన్‌లో సైబర్ నేరాలకు సంబంధించి ప్రత్యేకసెల్ ఏర్పాటు చేయాలి. ●

# పిడుగు వల్ల భూమిపై కొత్తరకం పాస్ఫరస్!



**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అమెరికాలో ఇటీవల ఓ చెట్టుపై పడిన పిడుగు వల్ల భూమిపై గతంలో ఎన్నడూ కనిపించని సరికొత్త పాస్ఫరస్ ఏర్పడటానికి కారణమైంది. ఫ్లోరిడా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త మాథ్యూ పసెక్ దానిని గుర్తించారు. నూతన పాస్ఫరస్ పదార్థం ఘన రూపంలో ఉన్నదని పసెక్ తెలిపారు. దానిని ఓ శిలలో గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని న్యూపోర్ట్ రిచే ప్రాంతంలో ఓ చెట్టుపై పడిన పిడుగు దాని వేర్లపై పోగుపడిన ఇనుమును..చెట్టు లోపల ఉన్న కార్బన్‌ను అధిక ఉష్ణోగ్రతలో మండించింది. ఫలితంగా జరిగిన రసాయనిక చర్యల వల్ల కొత్త రకం పాస్ఫరస్ పదార్థం ఆవిర్భవించిందని పసెక్ తెలిపారు. అంతరిక్షంలో మాత్రమే ఇలాంటి పదార్థాల ఉనికికి అవకాశముంటుందన్నారు.

# ఒకే నియోజకవర్గం నుంచి అన్నాతమ్ముళ్ల పోటీ
## మాజీ సిఎం బంగారప్ప నియోజకవర్గంలో విచిత్రం



**శివమొగ్గ, ఏప్రిల్ 13:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత ఎస్ బంగారప్ప కుమారులు ఇపుడు రెండుపార్టీలతరపున ఒకే నియోజకవర్గంలోపోటీకి దిగారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలనుంచి ఇద్దరు సోదరులు పోటీచేస్తుండటం ఇపుడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది వచ్చేనెల పదవ తేదీ ఎన్నికలకు వెళుతున్న కర్ణాటకలో కుమార్ బంగారప్ప, మధుబంగారప్పలు ఒకరిపై ఒకరు ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. శివమొగ్గజిల్లాలోని సోరబా నియోజకవర్గంనుంచే వీరిద్దరూ పోటీకి దిగారు. ఆయన తండ్రి బంగారప్ప 1967నుంచి 1994లవ రకూ ఇదే నియోజకవర్గంనుంచి ప్రాతి నిధ్యం వహించి తర్వాత లోక్‌సభకు ఎన్నికయ్యారు. కుమార్ బంగారప్ప బిజెపినుంచి పోటీచేస్తు సోరబానుంచి మళ్లీ ఎన్నికయ్యేందుకు కృషిచేస్తుంటే ఆయన తమ్ముడు మధుబంగారప్ప కాంగ్రెస్ టికెట్‌పై ఇక్కడినుంచే పోటీలో ఉన్నారు. 2018 ఎన్నికల్లో కుమార్ బంగారప్ప మధును 3286 ఓట్లతో ఓడించారు. 2018 ఎన్నికల సమయంలోనే కుమార్ బిజెపిలోచేరి పోటీచేసారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి బిజెపి టికెట్‌పొంది పోటీచేసి గెలిచారు. అప్పటికి మధు సోరబానుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. జెడిఎస్‌నుంచి మళ్లీ ఎన్నికయ్యేందుకు కృషిచేస్తూ 2021లో కాంగ్రెస్‌లో చేరారు. సోదరుల పోటాపోటీలమధ్య ఎన్నికల సమరం ఆసక్తికరంగా మారింది. కుటుంబ వివాదాలుకూడా ప్రచా రంలోకి వచ్చాయి. రెండు వైపులా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ప్రారం భించారు. 2004నుంచి ఈ సోదరులు ఎన్నికల ప్రత్యర్థులుగా ఉన్నారు. అప్పటికే బంగారప్ప జీవించి ఉన్నారు కూడా. కుమార్ బంగారప్ప సోరబానుంచి నాలుగు పర్యాయాలు గెలిచారు. మంత్రిగాకూడా వ్యవహరించారు.

మధు బంగారప్ప 2013లో గెలిచారు. కన్నడ చలన చిత్ర రంగంలోకూడా వీరు చిరపరిచితులే.

కుమార్ నటుడిగా కొన సాగితే మధు నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా పని చేసారు. వారి తండ్రి తరహా లో నే ఇద్దరూ రాజకీయాల్లోకి రావాలన్న లక్ష్యంతో రెండు పార్టీలనుంచి ప్రాతినిధ్యం వహి స్తున్నారు. కుమార్ కాంగ్రెస్‌లో ఉంటే మధు బిజెపి, జెడిఎస్, సమాజ్ పార్టీల నుంచి కూడా పోటీచేసిన సందర్భాలున్నాయి.

# బిబిసి ఇండియాపై ఇడి కేసు నమోదు


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ప్రముఖ మీడియా సంస్థ బిబిసి ఇండియాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) కేసు నమోదు చేసింది. విదేశీ నిధుల వ్యవహారంలో ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఈ కేసులో ఆర్థిక లావాదేవీల వివరాలు సమర్పించాలని బిబిసి ఇండియాను ఆదేశించింది. అలాగే విదేశీ రెమిటెన్సుల(ప్రవాసుల నుంచి అందిన నిధుల) వివరాలు పరిశీలిస్తున్నట్లు ఇడి వర్గాలు తెలిపాయి. బిబిసి ఇండియా కార్యాలయంలో కొద్ది నెలల క్రితం ఐటిశాఖ తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కొన్నిరోజులపాటు నిర్వహించిన ఆ తనిఖీలను సోదాలు కాదు..సర్వే అని అధికారులు ఆ సందర్భంగా పేర్కొన్నారు. అయితే, 2002 గుజరాత్ అల్లర్ల వెనుక అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత ప్రధాని మోడీ హస్తం ఉన్నదంటూ బిబిసి వివాదాస్పద డాక్యుమెంటరీని ప్రసారం చేసిన కొన్ని రోజులకే ఈ తనిఖీలు జరగడం గమనార్హం. గుజరాత్ అల్లర్లలో మోడీ ప్రమేయముందంటూ ఇండియా ద మోడీ క్వశ్చన్ పేరుతో రెండు భాగాలుగా ఇటీవల విడుదలైన డాక్యుమెంటరీలో బిబిసి పేర్కొంది. దానిపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లర్ల విషయంలో న్యాయస్థానాల్లో మోడీకి క్లీన్‌చిట్ లభించాక ఇలా అభాండాలు వేయడమేమిటని బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ డాక్యుమెంటరీ లింకుల్ని కేంద్రప్ర భుత్వం సోషల్ మీడియాలో నిషేధించింది.

# ఖర్గేతో శరద్‌పవార్ భేటీ
## విపక్ష ఐక్యకూటమిపై విస్తృత చర్చలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** పార్లమెంటుకు వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని బిజెపిని ఓడించేందుకు దేశంలోని విపక్షాలన్నీ ఐక్యకూటమిగా ఏర్పడాలన్న లక్ష్యంతో బీహార్‌సిఎం, డిప్యూటిసిఎంలు వివిధ పార్టీలనేతలను కలుసుకుంటున్న తరుణంలో ఇపుడు శరద్‌పవార్‌సైతం అందుకు సిద్ధం అవుతున్నారు. రెండురోజులనుంచి బీహార్‌సిఎం నితీష్‌కుమార్, డిప్యూటిసిఎం తేజస్వియాదవ్‌లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఇతర నాయకులను ఖర్గేనివాసంలోకలిసి కూటమి ఐక్యతపై చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌ను కూడా ఆయన నివాసంలోకలిసి ఐక్యకూటమిపై చర్చలుజరిపారు. ఇపుడు నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్‌కూడా కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. ఈ సమావేశంలో రాహుల్‌గాంధీకూడా ఉన్నట్లు సమాచారం. పవార్ మహారాష్ట్రనుంచి ఈ సాయంత్రమే బయలుదేరి ఢిల్లీకి వెళ్లారు. ప్రతిపక్ష ఐక్యతపై చర్చలు మరింత పరిధిని పెంచేందుకు ఆయనసైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. భావసారూప్యతకలిగిన పార్టీలన్నింటినీ ఒకేవేదికపైకి తెచ్చి బిజెపికి చెక్‌పెట్టాలని నిర్ణయించారు. అయితే పవార్ ఇటీవలే పారిశ్రామికవేత్త గౌతమ్ ఆదానికి మద్దతు పలుకుతూ ముందుకువచ్చారు. ఆదాని వ్యవహారంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణజరిపించడమే మేలని ఆయన పేర్కొన్నారు. విపక్షాలన్నీ జెపిసిదర్యాప్తునకు డిమాండ్‌చేస్తే పవార్ మాత్రం సుప్రీం న్యాయమూర్తితో విచారణజరిపించాలని డిమాండ్‌చేయడం విపక్షాలనుసైతం కలవరపరిచింది. ఇపుడు తాజాగా పవార్ ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీలతో భేటీకావడం మరింతప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలోనే ఉన్న సిఎం నితీష్, డిప్యూటి సిఎం తేజస్విలు కూడా పవార్‌ను కలిసి చర్చలు జరుపుతారన్న వార్తలు ఇపుడు దేశ రాజధానిలో గుప్పుమన్నాయి.

# ఎన్‌సిఇఆర్‌టి 11వ తరగతి పుస్తకం నుంచి
## మౌలానా ఆజాద్ పాఠ్యాంశం తొలగింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్( ఎన్‌సిఇఆర్‌టి ) 11వ తరగతి పాఠ్య పుస్తకం నుంచి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పాఠ్యాంశాన్ని తొలగించారు. పాఠ్యపుస్తకం నుంచి స్వతంత్ర భారత దేశపు మొదటి విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాఠ్యాంశాన్ని తొలగించడంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల నుంచి మహాత్మాగాంధీ హత్య, స్వాతంత్ర్యానంతరం గాంధీ పాత్రకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించడం వివాదాస్పదమైంది. గాంధీ హత్యానంతరం ఆనాటి నెహ్రూ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్‌పై కొంతకాలంపాటు నిషేధం విధించింది. ఈ చారిత్రక వాస్తవాల్ని విద్యార్థులకు తెలియకుండా చేయడమేమిటని పలువురు విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రూపకల్పన కోసం రాజ్యాంగ పరిషత్‌కు 1946లో ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న ఆజాద్‌ది కీలక పాత్ర. దేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి ముందు ఏర్పాటు చేసిన బ్రిటీష్ కేబినెట్ మిషన్‌తో భారత్ తరపున చర్చల బృందానికి ఆజాద్ నేతృత్వం వహించారు. దేశాన్ని రెండుగా విడగొట్టాలన్న జిన్నా ఆలోచనల్ని ఆజాద్ గట్టిగా వ్యతిరేకించారు.

# కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వం - పీపుల్స్ పల్స్ సర్వే

**బెంగళూరు, ఏప్రిల్ 13:** మే నెలలో కర్ణాటక అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే పార్లమెంటు ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. ముఖ్యంగా అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు జరిగే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ కర్ణాటకలో ప్రీపోల్ సర్వేను నిర్వహించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు గాను మెజార్టీకి అవసరమైన 113 సీట్లను ఏ పార్టీ కూడా గెలుచుకోలేదని పీపుల్స్ పర్స్ సర్వేలో తేలింది. కర్ణాటకలో మళ్లీ హంగ్ వస్తుందని వెల్లడైంది. జెడిఎస్ నేత కుమారస్వామి మరోసారి కింగ్ మేకర్ కానున్నారని తేలింది. ప్రాబబిలిటీ ప్రొఫెషనల్ మెథడాలజీ పద్ధతిలో ఈ సర్వేను నిర్వహించారు. మొత్తం 56 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వేచేశారు. ప్రతి నియోజకవర్గంలో ఐదు పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసి, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 20 శాంపిల్స్ తీసుకున్నారు. మొత్తం 5,600 శాంపిల్స్ సేకరించడం జరిగింది. పురుషులు, స్త్రీలు, పేదలు, సంపన్నులు, కులం, వయస్సు ప్రాంతం ఇలా అన్నీ తగు నిష్పత్తిలో ఉండేలా శాంపిల్స్‌ను సేకరించి అనలైజ్‌చేశారు. కర్ణాటకలో ఏ పార్టీకి అధికారాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాదు. కాంగ్రెస్ అధిక స్థానాలను




గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరిస్తుంది. కాంగ్రెస్‌కు 98(95 నుంచి 105 స్థానాలు), బిజెపికి 92 (90 నుంచి 100 మధ్య సీట్లు) వస్తాయి. కుమారస్వామి జెడిఎస్ పార్టీ 27 సీట్లను (25 నుంచి 30 మధ్య) గెలుచుకుంటుంది. గాలి జనార్ధన్‌రెడ్డి స్థాపించిన కెఆర్‌పీపీ పార్టీకి ఒకటి లేదా రెండు సీట్లు రావచ్చు. ఎంఐఎం, ఎస్డీపిఐ, ఆప్ పార్టీలకు ఒక్క సీటు కూడా రాకపోవచ్చు. 2018 నాటి హంగ్ ఫలితాలు మళ్లీ పునరావృతం అవుతాయి. కాంగ్రెస్‌కు 41శాతం, బిజెపికి 36శాతం, జెడిఎస్‌కు 16శాతం, ఇతరులకు 7శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ బలం మరో 18 సీట్లు పెరగొచ్చు. ఇదే సమయంలో బిజెపి 12 సీట్లు, జెడిఎస్ 10 సీట్లను కోల్పో నున్నాయి. ముఖ్య మంత్రిగా ఎవరుండాలనే విషయంలో ఎక్కువ మంది ప్రజలు కాంగ్రెస్ నేత సిద్ధరామయ్యకే జై కొట్టారు. సిద్ధరామయ్య సిఎంగా ఉండాలని 32శాతం మంది కోరుకున్నారు. యెడ్యూరప్పకు 25శాతం మంది, ప్రస్తుత సిఎం బొమ్మైకు 20శాతం మంది, కుమారస్వామికి 18శాతం మంది, డికె శివకుమార్‌కు 5శాతం మంది అనుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు. ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ సాధించేంత మెజార్టీ వచ్చే అవకాశం లేకపోవడంతో కుమారస్వామి మరోసారి కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ లేదా బిజెపికి కుమారస్వామి మద్దతు అవసరమవుతుంది.

# 68.53కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు
## 68.40 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 13:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈ ఉధృతి మరింత ఆందోళన కలిగిస్తోంది. కరోనా కేసులు గురువారం నాటికి 68.53కోట్ల మందికి పెరిగితే మరణాలు 68.40 లక్షలమందివరకూ ఉన్నట్లు తేలింది. మరో 39,609 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.81కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.82 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.33 లక్షలమంది చనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికాదేశాల్లో మొత్తం 12.59 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.25 లక్షలమందిచనిపోయారు. మరో 6888 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.58 కోట్లమందికి కరోనాసోకి 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,524 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో 6.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,161 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,953 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,50,410 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు స్పష్టం అయింది.

# ఇమ్రాన్ రెండో వివాహం షరియా చట్టాలకు విరుద్ధం
## మతపెద్ద ముఫ్తీ మహ్మాద్ సయీద్ వెల్లడి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 13:** మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బుస్రాబీబీ వివాహం ఇస్లామిక్ చట్టాలప్రకారం జరగలేదని ఆ వివాహ తంతు నిర్వహించిన ముస్లిం పెద్ద వెల్లడించారు. షరియా నిబంధనలప్రకారం జరగలేదని మతపెద్ద మహ్మాద్ సయీద్ వెల్లడించారు. బుస్రా బీబీ ఇద్దత్ కాలంలో ఉండగా 2018లో ఈ వివాహం జరిగిందని చెప్పారు. ఇద్దత్ సమయం అంటే మూడునెలలుగా పరిగణిస్తారు. ముస్లిం మహిళ ఆమెభర్త చనిపోయినా లేకఅప్పటివరకూ ఉన్న భర్తతో విడాకులు పొందినా ఈ మూడునెలలు కాలం వేచి ఉన్న తర్వాత మాత్రమే వివాహానికి సిద్ధం కావాలి. కానీ ఇమ్రాన్‌ఖాన్ బుస్రాబీబీ వివాహం పరంగా అలా జరగలేదని ముస్లిం మతపెద్ద ముఫ్తీ మహ్మాద్‌సయీద్ వెల్లడించారు. పిటిఐ ఛైర్మన్‌పై ప్రస్తుత భార్య బుస్రా బీబీని ఇద్దత్‌కాలంలో ఉండగా చేసుకున్నారని దాఖలయిన పిటిషన్‌పై ఆయన వివరణ ఇచ్చారు. మహ్మాద్ హనీఫ్ అనే వ్యక్తి దాఖలుచేసిన ఈ పిటిషన్‌తో బీబీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మతపెద్ద మాట్లాడుతూ తనకు మాజీ ప్రధానితో మంచి సంబంధాలున్నాయని, ఆయన కోర్‌కమిటీలో తాను కూడా ఒకడినని అన్నారు. ఖాన్ తనను లాహోర్‌కు తీసుకెళ్లి దంపతుల నిఖా జరిపించాలని కోరినట్లు తెలిపాడు. బుస్రా సోదరిగా చెపుతున్న ఒక మహిళ వచ్చి ఈ దంపతులకు వివాహం జరిపించవచ్చని, షరియా నిబంధనలన్నింటినీ భర్తీచేసామని చెప్పిందని ఆ తర్వాతనే 2018 జనవరి ఒకటవ తేదీ వివాహ ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలిపారు. ఇస్లామాబాద్‌లో ఈ దంపతులు కలిసి ఉంటున్నట్లు



తెలిపారు. ఫిబ్రవరి 2018లో ఖాన్ తనను సంప్రదించి ఈ వేడుకను మళ్లీ జరిపించాలనికోరారని, మొదటి నిఖా సమయంలో బుస్రా ఇద్దత్ సమయం పూర్తికాలేదని, 2017 నవంబరులో విడాకులు తీసుకున్నారని చెప్పారన్నారు. దీనితో మాజీ పిఎం బుస్రాబీబీని మొదటిపెళ్లి షరియా చట్టాలప్రకారంచేసుకోలేదని ఆయన తెలిపాడు. కొత్త సంవత్సరం రోజున తాను పెళ్లిచేసుకుంటే తప్పకుండా దేశ ప్రధానిని కాగలనన్న మూఢవిశ్వాసంతో ఇమ్రాన్‌ఖాన్ బుస్రాబీబీని చేసుకున్నారని పిటిషనర్ వాదించారు. రంజాన్ నాలుగోరోజు పిటిషనర్ హనీఫ్‌తనను సంప్రదించారన్నారు.

# కేంద్రమంత్రి, ఇద్దరు మాజీ సిఎంలు సహా
## 41 మంది బిజెపినేతలపై ఎఫ్ఐఆర్

**రాంచి, ఏప్రిల్ 13:** జార్ఖండ్‌లో బిజెపి కేడర్ నిర్వహించిన నిరసన దీక్షలో నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను ఒక కేంద్ర మంత్రి ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు మొత్తం 41 మంది బిజెపి నాయకులపై జార్ఖండ్‌పోలీసులు కేసునమోదుచేసారు. కేంద్ర మంత్రి అర్జున్‌ముండా, మాజీ సిఎంలు రఘుబర్‌దాస్, బాబూలాల్ మరాండిలు నిషేధపు ఆంక్షలను ఉల్లంఘించి నిరసనలకు దిగారని, అందులోనూ జార్ఖండ్ రాజధానిలోని సెక్రటేరియట్ ఘెరావ్‌కు ఉపక్రమించారని పోలీసులు కేసులునమోదూచేసారు. నిరసన ప్రదర్శనసందర్భంగా ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. జలపిరంగులు ప్రయోగించారు. లాఠిఛార్జిచేసి నిరసనకారులను చెరెదరగొట్టారు. నిషేధపుటుత్తర్వులు సిఆర్‌పిసి 144వ సెక్షన్‌ప్రకారం వివిధ ఆంక్షలను అమలుచేసినా నిరసనకారులు ఉల్లంఘించారని పోలీసులు తెలిపారు. అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆర్ ఎన్ అలోక్ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్‌నమోదు చేసామని, ధుర్వాపోలీస్ స్టేషన్‌లో 41 మందిపై కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఫిర్యాదుమేరకు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసామన్నారు. కేసునమోదుపై ముండా మాట్లాడుతూ ఇదంతా రాజకీయ కుట్ర అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ శాంతిభద్రతల్లో విఫలం అయ్యారని పేర్కొంటూ బిజెపి కేడర్ అంతిమయాత్రను నిర్వహించడంతో పోలీసులు చట్టవిరుద్ధం అని పేర్కొంటూ కేసులునమోదుచేసారు.

# ఐపిఎల్‌మాజీ ఛైర్మన్‌పై సుప్రీం ఆగ్రహం
## బేషరతుగా క్షమాపణలుచెప్పాలని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ఐపిఎల్‌మాజీ ఛైర్మన్ ప్రస్తుతం విదేశాల్లో తలదాచుకుంటున్నలలిత్‌మోడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థపై తన సోషల్‌మీడియా ఖాతాలోచేసిన పోస్టులను తీవ్రంగాపరిగణించింది. ఆయనేమీ చట్టానికి అతీతుడు కాదని తక్షణమే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరింది. జస్టిస్ ఎంఆర్‌షా, సిటి రవికుమార్‌లతోకూడిన బెంచ్ గురువారం లలిత్‌మోడీ తరపున దాఖలయిన అఫిడవిట్‌పై అసంతృప్తి వ్యక్తంచేసింది. మాజీ ఐపిఎల్ కమిషనర్ వెంటనే సోషల్‌మీడియాద్వారానే క్షమాపణలుచెప్పాలని అగ్రశ్రేణి దినపత్రికల్లో కూడా క్షమాపణ చెపుతున్నట్లు ప్రకటన రావాలని ఆదేశించింది. క్షమాపణలు చెప్పేముందు సర్వోన్నత న్యాయస్థానం అఫిడవిట్‌నుకూడా దాఖలుచేయాలని, అందులో భవిష్యత్తులో ఇలాంటి పోస్టులు చేయబోమని స్పష్టం చేయాలనికూడా ఆదేశించింది. ఇలాంటిపోస్టులవల్లనే న్యాయవ్యవస్థప్రతిష్టను దిగజారుస్తు న్నారని న్యాయమూర్తులు తీవ్ర వ్యాఖ్యలుచేసారు.





# ఓ మంత్రిని విమర్శిస్తూ పోస్టులు పెట్టినందుకు.. బిజెపి తమిళనాడు నేత సెల్వకుమార్ అరెస్ట్

**చెన్నై, ఏప్రిల్ 13:** బిజెపి పారిశ్రామిక విభాగం ఉపాధ్యక్షుడు ఎస్. సెల్వకుమార్‌ను కోయంబత్తూర్‌లోని సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడు విద్యుత్‌శాఖమంత్రి సెంథిల్ బాలాజీకి వ్యతిరేకంగా బిజెపి ఐటి విభాగం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతోందన్న ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించి గతంలో బిజెపి ఐటి విభాగం అధ్యక్షుడిగా ఉన్న సిటిఆర్ నిర్మల్‌కుమార్‌పై మంత్రి సెంథిల్ బాలాజీ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేవారు. దానిపై విచారణ సందర్భంగా అన్ని పోస్టులను తొలగించాలని, ఇక మీదట మంత్రికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయొద్దని హైకోర్టు ఆదేశించింది. అయితే, నిర్మల్‌కుమార్ ప్రస్తుతం అన్నాడిఎంకెలో చేరారు. ఆ తర్వాత పారిశ్రామిక విభాగం ఉపాధ్యక్షుడిగా ఉన్న సెల్వకుమార్ కూడా మంత్రిని విమర్శిస్తూ వ్యాఖ్యలు పోస్ట్ చేశారు.

# చైనాసరిహద్దువెంబడి అరుణాచల్‌లో 50 మినీ హైడల్‌ప్రాజెక్టులు

**వాలాంగ్(అరుణాచల్‌ప్రదేశ్), ఏప్రిల్ 13:** చైనా సరిహద్దుప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణకోసం అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దుగ్రామాల్లో 50 మిలినీ హైడ్రో విద్యుత్‌ప్రాజెక్టులు చేపట్టింది. పర్వతశ్రేణులున్న ఈ రాష్ట్రంలో ఎక్కువగా కనెక్టివిటీ సమస్యకూడా ఉన్నందున మిని హైడల్ విద్యుత్‌ప్రాజెక్టులతో సమస్యను పరిష్కరించుకునేదిశగా అరుణాచల్‌సిఎం పెమాఖండూ ప్రభుత్వం ముందుకు వచ్చింది. గోల్డెన్ జూబ్లి బోర్డర్ విలేజ్ విద్యుదీకరణ పథకం కింద మొత్తం 50 మైక్రో, మినీ చిన్నపాటి హైడ్రోపవర్ ప్రాజెక్టులు పదినుంచి 100 కిలోవాట్ల కెపాసిటీతో ఉన్నవాటిని నిర్మిస్తోంది. వీటి వ్యయం 200 కోట్లవరకూ ఉంటుందని అంచనా. దశలవారీగా మొదటిదశలో 17 ప్రాజెక్టులు నిర్మించి 1255 కిలోవాట్ల విద్యుత్‌ఉత్పత్తికి నిర్ణయించింది. ప్రాజెక్టు వ్యయం 50 కోట్లుగా ఉంటుంది. స్థానికంగానే ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను పంపిణీచేస్తారు. సరిహద్దులోని గ్రామీణ ప్రాంతాలను విద్యుదీకరించేందుకు ఉపకరిస్తుంది. పవర్‌గ్రిడ్‌కనెక్టివిటీసమస్యతో ఈగ్రామాలకు విద్యుత్‌సమస్య మరింతగా ఉంది. ఈ హైడల్‌ప్రాజెక్టులతో ఆసమస్య పరిష్కరించవచ్చని పెమా ఖండూ చెపాపరు. ప్రస్తుతంసరిహద్దుల్లోని దళాలు డీజిల్ జనరేటర్లపైనే ఆధారపడుతున్నారు. డిప్యూటి ముఖ్యమంత్రి చౌవనా మెయిన్ మాట్లాడుతూ 17 ప్రాజెక్టులు 11 జిల్లాల్లో కేంద్రీకృతం అయ్యాయని, 123 సరిహద్దుగ్రామాలకు మేలుజరుగుతుందని, 10,185 మందిప్రజలు లబ్దిపొందుతారన్నారు. భారత ఆర్మీకి చెందిన 15 శిబిరాలతోపాటు ఇండోటిబెట్ బోర్డర్‌పోలీస్, బిఆర్ఓ, మొత్తం 1800 మంది సిబ్బందికి కూడా ఈ 17 ప్రాజెక్టులద్వారా మేలు జరుగుతుందని డిప్యూటి సిఎం తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలే అంజా జిల్లాలో పర్యటించి తొమ్మిది ప్రాజెక్టులనుప్రారంభించారు. 725 కిలోవాట్లసామర్థ్యంతో ఈప్రాజెక్టులు పనిచేస్తాయి. డిచు నల్లా వందకిలోవాట్లప్రాజెక్టు వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉంది. అంజా జిల్లాలోని కిబితూ ప్రాంతంలో ఈప్రాజెక్టును ఏర్పాటుచేసారు. ఎన్ని సమస్యలు వచ్చినా స్వల్పకాలవ్యవధిలోనే ప్రాజెక్టును పూర్తిచేసామని, ఈ ప్రాజెక్టురంగును ఆకుపచ్చరంగునుంచి ఎరుపురంగుకు మార్చామని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధర్మేంద్రగగోయ్ తెలిపారు. ఆర్మీకి సంబంధించిన విభాగాల్లో ఎక్కువ ఆకుపచ్చరంగు, ఎరుపురంగుల్లో ఉంటాయి. అరుణాచల్‌ప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టులు స్థిరాస్థి అని చెప్పేందుకువీలుగా ఈరంగులు వేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌కు 1863 కిలోమీటర్ల పొడవైన చైనా సరిహద్దు ఉంది. మొత్తం సరిహద్దులో రాష్ట్రానికి 1126 కిలోమీటర్ల సరిహద్దు టిబెట్‌తో ఉంది. గడచిన కొన్నేళ్లలోనే అరుణాచల్‌ఇలాంటి పలు ప్రాజెక్టులను స్థాపించాయి.



# కేజ్రీవాల్ రాజకీయాల్లో నట్వర్‌లాల్
## ఢిల్లీసిఎంపై బిజెపి నేత ధ్వజం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ రాజకీయాల్లో నట్వర్‌లాల్‌గా మారిపోయారని బిజెపి వ్యంగ్యోక్తులు విసిరింది. ఒకప్పుడు ఆర్జెడి అదినేత అవినీతికి మారుపేరు అని చెప్పిన కేజ్రీవాల్ ఇపుడు ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌ను ఆలింగనం చేసుకుని స్వాగతిస్తోందని విమర్శించింది. బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్‌పూనావాలా మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి రాజకీయ నిస్సహాయత కారణంగా కాంగ్రెస్‌తోను ఆర్జెడితోను కూటమి కట్టుకున్నారని ఆరోపించారు. అయితే అదేక్రమంలో అరవింద్‌కేజ్రీవాల్ నిన్నమొన్నటివరకూ అవినీతిని చీల్చి చెండాడేస్తా అని చెప్పినవ్యక్తి యుటర్న్ తీసుకున్నారన్నారు. ఆర్జెడి తేజస్వియాదవ్, బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌లను తననివాసంలోకలుసుకున్న విషయాన్ని ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసిన తర్వాత జరిగిన ఈపరిణామంపై బిజెపి స్పందించింది. ప్రస్తుతం నితీస్‌కుమార్ రాజకీయ నిస్సహాయతలో ఉన్నారని అయితే అరవింద్‌కేజ్రీవాల్‌కు ఏమయిందో తెలియదని, అవినీతికి వ్యతిరేకంగాజరిగిన ఉద్యమంనుంచి పుట్టిన వ్యక్తి అని ఒకప్పుడు లాలూప్రసాద్‌ను వ్యతిరేకించి అవినీతి కింగ్ అని విమర్శించిన వ్యక్తి నేడు ఆయన కుమారుడిని కౌగలించుకుంటున్నారని ఎద్దేవాచేసారు. లాలూప్రసాద్‌కుటుంబం, రాహుల్‌గాంధీ కుటుంబాలనుకలిసి వారితో పొత్తులు పెట్టుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒకప్పుడు అవినీతికి మారుపేరు లాలూ ప్రసాద్ అని చెప్పిన కేజ్రీవాల్ ఇపుడు భ్రష్టాచార్ బచావ్ కూటమిలో చేరడం ఏమిటని ప్రశ్నించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,154 మృతులు 15
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,86,160

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,154కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,86,160కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,10,127మంది కోలుకోగా 44,998మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,035కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,52,291కి చేరగా,79,98,400మంది వరకు కోలుకున్నారు.1,48,470మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,57,440కి చేరింది.అందులో 67,69,467మంది కోలుకున్నారు.71,665మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,80,539కి చేరింది.అందులో 40,38,709 మంది కోలుకున్నారు.40,332మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,00,237కి చేరింది.అందులో 35,59,695 మంది కోలుకున్నారు. 38,053 మంది మరణించారు.

# పోలవరం ప్రాజెక్ట్‌లో పనులను వేగవంతం చేసిన అధికారులు

**పోలవరం ప్రభాతవార్త.** పోలవరం ప్రాజెక్ట్‌లో అతిముఖ్యమైన దయాఫ్రాంవాల్ సమీపంలో ఇసుకతో పుల్‌ఫిల్లింగ్ ఈ సీజన్‌లో పూర్తి చేసే విధంగా పనులు



వేగవంతం చేసారు.భారి సంఖ్యలో లారీలను ఏర్పాటు,ఇక్కడ పనులను వేగవంతం చేసారు.ఈ సీజన్‌లో 75శాతం పనులు పూర్తి చేస్తామని జలవనరుల శాఖా మంత్రి రాంబాబు తెలిపారు.తీనికి సుమారుగా 20వేలకోట్ల దాక ఖర్చు అవుతందని మీడియా సాక్షిగా తెలిపారు.అయితే ఈ సీజన్‌లో గోదావరి వరద వచ్చినప్పటికి ఎగువ కాఫర్ ధాంలు పుర్తి చేయడం వల్ల ఇక్కడ పనులకు అడ్డం ఉండదని ఇరిగేషన్ అధికారులు తెలియజేసారు.ఇక్కడ పనులు పూర్తయిన అనంతరం ధయాఫ్రం వాల్ పనులు కుడా మొదలు పెడాతామని అధికారులు తెలియజేసారు.పోలవరం ప్రాజెక్ట్‌లో మట్టి కట్ట పనులు రాయి కట్టుబడి పనులు జరుగుతున్నాయి,పోలవరం ప్రాజెక్ట్‌లో పనులు వెగవంతంగా చేసినప్పటికి80 టిఎంసిల గోదావరి వరదనీరు ట్విన్ టన్ న్నెల్స్‌ద్వారా కుడి కాలువ ద్వార కృష్ణనదికి చేరాలి.2009సం.లో అగిపోయిన టన్నెల్ పనులు ఈ ప్రభుత్వంలో మొదలుపెట్టారు.దేవరగోంది నుండి మామిడిగోంది 826మీ.ల కోండ గృహ పనులు మొదలు పెట్టి వేగవంతం చేస్తున్నామని డిఈ బాలకృష్ణ తెలిపారు.మామిడిగోంది నుండి తోటగోంది వరకు 750మీ.ల పనులకు సంబంధించి పనులు కుడా చేయడానికి సిద్దంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఉత్సాహంగా జాతీయస్థాయి ఒంగోలు గిత్తల బలప్రదర్శన



**వినుకొండ (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** వినుకొండ మండలంలోని మదమంచిపాడు గ్రామంలో ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఒంగోలు గిత్తల బలప్రదర్శన ఉత్సాహంగా ప్రారంభమయ్యా.ఇ బుధవారం రెండు పాల పళ్ళ సైజు విభాగంలో పోటీలు జరిగాయి. మొత్తం 32 జతలు పాల్గొనగా మొదటి 10 స్థానాల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, షీల్డ్‌లు కమిటీ నిర్వాహకులు అందజేశారు. మొదటి బహుమతి గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండబాలవారిపాలెంకు చెందిన జీపీ చౌదరి, గూడవల్లి లక్ష్మీ వీక్షితా చౌదరి ఎడ్ల జత కైవసం చేసుకుంది. 650 కిలోల బండను 10 నిమిషాల్లో 4వేల అడుగుల దూరం లాగి రూ. 24 వేలు సొంతం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పత్తిపాడు, పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామాలకు చెందిన పమిడి అంజయ్య, నక్కా బాలరామకృష్ణయాదవ్‌ల జత 3750 అడుగులు లాగి ద్వితీయ బహుమతి పొందాయి. అలాగే కృష్ణా జిల్లా గన్నవరంకు చెందిన జొన్నలగడ్డ తాతారావు ఎడ్లు 3వ స్థానం, 4వ స్థానంలో నంద్యాల డోన్, కర్నూలు జిల్లా కృష్ణగిరికి చెందిన వెంకటేశ్వర్లు, వినయ్‌యాదవ్ ఎడ్లు, కడవ జిల్లా కలశపాడుకు చెందిన బట్టిపోతుల శంకరయ్య ఎడ్లు 5వ స్థానం, 6వ స్థానంలో నర్సరావుపేటకు చెందిన పోతురాజుయాదవ్ ఎడ్లు, 7వ స్థానంలో పల్నాడు జిల్లా యడ్లపాడుకు చెందిన పోపూరి వెంకట సుబ్బారావు ఎడ్లు విజేతులుగా నిలిచాయి. తదుపరి నాలుగు పళ్ల విభాగంలో పోటీలు జరగనున్నట్లు కమిటీ సభ్యులు సుబ్బారావు, కృష్ణారెడ్డి, కుంటా కోటిరెడ్డి, హనుమంతరావు పేర్కొన్నారు.



# వన్‌స్టాప్ సెంటర్ నిర్మాణానికి ఎమ్మెల్యే గొల్లపల్లి శంకుస్థాపన

**యానం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి సాంఘిక సంక్షేమశాఖ ద్వారా సుమారు రూ.50లక్షల వ్యయంతో నిర్మించనున్న వన్‌స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గురువారం పరిపాలనాధికారి మునుస్వామి సమక్షంలో భూమిపూజ చేశారు.స్థానిక మినీ సివిల్ స్టేషన్ ప్రక్కన ఈ భవనాన్ని నిర్మించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే గొల్లపల్లికి ప్రజాపనుల శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ దవులూరి సత్యనారాయణ (సత్తిబాబు), ప్రజాపనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నమ్మకానికి, విశ్వసనీయతకు సిఎం జగన్ బ్రాండ్ అంబాసిడర్ : మాజీ మంత్రి పేర్నినాని

## - చంద్రబాబును మించిన సైకో లేరు

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** నమ్మకానికి,విశ్వసనీయతకు సీఎం జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని)అన్నారు.చంద్రబాబు కుట్ర రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు సీఎం జగన్‌పై ఉద్దేశించి అక్కసుతో నీచాతినీచంగా దిగజారి మాట్లాడుతున్నారన్నారు.చంద్రబాబు నిజం అంటే ఏమిటో తెలియదన్నారు.ఏ నాడు అబద్దాలు తప్ప సత్యాలు మాట్లాడలేదన్నారు.ఆయనంటే టీడీపీ కార్యకర్తలకు, ప్రజలకు ఎటువంటి గౌరవం ఉందో విజయవాడ,బందరు పర్యటనల్లో స్పష్టమైందన్నారు.ఆయన కార్యక్రమంలో మరొకరిని ముఖ్యమంత్రిని చేయాలని కార్యకర్తలు అడిగారంటే చంద్రబాబుపై పార్టీలో ఎటువంటి అభిప్రాయం ఉందో అర్ధం చేసుకోవాలనా న్నరు.2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఏ హామిని ఆయన అయిదేళ్ళ కాలంలో నేరవేర్చారో వెల్లడించాలన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు, సాఫ్ట్‌వేర్ కంపెనీ అన్నావ్ అదైనా తెచ్చావా?, బందరును



హైదారాబాద్‌ను మించిన నగరాన్ని చేస్తానన్నావు? ఏం చేసావో చెప్పాలన్నారు.బందరులో పర్యటించే కనీస అర్హత చంద్రబాబుకు లేదన్నారు.త్వరలో సీఎం జగన్ బందరు పోర్టు పనులు ప్రారంభిస్తారని, శరవేగంగా బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన అన్నారు.చంద్రబాబు లాంటి పచ్చి మోసగాడు ఎవ్వరు లేరన్నారు. నీరు– చెట్లు పథకంలో చంద్రబాబు రూ.2వేల కోట్లు కొట్టేసారన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో పచ్చచొకా ్రలకు దోచి పెట్టారన్నారు.చంద్రబాబు మళ్ళీ తన పాలన తెస్తానని ప్రజలకు చెప్పగలరా? జన ్మభూమి కమిటీలను మళ్ళీ ప్రవేశపెట్టగలరా? అన్నారు.చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఒక్క మంచి పనైనా చెప్పగలరా? అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అప్పులపై అవాస్తవ ప్రచారం చేస్తున్నారన్నారు.చంద్రబాబును మించినన సైకో ఎవరున్నారన్నారు.పిల్లనిచ్చిన మామకు చంద్రబాబు వెన్నుపోటు పోడిచారన్నారు.బామ్మర్దులను తడిగుడ్డలతో గొంతు కోసిన వాడు సైకో కాదా? అంటూ పేర్నినాని చంద్రబాబుపై మండిపడ్డారు.చంద్రబాబు అండ్ కో ఎన్ని విష ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు.వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పి తీరతారన్నారు.

# బిసిల పాలిట అభినవ అంబేద్కర్ బిపి మండల్

## వర్ధంతి సభలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన

**గుంటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ భవిష్యత్తు రాజకీయాలకు పునాదులు వేసిన బీహార్ మాజీ సిఎం, బిసిల పాలిట అభినవ అంబేద్కర్ బిపి (బిందేశ్వర్ ప్రసాద్) మండల్ మహనీయుడని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు.. గురువారం ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు, సామాజిక న్యాయ యోధుడు బిపి మండల్ 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిపి మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేసన శంకరరావు మాట్లాడారు. బిపి మండల్ మేజిస్ట్రేట్‌గా ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా నిజాయితీగా పనిచేసిన ఆదర్శప్రాయుడని కొనియాడారు.తన ప్రభుత్వం పడిపోతుందని తెలిసినా కాంగ్రెస్ నాయకులు చేసిన అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి ఇందిరాగాంధీనే ఎదరించిన ధీరుడని పేర్కొన్నారు..చేసేది మేమైతే- మేసేది మీరా? అనే నినాదంతో దేశ సంపదను దోచుకుంటున్న పరాన్న జీవులను కట్టడిచేసిన మహనీయుడని పేర్కొన్నారు. నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ వెనుకబడిన తరగతుల స్థితిగతులపై అధ్యయనం చేయటానికి 1978లో 5గురు సభ్యులతో కూడిన కమీషన్ ఏర్పాటు చేశారని, దానికి బిపి మండల్ అధ్యక్షత వహించినట్టు గుర్తుచేశారు. చైర్మన్ హోదాలో మండల్ 1979 జనవరి 1 నుంచి తన మేధాతనంతో కృషితో దేశమంతా తిరిగి నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వానికి 1980 డిసెంబర్ 31న నివేదికను సమర్పించారన్నారు. కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ,దేశ జనాభాలో సగభాగంగా ఉండి కూడ తమ హక్కులను కూడ తెలుసుకోలేని నిస్సహాయలో ఉన్న వెనుకబడిన తరగతులకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ప్రైవేటు రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని మండల్ 40 సిఫార్సులతోకూడిన నివేదికను సమర్పించారన్నారు.కార్యక్రమలో డాక్టర్ ఆలా వెంక టేశ్వరరావు, గుంటూరుజిల్లా వైకాపా అధ్యక్షుడు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీ యేసురత్నం, తెలంగాణ నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భరత్, బిసి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నిమ్మల శేషయ్య, బిసి కుల సంఘం నాయకులు కోలా అశోక్, అప్పటూరి పేరయ్య, బిసి నేతలు పాల్గొన్నారు.



బిపి మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కేసన', ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు

# గురుదక్షిణామూర్తికి విశేషాలంకారాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.గురువుకు దండాలు పెడుతూ వరాలకై మొకరిల్లారు భక్తులు.ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి



చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్ఓ శ్రీనాథ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# గడివేములలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

**గడివేముల, ఏప్రిల్13, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని గని గ్రామ సమీపంలో ఉన్న గ్రామ సరిహద్దులో ఎరమల కొండలలో వెలిసిన స్వయంభూ రంగస్వామి ఆలయ ఆవరణలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన సంఘటన గురువారంనాడు వెలుగులోకి వచ్చింది. ఆలయ చైర్మన్ నల్లల ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగస్వామి ఆలయం వైపుగా గొర్రెలు మేపడానికి వెళ్లిన వ్యక్తులకు ఆలయం వద్ద గల పెద్ద కోనేటి ఉత్తర దిశలో గల ప్రహారీగోడ పడిపోయిందన్న సమాచారం తనకు అందించారని, వెంటనే ఆలయం వద్దకు చేరుకొని పరిశీలించగా ఆలయం వద్ద ఉన్న పెద్దకోనేరు ఉత్తరభాగం ప్రహారీగోడ నందు తవ్వకాలు జరిగాయని,గత మూడు రోజులక్రితమే ఈ సంఘటన జరిగినట్లు ఉందని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు అనుమానం ఉందని వ్యక్తం చేశారు. గతంలో కూడా ఉండుట్ల రంగస్వామి ఆలయం వద్ద గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా ఆలయ ఆవరణలో గుప్త నిధుల తవ్వకాలు జరిగాయని, పురాతన ఆలయాలకు రక్షణ కరువు అయ్యిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందని, ఇటువంటి సంఘటనలు పునరావృత్తంగాకుండా అధికారులు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# చౌక్‌బాల్ క్రీడాభివృద్ధికి కృషి : 24న రాష్ట్ర జట్ల ఎంపిక

## అసోసియేషన్ చైర్మన్ చేబ్రోలు మహేష్

**చిలకలూరిపేట, (పల్నాడుజిల్లా), ఏప్రిల్13,ప్రభాతవార్త:** చౌక్‌బాల్ క్రీడకు తన వంతుగా కృషిచేస్తానని ఆంధ్రప్రదేశ్ చౌక్‌బాల్ చైర్మన్, మోడరన్ విద్యాసంస్థల అదినేత చేబ్రోలు మహేష్ అన్నారు. గురువారం చౌక్‌బాల్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్‌రావు చేతులమీదుగా తన నియామకప త్రాన్ని అందుకున్నారు. ఈనెల 24వ తేదీన గ్రీన్‌వ్యాలి హైస్కూల్ నందు జూని యర్, సబ్ జూనియర్ల విభాగపు బాలబాలికల రాష్ట్ర జట్లను ఎంపిక చేస్తామని, ఎంపికలకు వచ్చేవారు జనన ధృవీకరణ పత్రంతో పాటు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఈ భాద్యతను అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి మహేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా సెక్రటరీ ఫిలిప్‌రాజు, బాపట్ల ఇన్‌చార్జి సెక్రటరీ లక్ష్మీప్రసన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర చౌక్‌బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా నియామక పత్రాన్ని అందుకుంటున్న చేబ్రోలు మహేష్

# అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం

## - రక్తదానం చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. పలువురు అంబేద్కర్ సాధకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి మునుస్వామి ప్రారంభించారు. అనంతరం శిబిరంలో ఎమ్మెల్యే గొల్లపల్లి రక్తదానం చేశారు. రక్తదానం చేస్తున్న వారితో ఎమ్మెల్యే మాట్లాడారు. రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కాకినాడకు చెందిన శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. మొత్తంగా 103 మంది దాతలు శిబిరంలో రక్తదానం చేశారు. యానం బీజేపీ అధ్యక్షుడు కనకాల రాజు, విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు, సబ్బతి లోకేశ్వరరావు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు

# టిడిపి క్యాడర్‌లో ఉత్సాహాన్ని ఇచ్చిన నారా లోకేష్ పర్యటన

## - ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన

## -23 రోజులు, 303 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర

**అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టిన పాదయాత్రకు మంచి స్పందన లభించింది. టిడిపి క్యాడర్‌లో జోష్ నింపింది. టిడిపి ద్వితీయ, జిల్లా స్థాయి నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23 రోజుల పాటు యువగళం పాదయాత్ర కొనసాగింది. జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ ్యవహరిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, స్థానిక ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ పాదయాత్ర కొనసాగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 46వ రోజు అంటే మార్చి 18న నారా లోకేష్ పాదయాత్ర మొదలై 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 23 రోజుల పాటు 303 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. హిందూపురం, మడకశిర, కళ్యాణదుర ్గం, రాయదుర్గం, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలు మినహా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని శాసనసభ స్థానాలను టచ్ చేస్తూ లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రకు టిడిపి నాయకులు, కార్యకర్తల నుండి మంచి సపోర్ట్ లభించింది. ఇటీవల మూడు పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాలను టిడిపి మద్దతుదారులు గెలుచుకున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఇక వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని బావనతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి నేతలు సర్వశక్తులు ఒడ్డారు. రోజుకు దాదాపు 20 లక్షల రూపాయలు పాదయాత్రకు ఖర్చు చేసుకున్న టిడిపి నేతలు కూడా వున్నారు. టికెట్లు తమకే దక్కాలనే ఉద్దేశ్యంతో కొన్ని నియోజకవర్గాల్లో పోటీపడి లక్షలకు లక్షలు ఖర్చు చేసి చేయివాత పెట్టుకున్న టిడిపి నేతలు కూడా వున్నారు. ఈ నేపథ్యంలో యువగళం పాదయాత్రలో లోకేష్ దృష్టిలో పడేందుకు నియోజకవర్గాలకు చెందిన యువనాయకులు గట్టిగా ప్రయత్నించడం విశేషం. సీనియర్ టిడిపి నాయకులు కూడా లోకేష్ కనుసన్నల్లో వుండేందుకు పాదయాత్రలో కొందరు జోరుగా ప్రయత్నాలు చేయడం తరుచూ కలిసేందుకు, తరుచూ పాదయాత్రలో పాల్గొనేందుకు ప్రయత్నం చేయడం టిడిపిలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టిన పాదయాత్రతో టిడిపిలో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లు అయింది. ఇదిలా వుండగా నారా లోకేష్ పాదయాత్రలో ప్రతి వంద కిలోమీటర్లకు ఒక వరం ఇస్తూ ముందుకు సాగారు. కదిరి నియోజకవర్గం చిన్నయ్యగారిపల్లి వద్ద పాదయాత్ర 600 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆ ప్రాంతంలో టెంపుల్, టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పెనుకొండ నియోజకవర్గం గొట్టూరు వద్ద 700 కిలోమీటర్లు చేరిన సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాలకు హంద్రీనీవా నుండి తాగునీరు, సాగునీటి కోసం ఎత్తిపోతల పథకాన్ని అమలు చేస్తామని హామి ఇచ్చారు. శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మర్తాడు వద్ద 800 కిలోమీటర్లు పాదయాత్ర చేరిన సందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే చీనీ ప్రాసింగ్‌యూనిట్ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. ఇదిలా వుండగా గతంలో టిడిపి అధికారంలో వున్నప్పుడు చేసిన పథకాల వద్ద ఒకవైపు సెల్ఫీ తీసుకున్నారు. పెనుకొండ సమీపంలోని కియా ఫ్యాక్టరీ వద్ద లోకేష్ సెల్ఫీ తీసుకుని తమ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఇది తీసుకొచ్చాము మీరేమి చేశారని సవాల్ విసిరారు. ఇదేవిధంగా ధర్మవరం, తాడిప త్రి ప్రాంతాల్లో ఇసుకను అక్రమంగా తరలించి ఎమ్మెల్యేలు కోట్లు సంపాదిస్తున్నారని ఇసుక టిప్పర్ల వద్ద, ఇసుక తవ్వకాల వద్ద నారా లోకేష్ సెల్ఫీ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్ర సందర్భంగా నియోజకవర్గాల వారిగా వివిధ సామాజికవర్గాల వారిని కలుసుకుంటూ కుప్పలు తెప్పలుగా హామీలు ఇస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అమలు చేసిన పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను కొనసాగిస్తామని నారా లోకేష్ చెబుతూ రావడం గమనించతగ్గ విషయం.



# వైఎస్సార్సీ పాలనలో మాటలకి, చేతలకు పొంతన ఉండడం లేదు

## మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు

**విజయనగరం, ఏప్రిల్13 (ప్రభాత వార్త) :** వైకాపా నాయకుల మాటలకి, చేతలకి పొంతన ఉండడం లేదని మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు ఆరోపించారు. విజయనగరం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజలు పడుతున్న ఇబ్బందులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ పత్రికల్లో పెద్ద పెద్ద ప్రకటనలతో వైకాపా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రకటనల్లో కనిపించే అభివృద్ధి, సంక్షేమం పాలనలో కనిపంచడం లేదని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇస్తారనే నమ్మకం ఉందన్నారు. విభజన చట్టంలోని అంశాలను సాధించడం కోసం వైకాపా ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేయకుండా పదవులు పట్టుకుని వేలాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర హక్కులను సాధించలేనప్పుడు రాజీనామా చేసి బయటకు రావాలని సూచించారు. భోగాపురం విమానాశ్రయం అంశాన్ని గమ్మత్తుగా మార్చారన్నారు. అధికారంలోకి రాగానే 500 ఎకరాలు తగ్గించి, ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గించామని గొప్పలు చెప్పుకున్నారని, రైతులకు తక్కువ ధరలు చెల్లించి, సేకరించి మిగిల్చిన భూమితో కోట్ల రూపాయల వ్యాపారం చేయడానికి సిద్ధపడడం శోచనీయమన్నారు. మాజీ మంత్రి కళా వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వలాభం కోసం రాష్ట్రాన్ని తాకట్టుపెట్టారని ఆరోపించారు. తోటపల్లి ద్వారా నీరు ఇవ్వలేని దుస్థితిలో వైకాపా పరిపాలన ఉందన్నారు. జగన్ నమ్మదగే మనిషి కాదన్నారు. తిరుపతిలో లడ్డూ అమ్మకాలు కూడా లెక్కలు చూపకుండా సొమ్మును దోచుకుంటున్నారన్నారు.

# 17న సిఎం జగన్ నార్పలకు రాక భారీ ఏర్పాట్లలో అధికారయంత్రాంగం

**అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 17వతేదీన అనంతపురం జిల్లా నార్పలకు వస్తున్నారు. జగనన్న వసతిదీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఎం రానున్నారు. నారా లోకేష్ పాదయాత్ర జిల్లాలో ముగిసిన నేపథ్యంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనకు వస్తే ఏమి మాట్లాడతారో అన్నది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సిఎం పర్యటన అధికారికంగా ఖరారైంది. వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 17న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 8.30గంటలకు బయలుదేరి 8.50 గంటలకు సిఎం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 9 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి బయలుదేరుతారు. ఉదయం 10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో అనంతపురం జిల్లా నార్పలలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 10.20 నుండి 10.30 గంటల వరకు అక్కడే ప్రజాప్రతినిధులను కలుసుకుంటారు. ఆ తరువాత నార్పల క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసే సభకు కారులో బయలుదేరుతారు. ఉదయం 11 నుండి 12.30 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 12.45 గంటలకు నార్పలలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని కొంతసేపు ప్రజాప్రతినిధులతో మాట్లాడుతారు. మధ్యాహ్నం 1.10 గంటలకు హెలికాప్టర్‌లో నార్పల నుండి పుట్టపర్తికి వెళ్లి అక్కడినుండి ప్రత్యేక విమానంలో గన్నవరం వెళతారు. మధ్యాహ్నం 2.50 గంటలకు సిఎం తన నివాసానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి నేతృత్వంలో అధికారయంత్రాంగం సిఎం సభ విజయవంతానికి భారీ సన్నాలుచేస్తోంది. సిఎం సభ విజయవంతానికి గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు.

# పులివెందుల సిఐ రాజుపై విచారణకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశం

## - ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార నాయకులకు సహకరించినట్లు ఆరోపణలు

## - ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

కడప క్రైం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: **పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వైఎస్ఆర్ జిల్లా పులివెందుల సీఐ రాజు అధికార పార్టీ నాయకులకు** సహకరించారనే ఆరోపణలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా విచారణకు ఆదేశించారు. ఈమేరకు సీఐ రాజుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీజీపీకి, కడప కలెక్టర్‌కు ఆదేశాలు పంపారు. మార్చి 13న జరిగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పులివెందుల పోలింగ్ కేంద్రానికి వైకాపా నాయకులు వెళ్తున్నా సీఐ రాజు వారిని నిలువరించకుండా సహకరించారని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఇటీవల రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. పోలింగ్ కేంద్రంలోకి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు వెళ్లకూడదనే నిబంధన ఉన్నప్పటికీ పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వై.ఎస్.మనోహర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి వెళ్లారని ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో వారిని అడ్డుకునే ప్రయత్నం తాను చేసినా పక్కనే ఉన్న సీఐ తననే అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. వైకాపా నాయకులు ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసుకునేందుకు సీఐ రాజు సహకరించారని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రాజుపై వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారు.

# నిపుణులైన వేదపండితులకు మహామహోపాధ్యాయ అవార్డులు

**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరవేద విశ్వవిద్యాలయం ఏడవ స్నాతకోత్సవంలో ఇద్దరు గొప్ప వేదపండితులకు మహామహోపాధ్యాయ(గౌరవ డాక్టరేట్),ఇద్దరు వేదపండితులకు వాచస్పతి బిరుదును ప్రదానం చేయడానికి ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ ఆమోదించింది. రాష్ట్రగవర్నర్‌కార్యాలయం ఆదేశాల మేరకు కొత్త విద్యావిధానం సాంప్రదాయ విధానికి ఇబ్బంది కలగకుండా అనుసంధానం చేయడానికి నిర్ణయించారు. టిటిడి వేదపాఠశాలలను వేదవిశ్వవిద్యాలయంతో అనుసంధానం ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి వేదపాఠశాలలన్నిటినీ ఒకే గొడుగుక్రిందకు తీసుకురావడానికి నిర్ణయించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ సమావేశం గురువారం విశ్వవిద్యాలయం పరిపాలనభవనంలో జరిగింది. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షతన విద్యత్‌పరిషత్ మండలి సభ్యులు టిటిడి జెఇఒ సదాభార్గవి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి, టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, వేదపండితులు శలాక రఘునాధశర్మ, విష్ణుభట్ట లక్ష్మీనారాయణ ఘనపాఠి, ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్యఅవధాని, ఉమాశంకరఘనాపాఠి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్,డీన్‌లు, విభాగాధ్యక్షులు పాల్గొన్నారు. వేదవిశ్వవిద్యాలయం 7వ స్నాతకోత్సవాన్ని ఘనంగా జరిపించాలని నిర్ణయించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో కొత్తకోర్సులను ప్రవేశపెట్టాలని, ఆగమ,పౌరోహిత్య విభాగాలలో రెండు సంవత్సరాల కోర్సుగా ఆగమఅభిజ్ఞ, పౌరోహిత్య అభిజ్ఞ కోర్సులను ఇండర్మీడియెట్ స్థాయిలో ప్రవేశపెట్టాలని, అతీంద్రియ విజ్ఞానం, జ్యోతిష్య,వాస్తు, ధర్మశాస్త్ర పౌరాణిక ట్రైనింగ్ ఐకెఎస్ కొత్తకోర్సులను ప్రవేశపెట్టాలని ఆమోదించారు ఢిల్లీ అక్షరధామ్ స్వామినారాయణట్రస్ట్‌తో పరస్పర విజ్ఞాన వినిమయ చేసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకునేలా అనుమతించారు.

# కిడ్నీ వ్యాధి బాధితునికి కలెక్టర్ లక్ష రూపాయల ఆర్థిక సాయం



**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఒక యువకుని కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. బాధితుని కుటుంబ సభ్యులకు గురువారం కలెక్టరేట్‌లో ఈ మేరకు బ్యాంకు చెక్కును ఇచ్చారు. ఈబీసీ నేస్తం రెండో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12వ తేదీన మార్కాపురం వచ్చినప్పుడు బాధితుని తల్లి మార్తమ్మ ఆయనను కలిసి తన పెద్దకుమారుడు వి.శ్రీనివాసులు పరిస్థితిని వివరించారు. బీఎస్సీ నర్సింగ్ చదివి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నాడని, కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న తన కుమారునికి ఒక కిడ్నీ పాడైపోయి ఆసుపత్రిలో ఉన్నాడని ఆమె వాపోయారు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని వైద్యులు చెప్పిటన్లు ఆమె ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. భర్తను కోల్పోయిన తాను కూలీ పనులకు వెళ్లి బిడ్డలిరువురిని చదివించుకున్నానని, చేతికి ఎదిగి వచ్చిన పెద్దకుమారుడు ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడని, వైద్యం చేయించే ఆర్థిక స్థోమత తనకు లేదని ఆమె ముఖ్యమంత్రికి చెప్పారు. దీంతో బాధితుని కుటుంబానికి సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో బాధితుని తల్లి మార్తమ్మను, ఆమె చిన్న కుమారుడిని అధికారులు గురువారం కలెక్టరేట్‌కు పిలిపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మరో ఐదు లక్షల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కుమారుని వైద్యం, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించేలా చూస్తామన్నారు. వి.శ్రీనివాసులు అర్హతను బట్టి ఉద్యోగం కూడా ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు. తమ సొంత ఊరు కొనకనమిట్ల మండలం నాగిరెడ్డిపల్లి అయినప్పటికి మార్కాపురంలో కూలీ పనులు చేసుకుంటూ అద్దె ఇంట్లో ఉంటున్నట్లు మార్తమ్మ చెప్పగా, సమీపంలోని ఇడుపూరు లేఅవుట్‌లో ఒక ప్లాట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఆమె ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఆర్.శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో ఆనందం చూడటమే లక్ష్యం : కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి



**వేంపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** పేదల కళ్లల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో పాటు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రాచనేని వేణుగోపాల్‌లు పాల్గొని ప్రతి గడప వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను శ్రద్ధతో విని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడే కానీ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. వాడవాడల్లో వేడుకగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సాగింది. అలాగే మహిళలు, ప్రజలు పెద్దఎత్తున ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ ఘన స్వాగతం పలికారు. హారతి ఇచ్చి బొట్టుపెట్టి చల్లంగా ఉండాలని దీవించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో రాష్ట్రం ప్రగతికి నోచుకోలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే దాపురించిన పరిస్థితులు చూశామని, వైకాపా ప్రభుత్వం వచ్చాక అభివృద్ధితో పాటు సంక్షేమానికి సంబంధించిన ప్రతి ఒక్కటి అమలు చేసి చూపించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, తహసీల్దారు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, విద్యుత్ డీఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ సుక్రమ్‌రెడ్డి, ఏవో రాజేంద్రప్రసాద్, హెచ్‌వో రెడ్డెయ్య, ఏపీఎం బాలస్వామి, హజ్‌హౌస్ కమిటీ డైరెక్టరు మునీర్, సర్పంచులు చలపతి, మునేష్, గోపాల్, నాయకులు వి.చంద్రశేఖర్‌రెడ్డి, వి.రామకృష్ణారెడ్డి, వెంకట నారాయణరెడ్డి, కసిరెడ్డి ఆది, ఆర్‌ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, యువ నాయకుడు కావలి క్రిష్ణతేజ, కొండయ్య, దర్బార్, హుసేన్‌పీరా, అజీమ్, అంజి, శ్రావణ్, గోపి, మల్లయ్య, పుల్లయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. వేంపల్లెలోని బిడాలమిట్ట ప్రాంతానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకుడు యూత్ కొండయ్య తండ్రి వెంకటేష్ గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆయన స్వగృహానికి చేరుకుని సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

- రాయల్‌టైల్స్ ప్రారంభించిన ఎంపీ : పట్టణంలోని పులివెందుల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ టైల్స్ పార్క్‌ను మంగళవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభింఆరు. అనంతరం వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ మన్ననలు పొందాలని యజమాని సమీర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రాచనేని వేణు, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మాజీ కోఆప్షన్ సాదక్‌వలి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# సహజ వనరులను దోచుకుంటున్న అధికారపార్టీ నేతలు



- 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహణ
- తమ్మవరం వద్ద ఇసుక తరలింపునకు నిరసనగా ర్యాలీ
- గుండ్లకమ్మ పరీవాహక గ్రామాల ప్రజలు ఆందోళన చేయాలి
- ప్రజలకు అండగా వుంటా: గొట్టిపాటి

**అద్దంకి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం దోచుకో, పంచుకో, దాచుకో అనే విధానాన్నే లక్ష్యంగా పాలన సాగిస్తుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఘాటుగా విమర్శించారు. గురువారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని తమ్మవరం గ్రామములో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో గుండ్లకమ్మ నదిలో డ్రెజ్జర్ల ద్వారా ఇసుక తోడుతున్న ప్రాంతానికి గొట్టిపాటి రవికుమార్ నిరసన యాత్రను నిర్వహించారు. గుండ్లకమ్మ నదీ పరివాహక ప్రాంతంలో ఇసుకను తరలిస్తున్న ప్రాంతానికి ఎమ్మెల్యే రవికుమార్ వస్తున్న సమాచారంతో ఇసుకను తరలిస్తున్న వారు ఆ ప్రాంతంలో అందుబాటులో లేకుండా పలాయనం చిత్తగించడంతో ఇసుకను, ఇసుకాసురులు ఆక్రమంగా తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. అవగాహన లేని ముఖ్యమంత్రి పాలనలో ఈ రాష్ట్ర ప్రజలు బెంబేలు ఎత్తిపోతున్నారని అధికారం వచ్చిన నాటి నుండి నేటి వరకు వైకాపా నేతలు జేబులు నింపుకునే పనిలోనే నిమగ్నమైయి, ప్రజలకు దుస్థితిని పట్టించారని అన్నారు. జగన్ రెడ్డిని ఎందుకు నమ్మాలి, డ్రెజ్జర్లతో ఇసుకను ఆక్రమంగా తరలిస్తున్నందుకా ఎమ్మెల్యే ప్రశ్నించారు. గుండ్లకమ్మ నదీ పరివాహన ప్రాంతంలో ఇసుక తరలింపుకు పెద్ద పెద్ద డంపర్లు, ట్రక్కులతో ఇసుకను ఆక్రమంగా రవాణ చేస్తున్నారని, ఈ ప్రాంతంలో ఇసుక త్రవ్వకాలు పెద్ద ఎత్తున జరిగాయిని, ఎటు చూసినా చిన్నిపాటి లోయల్లా దర్శనం మిస్తూ ఇసుకతోడిన గోతులే ఇందుకు సాక్ష్యలని ఆయన అన్నారు. అసలు అద్దంకి ప్రాంతంలో ప్రభుత్వ పరంగా కడుతున్న ఇళ్లఎన్ని కావాల్సిన ఇసుక ఎంత, ఇప్పటికి తోడిన ఇసుక ఎత్త, అని అడిగితే సమాధానం చెప్పే నాధుడే లేడని అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయి దాదాపు 10నెలలు కావస్తున్నా వాటికి మరమ్మత్తు చేసి, పూర్తి స్థాయిలో గేట్లు అమర్చకపోవడం, గమనిస్తే జగన్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల పట్ల శ్రద్ధ ఏపాటిదో ఇట్టే అర్థమౌతుందన్నారు. ఈ పరిస్థితిని గమనిస్తే అధికార పార్టీ నేతలే ఇసుకను తరలించడం కోసం, ఒక పథకం ప్రకారం ప్రాజెక్ట్ గేట్లు దెబ్బతినేలా వ్యవహరించారా అన్న అనుమానం కలుగుతుందని గొట్టిపాటి అన్నారు. ఇసుక తరలింపు కోసం కొరిశపాడు ఎత్తిపోతల పథకం తమ్మవరం లిఫ్ట్‌కాలువలను ఇసుక మాఫియా పూడ్చి వేస్తే, కిమ్మనకుండా అధికారులు ఉండటం ఏమిటి అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ కింద లక్ష ఎకరాలకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించడమే కాకుండా వేలాది మంది మత్యకారులు జీవనం సాగిస్తుంటే గేట్ల మరమ్మత్తులు చేయించకుండా వీరందరి ప్రయోజనాన్ని ఫణంగా పెట్టి ఇసుకాసురులకు మేలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి గొట్టిపాటి ప్రశ్నించారు.

# జంటహాత్య కలకలం - స్థానికుల్లో ఆందోళన

**చౌడేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** ఉదయాన్నే ప్రశాంతంగా వున్న వాతావరణం ఒక్కసారిగా ఉలిక్కి పడింది...ఎస్టీ వర్గానికి చెందిన భార్యభర్తలిద్దరినీ హత్యచేసి ఆపై మూటచుట్టి రాళ్ళుకట్టి ఓ వ్యవసాయ బ్బావిలో పడేసిన వైనం...పొలానికి నీరు కడదామని వచ్చిన రైతు కంట బావిలో తేలుతూ కనిపించిన శవాలు...వెంటనే దావాణంలా వ్యాపించడంతో పరుగులు తీసిన జనం...ఎన్నడూ లేని విధంగా జంట హత్యలు జరగడంతో అందరిలో భయాందోళన నెలకొన్న వైనం... చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ చుక్కావారిపల్లికి సమీపంలోని ఓ మామిడితోటలో కాపురముండే పాపన్న కుమారుడు ముని(25), బీరమ్మ(20) యానాది దంపతులు కూలీ పనులతోపాటు తోటలకు కాపలాగా వుంటూ జీవిస్తున్నారు. ఈక్రమంలో ఈనెల 7న బీరమ్మ సోదరి సిద్దమ్మ కొత్తఇండ్ల వద్ద మామిడితోటకు కాపలా వుండగా అక్కడికి వారిద్దరూ వచ్చి మరుసటి రోజున సొంత గ్రామానికి చేరుకొన్నారు. మరుసటి రోజు 8నుంచి భార్యభర్తలిద్దరూ కనిపించకుండా పోయారు. మండలంలోని శెట్టిపేట పంచాయతీ ఎర్రగానిపల్లికి సమీపంలోని బుడమలకుంట వద్దగల ఓ రైతు వ్యవసాయబావిలో దారుణంగా హత్యచేసి మూటకట్టి వున్న శవాలు తేలియాడుతూ కనిపించాయి. సమాచారమందుకొన్న పుంగనూరు రూరల్ సిఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ రవికుమార్‌లు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. అప్పటికే జంటహత్య వార్త దావాణంలా వ్యాపించడంతో వ్యవసాయబావి వద్ద చుట్టుపక్కల గ్రామస్తులు గుమికూడారు. పోలీసుల ఆధ్వర్యంలో మృతదేహాలను వెలికి తీయించారు. అయితే మృతదేహాలు చితికిపోయి వుంది. మృతుడి జేబులోవున్న సెల్‌ఫోన్‌లో నుంచి సిమ్‌కార్డు ఆధారంగా వారిద్దరూ ముని,
బీరమ్మలుగా గుర్తించారు. మృతుల్లో ఒకరైన బీరమ్మ సోదరి సిద్దమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై మృతదేహాలకు అక్కడే పోస్టుమార్టం చేయించి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. కాగా ఎర్రగానిపల్లి పరిసర ప్రాంతాల్లో అడవి జంతువులకు విద్యుత్ వైర్లు అమర్చడంతో యానాది దంపతులిద్దరూ షాక్‌గురై మరణించారనీ, దాన్ని కప్పిపుచ్చుకొనేందుకు ఈ దురాగతానికి పాల్పడ్డారని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.

# ముందు ఇంట్లో ఆడపడుచులకు న్యాయం చెయ్యి జగన్ - మాజీ ఎంపి హార్షకుమార్ హితవు

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** బ్యూరో: తన ప్రసంగాల్లో ప్రతీ మాటలో అక్కా చెల్లెమ్మలు అంటూ ప్రేమ ఒలకబోస్తూ మాట్లాడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్తశుద్ధి ఉంటే న్యాయం కోసం పోరాడుతున్న తన సొంత చిన్నాన్న కూతురు, తన చెల్లెలుకి న్యాయం జరిగేలా చూడాలని మాజీ ఎంపీ జీవి హర్షకుమార్ హితవు పలికారు. అక్కా చెల్లెమ్మలకు అన్యాయం జరిగితే పది పది నిమిషాల్లో పోలీసులు వచ్చేస్తారని, రాష్ట్రంలో ఉన్న ఈ విధానాన్ని చూసి దేశంలోని అన్ని రాష్ట్రాల వారు వచ్చి పరిశీలిస్తున్నారని గొప్పలు చెప్పుకొంటున్న జగన్ ప్రభుత్వం ముందు ఈ అబద్దాలు కట్టిపెట్టి మహిళలపై రోజు రోజుకు పెరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్కా చెల్లెమ్మలు అంటూనే తమ హక్కుల కోసం నిరసన తెలిపిన ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలను కొట్టించడం తెలిసిందే అన్నారు.

# ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట

**- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్**



**యర్రగొండపాలెం, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని, మౌలాలకు, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం స్థానిక మాచర్ల రోడ్డులోని అంజుమన్ ఉర్దూఫర్ షాదీఖానాలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ విందులో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దరి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాబోయేరోజుల్లో కూడా ముస్లిం మైనార్టీలకు తమ ప్రభుత్వం చేయూత ఇస్తుందన్నారు. నియోజకవర్గంలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దారవీడు, పెద్దదోర్నాల మండలాల్లో ఖబరస్తాన్‌లకు కాంపౌండ్ వాల్స్, షాదీఖానాల నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మంత్రి సురేష్ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ నుండి అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, షాదీఖానా ఆవరణలో షెల్టర్ ఏర్పాటు చేయమని అడుగుతున్నారని, అందుకు ఎస్టిమెంట్‌లు వేయించి పంపితే నిధులు మంజూరు చేస్తానని ఆమె అన్నారు. ముందుగా రూ.35లక్షలతో నిర్మించిన షాదీఖానా, రూ 15లక్షల ఖర్చుతో నిర్మించిన ఖబరస్తాన్ కాంపౌండ్ వాల్‌లను ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లిం పెద్దలు ఎం కరిముల్లాబేగ్, హిదాయతుల్లా మహమ్మద్, ఏఎంసీ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి డి కిరణ్‌గౌడ్, జడ్పీటిసి విజయభాస్కర్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనకై ఉద్యమించాలి, దోపిడి లేని సమాజానికై పోరాడాలి

## జార్జిరెడ్డి 51వ స్మారక సెమినార్‌లో ప్రొఫెసర్ వీసి వెంకటేశ్వర్లు




**తిరుపతి (క్రీడా), ఏప్రిల్ 13, ప్రభాతవార్త** జార్జిరెడ్డి స్ఫూర్తితో దోపిడి లేని సమాజంపై పోరాడాలని ఎస్వియు ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పి. ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి స్మారక సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్‌కు రాష్ట్ర అధ్యక్షుడు భూషణం అధ్యక్షత వహించగా ముందుగా జార్జిరెడ్డి అమరవీరుల సంతాపం పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ ప్రవేశపెట్టారు అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్వియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరికృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మక్క, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిశేషు మాట్లాడుతూ 1967 సంవత్సరంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో జార్జి రెడ్డి చేరే నాటికి క్యాంపస్ అంతా ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ, బజరంగ్ దళ్ మతోన్మాద శక్తులకు అడ్డాగా మారడంతో పాటు జూనియర్, అట్టడుగు వర్గాల విద్యార్థులపై ర్యాగింగ్, విద్యార్థినీలపై లైంగిక వేధింపులు గురి చేసే వారని అన్నారు. ఈ ఆరాచక శక్తులకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి పోరాడారని అన్నారు. నేడు మోది ప్రభుత్వం దేశవ్యాప్తంగా యూనివర్సిటీలను నాశనం చేస్తుందని విద్యను ప్రైవేటీకరణ, కాషాయికరణ చేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు వైసిపి కార్యాలయాల్లా యూనివర్సిటీలను మార్చారని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం దేశ విద్య రంగానికి పెను ప్రమాదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి, రాష్ట్ర కోశాధికారి మహేంద్ర బాబు, రాష్ట్ర నాయకులు అఖండ, వినోద్, వీరేంద్ర, రమణ, ధనశేఖర్, జిల్లా నాయకులు మహేష్, రాకేష్, తేజ, అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శించారు. అదే విధంగా జార్జి మూవీ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# 23న బిసి సంఘం జాతీయ కార్యవర్గ సమావేశం

## - 8 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త బ్యూరో:** బీసీలకు ఏ రాజకీయ పార్టీ వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు కేటాయిస్తే ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం అధ్యక్షురాలు, రాష్ట్ర ఇంచార్జ్ వెలగల నూకాలమ్మ స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని కరివేపాకులా తీసిపాడేస్తున్నారని, జనాభా దామాషా ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో వాటా దక్కే వరకూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగం పనిచేస్తుందన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం విఎల్‌పురంలో ఉన్న గాండ్ల/తెలికుల సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌లో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయం, దాడులు, రావాల్సిన వాటాను దక్కించుకునేందుకు చేయాల్సిన కార్యాచరణపై ఈనెల 23వ తేదీన రాజమహేంద్రవరంలో జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. బీసీ యువజన విభాగం ముఖ్య నాయకులు లద్దిక మల్లేష్, మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్‌ల సారథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ నరవ గోపాలకృష్ణ, సహాయ సహకారాలతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, కన్వీనర్ లాకా వెంగళరావు, వై. నాగేశ్వరరావుతో పాటు 8 రాష్ట్రాల నుంచి బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు సుమారు 1500 మంది వరకు హాజరవుతారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సమావేశం రాజమహేంద్రవరంలోనే జరుగుతుందని ఆ తర్వాత శ్రీకాకుళం, విజయవాడ, తిరుపతి, కర్నూలు ప్రాంతాల్లో సదస్సులు జరుగుతాయన్నారు.


# ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందకూడదనేదే అశోక్ మనోగతం

## జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం, ఏప్రిల్13 (ప్రభాత వార్త) :** ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందకూడదనేది కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు మనోగతమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) విమర్శించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మీడియా సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు, కిమిడి కళావెంకటరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేద ప్రజల అభ్యున్నతి కోసం పలు అభివృది కార్యక్రమాలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. ప్రజలకు అవాస్తవాలు చెప్పి, అబద్దాలను నిజాలుగా చెప్పి మభ్యపెట్టాలని విపక్ష నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఈనెల 19న శ్రీకాకుళం జిల్లా భావనపాడు ప్రారంభోత్సవం జరుగుతుందని, మే 3న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ శంకుస్థాపన కార్యక్రమం జరగనుందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయంతో జిల్లా ఖ్యాతి దేశ, విదేశాల్లో మార్మోగుతుందన్నారు. 4,600 కోట్ల రూపాయల వ్యయంతో విమానాశ్రయ నిర్మాణం జరగనుందన్నారు. కేంద్ర విమానయాన శాఖామంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు భోగాపురం విమానాశ్రయం విషయంలో విఫలమయ్యారన్నారు. న్యాయస్థానంలో అనేక కేసులు పెండింగ్‌లో ఉండగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన ఎలా చేసారని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ప్రజలను మాయ చేయడానికే చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేసారని ఆరోపించారు. జి.ఎం.ఆర్.గ్రూప్‌నకు కేవలం 40 ఏళ్ల లీజుకు మాత్రమే ఇచ్చారని, విమానాశ్రయ భూమిపై జిఎంఆర్‌కు ఎలాంటి హక్కు ఉండదన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి తోటపల్లి పనులను పూర్తి చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. 1998 డిఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా వైఎస్ జగన్‌దేనన్నారు. అమరావతి భూములను రైతుల దగ్గర నుంచి తీసుకుని ఎందుకు వ్యాపార సంస్థలకు అమ్మారని చిన్న శ్రీను ప్రశ్నించారు. చంద్రబాబు స్వప్రయోజనాల కోసమే అశోక్ గజపతిరాజు కేంద్ర మంత్రి పదవికి నాడు రాజీనామా చేసారని ఆరోపించారు.
అశోక్ బంగ్లా నుంచే అప్పట్లో ఎన్టీఆర్ వెన్నుపోటుకు కార్యాచరణ రూపొందిందని చిన్న శ్రీను ఆరోపించడం జరిగింది. భోగాపురం విమానాశ్రయానికి 2,200 ఎకరాలతో నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకుని 2022లో అన్ని అనుమతులు తీసుకొచ్చామన్నారు. సుమారు 400 మంది రైతులకు 78 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పునరావాస మౌలిక వసతులను కల్పించామన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పలాస పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు (పులి రాజు), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకలు చనుముల రమణ పాల్గొన్నారు.

# ఎయూ ప్రగతి, వర్సిటీలో అమలుచేస్తున్న అభివృద్ధి పట్ల గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ హార్షం

**విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతి, వర్సిటీలో అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సంతోషం వ్యక్తం చేశారు. గురువారం రాజ్‌భవన్‌లో ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతి, నూతన విద్యావిధానం అమలుపై నిర్వహించిన సమావేశంలో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు పాల్గొని ఏయూలో జరుగుతున్న అభివృద్ధిని వివరించగా గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతనంగా నెలకొల్పిన ఇంక్యుబేషన్ కేంద్రాలు పరిశ్రమల సహకారంతో ఏర్పాటైన అడ్వాన్స్డ్ రీసెర్చ్ ల్యాబ్, ప్లెస్మెంట్స్‌లో గణనీయమైన అభివృద్ధి ఇంటిగ్రేటెడ్ బిబిఏ ఎంబీఏ కోర్సు నిర్వహణ ఫుడ్ సైన్స్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ వంటి నూతన కోర్సులను ప్రారంభించడం పట్ల గవర్నర్ సంతోషం వ్యక్తం చేశారు. గవర్నర్ ఏయూకు రావాలని వీసీ ప్రసాదరెడ్డి ఆహ్వానించగా గవర్నర్ త్వరలో ఏయూకు రావడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె హేమచంద్రరెడ్డి ఉన్నత విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జె శ్యామలరావు పాల్గొన్నారు.




# శాకుంతలచిత్రంకు ప్రేక్షకుల ఆదరణ

**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం గొప్పసంస్కృతికి నిలయమని, వ్యాసభగవానుడు రచించిన మహాభారతం ఆదిపర్వంలోని శకుంతల,దుష్యంతుని ప్రేమకథ ఆధారంగా నిర్మించిన "శాకుంతల"చిత్రం శుక్రవారం(నేడు)విడుదలవుతుందని చిత్ర నిర్మాత,దర్శకుడు, నటుడు గుణశేఖర్, దేవమోహన్, నీలిమ తెలిపారు.
ఎంతో అద్భుతంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకదేవుళ్ళ ఆదరణ పొందుతుందని, మంచి కథాచిత్రంగా నిర్మించడం జరిగిందన్నారు. చిత్రం విడుదల సందర్భంగా దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చి స్వామివారి ఆశీస్సులందు కున్నామన్నారు.

# అలిపిరిమెట్ల దారి భక్తులకు - భూదేవికాంప్లెక్స్‌లో ఇక దివ్యదర్శనం టోకెన్లు జారీ

## - శ్రీవారిమెట్టు భక్తులకు యధాతధం టోకెన్లు



**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు ఇచ్చే దివ్యదర్శనమ్ టోకెన్లను జారీలో కొంత మార్పుచేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. అలిపిరి మెట్లమార్గంలో నడచివచ్చే భక్తులకు గాలిగోపురం వద్ద టోకెన్లు జారీ చేస్తున్నారు. ఇక్కడకు టిటిడి సిబ్బంది చేరుకోవడం, టోకెన్ల జారీకి కొంత సమస్య ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో భక్తులకు సౌలభ్యంగా ఈ కౌంటర్లను అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌కు మార్పుచేశారు. శుక్రవారం ఉదయం నుంచి దివ్యదర్శనమ్ టోకెన్ల జారీని భూదేవికాంప్లెక్స్‌లోనే నకడదారిభక్తులు అందుకోవాల్సి ఉంటుంది. టోకెన్లను అందుకున్న భక్తులు మెట్లమార్గంలో గాలిగోపురం వద్ద 2,083వ మెట్టు వద్ద తప్పనిసరిగా స్కాన్ చేయించుకోవాలి. ఇక్కడ జారీచేస్తున్న సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్ల జారీని విష్ణునివాసమ్‌కు మార్పుచేశారు. భక్తులు ఈ మార్పును గమనించాలని టిటిడి కోరింది. ఇక శ్రీవారి మెట్టుమార్గంలో జారీచేస్తున్న 5వేల దివ్యదర్శనమ్ టోకెన్లు యధాతధంగా 1,240వ మెట్టు వద్ద జారీచేస్తారు. కాగా తిరుపతిలో శ్రీనివాసం, రైల్వేస్టేషన్ ఎదురుగా విష్ణునివాసం, టిటిడి సత్రాలలో సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు.

# వేదపరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 13 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు,పథకాలకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తూనే ఉన్నారు. గురువారం ఉదయం అనంతపురంకు చెందిన పి.శ్రీధర్ దంపతులు టిటిడి వేదపరిరక్షణ ట్రస్ట్‌కు 10,11,116 రూపాయలు
విరాళం డిడిలను అందించారు. టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డికి దాతలు అందజేశారు.

# జపాన్‌లో మన స్టార్ హీరోల హవా!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్.. వీరిద్దరూ ఇపుడు మళ్లీ సాలిడ్ లైనప్‌తో బిజీగా ఉన్నారు.. వీరిద్దరికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సినపనిలేదు.. ముఖ్యంగా జపాన్‌లో ఇండియా నుంచి భారీ ఫాలోయింగ్ ఉన్న హీరోలుగా అక్కడిప్రేక్షకుల ప్రేమను అందుకున్నారు.. తాజాగా జపాన్‌కుచెందిన ఓ ప్రముఖ మూవీ ప్లస్ సంస్థ అక్కడి ప్రేక్షకుల పల్స్‌ను



ఇండియన్ సినిమా హీరోస్ విషయంలో పోల్‌రూపంలో కండక్ట్ చేసింది.. ఇందులో గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌ను వారు తమ నెంబర్ 1 హీరోగా ఎంచుకున్నారు. రెండో స్థానంలోప్రభాస్ నిలిచారు.. దీంతో మన టాలీవుడ్ స్టార్లు జపాన్ ఆడియెన్స్‌లో అమితమైన ప్రేమతో టాప్2 స్థానాల్లో నలిచారు. ఈ విషయాన్ని అభిమానులు సోషల్‌మీడియాలో తెగవైరల్ చేస్తున్నారు.

## 'లియో' యూనివర్స్‌లో 'లోకనాయకుడు'



సౌత్ మూవీలో భారీ అంచనాలు ఉన్న సాలిడ ప్రాజెక్టుల్లో తమిళ క్రేజీ ప్రాజెక్టు 'లియో' ఒకటి.. ఇళయదళపతి , దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రెండోసినిమా అనే దానికంటే లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమైన సినిమా అని చెప్పవచ్చు... దీంతో చాలా మంది ఈసినిమాలో ఏయేస్టార్లు కన్పిస్తారు? అనేది చాలా క్రేజీగా మారింది.. లేటెస్ట్‌గా కమల్‌హాసన్ కన్పించనున్నట్టు స్ట్రాంగ్ హింట్ ఇపుడు బయటకు వచ్చి వైరల్ అవుతోంది.. తాజాగా లియో ఆర్ట్ డైరెక్టర్ సతీష్ కుమార్ పోస్ట్‌చేసిన ఇన్‌స్టాపోస్ట్‌లో ఇది కన్ఫర్మ్ అయ్యిందని చెప్పాల్సిందే.. అయితే ఎక్కడ కమల్ ఫొటోను గానీ పేరుని కానీ మెన్షన్ చేయలేదు. కానీ ఒక గద్ద ఫొటోపెటిట ఈగల్ ఈజ్ కమింగ్ అంటూ పోస్ట్‌చేశారాయన.. అంటే లాస్ట్ టైం విక్రమ్‌లో కమల్ థీమ్ సాంగ్ గుర్తొస్తే ఇది ఎవరి కోసమో అని అర్థమవుతోంది.. మొత్తానికి ఇపుడు ఈ షూట్‌లో కమల్ కూడ జాయిన్ కానున్నారని కన్ఫర్మ్ అయ్యిది..

## మోహన్‌లాల్ కొత్త ప్రాజెక్టు అనౌన్స్

మాలీవుడ్ స్టార్ హీరో మోహన్‌లాల్ తన కొత్త ప్రాజెక్టును ప్రకటించారు. ఈయన తన తదుపరి చిత్రానికి వృషభ అనే టైటిల్ పెట్టారు. ఇది పాన్‌ఇండియా మూవీగా రాబోతోంది.. వృషభ ప్రధానంగా మాలయాళం, తెలుగు ద్విభాషా చిత్రంగా చిత్రీకరించనున్నారు.. తర్వాత హిందీ, తమిళ, కన్నడ భాషల్లో డబ్ చేయనున్నారని తెలిసింది. కాగా గురువారం ఉదయం విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో మోహన్‌లాల్ మాట్లాడారు.. వృషభ తనకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అని, తనకు మరియు యూనిట్‌కు అందరి ఆశీస్సులు కావాలని కోరారు. వృషభలో ఎమోషన్స్, వీఎఫ్‌ఎక్స్



ఎక్కువుగా ఉంటుందని, లవ్ వర్సెస్ రివెంజ్ అనేరెండుభావోద్వేగాల మధ్య జరిగే సంఘర్షణ చుట్టూ ఈసినిమా ఉంటుందన్నారు. ఈచిత్రంలో మోహన్‌లాల్ తండ్రి పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం తండ్రీ కొడుకుల మధ్య నడిచే కథగా తెలుస్తోంది.. జూలై 9 నుంచి రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభం కానుంది.. ఈచిత్రానికి నందకిశోర్ దర్శకత్వం వహిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## 'యమ డ్రామా' నుంచి మొదటి పాట



సోషియో ఫాంటసీ థ్రిల్లర్ సినిమాలు ట్రెండ్‌తో నిమిత్తం లేకుండా ఎప్పుడొచ్చినా ప్రేక్షకుల ఆదరణ చూరగొన్నాయి.. అలాగే యముడిని సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ చేసుకుని రూపొందిన చిత్రాలు సైతం ఎంతగానో అలరించాయి.. ఇపుడు ఆ కోవలో యమ డ్రామా చిత్రాన్ని మలచటం విజయానికి సంకేతమని తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర ప్రసాద్ , డిఎస్ రావు అన్నారు.. ఫిల్మీ



మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య, సుదర్శన్‌రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ , నేహాదేశ్ పాండే, హమీద హీరోయిన్లుగా నటించారు.. టి. హర్షచౌదరి దర్శకత్వంలో తోటకూర శివరామ కృష్ణారావు నిర్మించారు. ఈసినిమా విడుదలకు సిద్ధమవుతోంది.. ఈచిత్రంలోని నిను చూసినాకనే.. అనే మొదటి పాటకు కరుణాకర్ సాహిత్యం అందించారు.. సునీల్ కశ్యప్ బాణీలు సమకూర్చారు. కాగా ఈ వీడియో సాంగ్ పాటను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడుటి. హర్ష చౌదరి మాట్లాడుతూ, సీనియర్ నటుడు సాయి కుమార్ మొదటిసారి ఈసినిమాలో యముడి పాత్రలోనటించటం ఓ పెద్ద హైలెట్ అన్నారు. మంచి వినోదం, భావోద్వేగాలను రంగరించి, ఆద్యంతం ఆకట్టుకునేలా ఈచిత్రం ఉంటుం దన్నారు. యూత్‌కు మంచి సందేశం కూడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత టి.శివరామకృష్ణారావు తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటోషూట్: రాయ్‌లక్ష్మి

## రోడ్డుపై గుంత పూడ్చిన హాలీవుడ్ సూపర్‌స్టార్

హాలీవుడ్ సూపర్‌స్టార్ మరోసారి 'వార్త'ల్లోకి ఎక్కారు.. వెండితెరపైనే కాకుండా నిజజీవితంలో కూడ ఎన్నోసార్లురియల్ స్టార్ అన్పించుకున్న ఆయన మరోసారి రోడ్డుపై చేసిన ఒకపనితో అందరి మన్ననలు అందుకున్నారు..దీంతో నిజంగా మీరుగ్రేట్ సార్..అంటూ చాలా అభినందలు,



ప్రశంసలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో ఆయనకు జేజేలు పలుకుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. కాలిఫోర్నియా మాజీ గవర్నర్ అయిన అర్నాల్డ్ ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో ఒక రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చే పనిచేస్తూ వీడియో తీసి ఆ వీడియోను సోషల్‌మీడియాలో షేర్ చేశారు.. స్టైలిష్ జాకెట్, ఖరీదైన బూట్లు ధరించి సన్‌గ్లాసెస్ పెట్టుకుని రోడ్డుపై కార్మికులతో ఆర్నాల్డ్ తారును గుంతలో సరిచేస్తూ ఉన్న వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.. మూడు వారాలుగా ఈ గుంతను పూడ్చివేస్తారని వేచి చూశాను. అధికారులు ఏ ఒక్కరూ కూడ ఈ గుంత గురించి పట్టించుకోలేదు.. రోడ్డుపై వెళ్తున్న వారికి ఇబ్బందిగా మారడటంతో పాటు సైకిల్స్‌పై వెళ్తున్న వారికి ప్రమాదకరంగా మారి సైకిళ్లను ధ్వంసం చేస్తున్న ఈ పెద్ద గుంతను తానే స్వయంగా పూడ్చి, ఈ సమస్యను పరిష్కరించానని అనుకున్నాను. అంటూ ఆర్నాల్డ్ పేర్కొన్నారు. ఈ వీడియో నిముషాల్లో వైరల్ అయ్యింది.. మిలియన్ల కొద్దీ ఫాలోవర్స్ ఉన్న ఆర్నాల్డ్ షేర్ చేసిన ఈ వీడియోను లక్షల మంది చూసి ఆయన చర్యకు అభినందనలు తెలుపుతున్నారు. ఆర్నాల్డ్ చేసిన పినపై స్థానిక సంబంధిత అధికారులు స్పందిస్తూ ప్రస్తుతం అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని, ఆ గుంత వంతు వచ్చేటప్పటికి కొద్దిరోజులు పడుతుందని, ఆ లోపు ఆర్నాల్డ్ ఆ గుంతను పూడ్చారని పేర్కొన్నారు.

## రియల్ లైఫ్‌లో హీరోగా ఉండాలనేది నా కోరిక

**యాక్టర్, కొరియోగ్రాఫర్ ఫిల్మ్ మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలోరూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ రుద్రుడు. తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. లారెన్స్ సరసన ప్రియాభవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. పిక్సెల్ స్టూడియోస్ ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈసినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.ఈనెల 14న విడుదల కానుంది.. రాఘవలారెన్స్ మీడియాతో మాట్లాడారు.**

**దర్శకుడు కతిరేశన్ 'రుద్రుడు' కథ చెప్పినపుడు మిమ్మల్ని ఆకర్షించిన అంశాలేంటి?**

మీ అందరికీ తెలుసు.. నాకు అమ్మ అంటే చాలా ఇష్టం. రుద్రుడు మదర్ సెంటిమెంట్ ఫిల్మ్. అలాగే నేను ప్రతి సినిమాలో ఏదోఒక మంచి సందేశం చెబుతాను.. రుద్రుడులో అమ్మా నాన్నల గురించి ఓమంచి సందేశంఉంది.. అలాగే నాకు కావాల్సిన యాక్షన్, కామెడీ, ఫన్, రొమాన్స్ అన్నీ కుదిరాయి.. మాస్, క్లాస్ ఫ్యామిలీస్ ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే కంటెంట్ బేస్డ్ సినిమా.అమ్మని ఇష్టపడే వాళ్లంతా రుద్రుడుని ఇష్టపడతారు.



**ఈచిత్రం మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇందులో ఒక కామన్ మ్యాన్‌గా కనిపిస్తా.. జీవితంలో ఒక సమస్య తలెత్తుతుంది.. ఇది సహజంగా జరుగుతుందని భావిస్తున్న సమయంలో కాదు ఎవరో కావాలని చేస్తున్నారని తెలుస్తుంది... అలాంటి సందర్భంలో ఆ సామాన్యుడు ఎదురుతిరిగితే ఎలా ఉంటుందనేది నా పాత్ర.. సామాన్యంగా నేను చేసే పాత్రల్లో మాస్ ఉంటుంది.. ఇందులో మాత్రం ఐటి ఉద్యోగం చేసే ఒక కామన్ మిడిల్‌క్లాస్ కుర్రాడిగా కన్పిస్తాను..

**ముని,కాంచన చిత్రాలు ప్రేక్షకులకు గొప్ప థ్రిల్‌ని ఇచ్చాయి.. ఈచిత్రం ఎలాంటి అనుభూతి ఇస్తుంది?**

కాంచనలో ఉన్న థ్రిల్ రుద్రుడులో కూడ ఉంటుంది.. అయితే అది వేరే విధంగా ఉంటుంది.. కాంచనలో ఉన్న ఎంటర్‌టైన్‌మెంట్ , మాస్ ఎపిసోడ్స్ ఇందులో ఉంటాయి. అలాగే యాక్షన్‌కు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. మాస్ అంటే ఎమోషన్, ఎమోషన్ ఉంటేనే మాస్ వస్తుంది.. రుద్రుడులో ఎమోషన్‌ని బాగా నమ్ముతున్నాను. ఇది వందశాతం రీచ్ అవుతుంది.

**మీది, ఠాగూర్ మధుది హిట్ కాంబినేషన్. ఇపుడు మళ్లీ ఈచిత్రంతోరావటం ఎలా అన్పిస్తోంది?**

మధుగారు నాకు లక్కీ ప్రొడ్యూసర్.. ఆయనతో వర్క్‌చేయటం చాలా సంతోషం.. నా మీద ఆయనకు చాలా నమ్మకం. ఆ నమ్మకాన్ని రుద్రుడు మరోసారి నిలబెడుతుంది.. ఆయన మళ్లీ నా లక్కీ ప్రొడ్యూసర్ అని ప్రూవ్‌అవుతుంది.

**ఇందులో ప్రియాభవానీశంకర్ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో హీరోయిన్ పాత్ర కూడ చాలా సెంటిమెంట్‌తోఉంటుంది. ప్రియాభవానీ శంకర్ చేసే సినిమాలు దాదాపు హోమ్లీగా ఉంటాయి. ఈ కథకు, పాత్రకు తను సరైన ఎంపిక.. ఈసినిమాకు ఆమె చాలా ప్లస్

**ఒకవైపు సినిమాలు, మరోవైపు సేవా కార్యక్రమాలు..ఎలా బ్యాలెన్స్ చేసుకుంటారు?**

సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఒకరు మన తలుపు కొడుతున్నారంటే కచ్చితంగా మనఅవసరం ఉంటుంది. దీన్ని బ్యాలెన్స్ చేసుకోవటం మొదట్లో కష్టంగా ఉండేది. తర్వాత అలవాటైపోయింది.. షూటింగ్‌లో ఉన్నప్పటికీ పిల్లలు హాస్పిటల్‌లోకి వెళ్లి ఆపరేషన్ సక్సెస్ అయి తిరిగి వచ్చే వరకూ నేను టెన్షన్‌లోనే ఉంటాను. పిల్లలకి దాదాపు 150 ఆపరేషన్ల వరకూ చేయించి ఉంటాను.. ఇపుడు అందరూ ఆరోగ్యంగా హాయిగా ఉన్నారు..ఆపరేషన్ థియేటర్ నుంచి బయటికి వచ్చినతర్వాత పిల్లల తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసినపుడు చాలా సంతోషంగా ఉంటుంది.. సినిమాల్లో హీరోగా ఉండటం కంటే రియల్ లైఫ్‌లో హీరోగా ఉండాలనేది నా కోరిక.. అది దేవుడు నాకిచ్చిన వరం.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

చంద్రముఖి2, జిగర్తండా 2 చేస్తున్నాను.. అలాగే లోకేష్ కనకరాజ్ కథస్క్రీన్‌ప్లేతో ఆయన కో డైరెక్టర్ దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. ఈచిత్రానికి లోకేష్ కనకరాజ్ నిర్మాత.

## విదేశీ టూర్లలో మెగా కపుల్!

మెగా కపుల్ రామ్‌చరణ్, ఉపాసన చూడముచ్చటైన జంట అనే విషయం తెలిసిందే.. ప్రస్తుతం ఉపాసన తల్లి కాబోతున్నా కూడ దేశ,విదేశాలు చుట్టేస్తూ భర్త రామ్‌చరణ్‌తో క్వాలిటీ టైమ్‌ను స్పెండ్ చేస్తున్నారు.. సాధారణంగా కొందరు ఆడవాళ్లు గర్భందాల్చిన సమయంలో బరువు పెరగటంతోపాటు ఇంట్లో ఉండి కనీసం బయటకు వెళ్లకుండా ఉంటారు.. తాజాగా ఉపాసన విదేశీ పరయటనలో ఉన్న విషయం తెలిసిందే.. ఇద్దరి కోసం తినకుండా ఎంత వరకు తినాలో



అంత వరకే తినటం వల్ల తాను బరువు పెరగటం లేదని ఆమె పేర్కొన్నారు. బిడ్డకు కావాల్సిన ఆహారం ఇస్తూ తాను మాత్రం మితంగా తీసుకుంటూ ఉన్నాను అంటూ చెప్పుకొచ్చారామె. అంతేకాదు ఈసందర ంగా చరణ్‌తో ప్రేమ విషయం గురించి మాట్లాడుతూ, తమది చాలా ఏళ్లక్రితం నాటి పరిచయం అన్నట్లుగా పేర్కొన్నారు.. ఇక చరణ్ తనకు మొదటిసారి గోల్డ్ ఇయర్ రింగ్స్‌ను బహు మతిగా ఇచ్చాడని మురిసిపోయారామె.. రామ్‌చరణ్‌తో ప్రస్తుం విదేశాల్లో పర్యటించటం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.



న్యూ మూవీలుక్: 'శాకుంతలం'లో సమంత

## విజయేంద్రప్రసాద్‌చే 'నాతో నేను' ఫస్ట్‌లుక్

సాయికుమార్. శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో నటించిన చిత్రం నాతోనేను.. శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలోప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ ఇటీవల జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ







టైటిల్ బాగుందన్నారు. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా అన్పిస్తోందన్నారు. కొత్త నిర్మాతలు చేస్తున్న ఈ ప్రయత్నం చక్కని విజయం సాధించాలని అన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ, మంచి కథతో శాంతికుమార్ ఈచిత్రాన్ని చేస్తున్నారని అన్నారు. ఇందులో తాను భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. మంచి కథకు మంచి మనిషి అయిన విజయేంద్రప్రసాద్‌గారు వచ్చి ఆశీర్వదించటం సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు శాంతి కుమార్ మాట్లాడుతూ, ఓ మంచి కథ రాసి మొదట నిర్మాతలను వెతుక్కునాన్ననని, నా కథ నచ్చి వెంటనే అంగీకరించారని అన్నారు.. నా తొలి ప్రయతా న్నికి సాయికుమార్‌గారు అండగా ఉన్నారని అన్నారు. చక్కని సలహా సూచనలు అందిస్తున్నారని అన్నారు. మంచి కథ రాశాను.. దాన్ని చక్కగా తెరపై చూపిస్తానని , ఆదిశగా కృషి చేస్తానని చెబుతున్నాని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత మాట్లాడుతూ, దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమా చేస్తున్నామని తెలిపారు. ప్రేక్షకులకు మంచి సినిమా చూపించబోతున్నామని అన్నారు.

## 'లవ్ యూ రామ్' నుంచి పాట విడుదల

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో ఆకట్టుకునన దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్నచిత్రం 'లవ్ యూ రామ్'.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరధ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు.. ఇప్పటికే



విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, వీడియోతో పాటు 'ఉండాలని ఉంది నీతో' పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి తు మేరా ..పాటను విడుదల చేశారు. కె.వేద ఈ పాటను బ్యూటిఫుల్ మెలొడీగా కంపోజ్ చేశారు. లిప్సిక అందంగా ఆలపించారు. సరస్వతి కార్తీక సాహిత్యం అందించారు.. హీరోయిన్ మనసులోని ఫీలింగ్స్‌ను లవ్లీగా ప్రజెంట్ చేసింది. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్‌ల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది.. సుధాకర్ బొర్రా, డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# వేడిని తగ్గించే పండ్లు ...

కాలంతో పాటూ మనమూ మారాలి. తినే ఆహారపుటలవాట్లనూ మార్చుకోవాలి. ఈ వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకూడదన్నా.. ఆరోగ్యంగా ఉండాలన్నా తప్పక ఈ పండ్లను తీసుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు. అవేంటి? వాటితో ప్రయోజనాలేమున్నాయో తెలుసుకుందామా !

**మామిడి :** పండ్లరాజుగా పిలిచే మామిడి



పండుని మెచ్చని వారెవరు? 82 శాతం నీటిని కలిగిన ఈ పండ్లు ఆకలిని పుట్టిస్తాయి. జీర్ణ ప్రక్రియను సాఫీగా జరిగేలా చేస్తాయి. ఇందులోని విటమిన్ ఎసిలు కంటిచూపుని మెరుగుపరుస్తాయి. ఈ పండుని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంటాయి.

**నారింజ:** ఈ పండులోని పోషకాలు గుండె పనితీరుని సరిచేస్తాయి. శరీరంలో ఎల్‌డిఎల్



కొలెస్ట్రాల్ స్థాయులనుతగ్గిస్తాయి. నారింజలో ఉండే 85 శాతం నీరు.. నిస్సత్తువ రాకుండా చూస్తుంది.

**కర్బూజ :** మెగ్నీషియం, పొటాషియంలు మెండుగా ఉండే ఈ పండుని తినడం వల్ల



రక్తపోటు, మధుమేహం అదుపులో ఉంటాయి. వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ పండుకి ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాల వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగానూ ఉంటుంది.

**పుచ్చకాయ :** తొంభైశాతం నీటితో నిండి ఉండే



పుచ్చకాయని ఈ కాలంలో తప్పక తినాలి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కలిగి ఉన్న ఈ పండు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా శరీరంలో నీటి నిల్వలు తగ్గకుండా చూస్తుంది చెమట కారణంగా కోల్పోయిన విటమిన్లూ, ఖనిజాలను భర్తీ చేస్తుంది.

**దోసకాయ :** రకమేదైనా ఈ పండునిని పచ్చిగా తీసుకున్నా. సలాడ్లలో కలుపుకొన్నా, కూర వండుకున్నా కూడా మంచిదే పొటాషియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా దొరుకుతాయి. ఎండబారిన పడకుండా కాపాడతాయి.

**తాటి ముంజెలు :** కార్బోహైడ్రేట్లు, ఫైటో న్యూట్రియంట్లు, క్యాల్షియం వంటివాటితో నిండిన ముంజెల్లో కెలోరీలు తక్కువ. నీటి శాతం ఎక్కువ.



ఈ కాలంలో జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు వీటిని తింటే ఫలితం ఉంటుంది. ❑

# సమయం ఎవరికోసం ఆగదు అంటూ..

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ఆలోచనలు కూడా మారుతున్నాయి చదువు పూర్తి కాగానే ఏదో ఒక ఉద్యోగం చేయాలనే ఆలోచన నుంచి ఇప్పుడు చాలామంది బయటకు వస్తున్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో సమాజం నుంచి వచ్చే విమర్శలను కూడా పక్కనపెడుతున్నారు. ఈ జాబితాలో ఢిల్లీకి చెందిన 21 ఏళ్ల తాప్సీ ఉపాధ్యాయ్ ముందు వరుసలో ఉంటుంది. బిటెక్ చదివినా తనదైనా శైలిలో పానీపూరీ వ్యాపారం చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. 'బిటెక్ పానీపూరీవాలీ' పేరిట బుల్లెట్ బండికి పానీపూరీ డబ్బాను తగిలించుకుని వీధుల్లో తిరుగుతూ పానీపూరీలు విక్రయిస్తున్న తాప్సీ విశేషాలేంటో తెలుసుకుందాం.. !

ఢిల్లీకి చెందిన తాప్సీ ఉపాధ్యాయ్ బిటెక్ చదివింది. అయితే చదువు పూర్తైన తర్వాత చాలామందిలా తను ఉద్యోగం చేయాలనుకోలేదు. దానికి భిన్నంగా 'స్ట్రీట్‌ఫుడ్' వ్యాపారం చేయాలనుకుంది. ఆలోచనైతే వచ్చింది కానీ, ఏ ఫుడ్‌తో వ్యాపారం చేయాలో తనకు అర్థం కాలేదు. తన మనసులో మాత్రం ఎంచుకునే ఫుడ్ అందరికీ నచ్చేలా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉండాలని భావించింది. అలా పానీపూరీని ఎంచుకుంది. అయితే ఇంత చదివి ఎవరైనా పానీపూరీలు అమ్ముతారా? అనే విమర్శలను కూడా ఎదుర్కొంది. కానీ జీవితంలో చేయాలనుకున్న పనిని వెంటనే చేసేయాలి. ఎందుకంటే సమయం ఎవరికోసం ఆగదు' అన్న విషయాన్ని బలంగా నమ్మే తాప్సీ తన ఆలోచనను ముందుకు తీసుకెళ్లడమే సరైన నిర్ణయం అనుకుంది. అలా 'సర్వింగ్ హెల్త్' అనే ట్యాగ్‌లైన్‌తో 'బిటెక్ పానీపూరీవాలీ'ని ప్రారంభించింది.

**వారి సహకారంతో...** పానీపూరీ వ్యాపారం ప్రారంభించే ముందు తాప్సీ తన ఆలోచనను స్నేహితులతో పంచుకుంది. కుటుంబ సభ్యుల నుంచి వ్యతిరేకత వచ్చినా స్నేహితులు మాత్రం తన ఆలోచనకు మద్దతు తెలపడంతో ముందుకు వెళ్లాలనుకుంది. ఈ క్రమంలో చాలామందికి పానీపూరీలు ఇష్టమున్నా ఆరోగ్యానికి మంచిది కాదన్న అభిప్రాయంతో వెనకడుగు వేస్తున్నారని గమనించింది. అందుకే వీటిని ఆరోగ్యంగా ఎలా చేయచ్చనే అంశంపై దాదాపు ఏడు నెలల పాటు పరిశోధన చేసింది. ఈ క్రమంలో పలు వైఫల్యాలను కూడా చవిచూసింది. కానీ చివరకు తను అనుకున్న విధంగా పానీపూరీలను ఆరోగ్యకరమైన రీతిలో తయారు చేసింది.

**ఈ పానీపూరీ ప్రత్యేకతలివే...** సాధారణంగా స్ట్రీట్‌ఫుడ్ అనగానే పరిశుభ్రత పాటించరు' అన్న అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. తాప్సీ ఈ విషయంలో చాలా జాగ్రత్తలు పాటిస్తుంది. ముఖ్యంగా ఈ పదార్థాలను తయారు చేయడం దగ్గర్నుంచి వినియోగదారులకు చేర్చడం వరకు.. మొత్తం ప్రక్రియలో చేతులకు తప్పకుండా గ్లోవ్స్ ధరిస్తుంది. సాధారణంగా పానీపూరీలు చేసే క్రమంలో ఆయిల్ ఉపయోగించడంతో పాటు డీప్ ఫ్రై చేస్తుంటారు. ఈ పద్ధతి వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. దీనికి బదులుగా తాప్సీ పూరీలు చేయడానికి ఆయిల్ ఉపయోగించకుండా ఎయిర్ ఫ్రై పద్ధతిని పాటిస్తుంది. అలాగే ఆరోగ్యానికి హాని చేసే మైదా పిండిని అస్సలు ఉపయోగించదు. ఇక సాధారణ ఉప్పుకు బదులుగా ఆరోగ్యానికి మేలు చేసే హిమాలయన్ పింక్ రాక్ సాల్ట్‌ను ఉపయోగిస్తుంటుంది. ఇందుకు ఉపయోగించే నీళ్ల తయారీ విధానంలో కూడా తాప్సీ పలు జాగ్రత్తలు తీసుకుంటుంది. స్టోర్స్‌లో లభించే పొడర్లు కాకుండా సహజసిద్ధంగా తయారుచేసే హెర్బ్స్‌ని ఉపయోగిస్తుంది. మేము పోషకాలు కలిగిన ఆరోగ్యకరమైన స్ట్రీట్ ఫుడ్‌ని అందిస్తున్నాం. ఈ ఆహారంలో క్యాలరీలు, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండడంతో పాటు విటమిన్లు, మినరల్స్, ఫైబర్ అధికంగా ఉంటాయి. అలాగే ఇందులోని పోషకాలకు సంబంధించిన వివరాలను వినియోగదారులకు అందిస్తున్నాం. డైట్ పాటించే వారికి కూడా ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తున్నాం' అని తాప్సీ చెప్పుకొచ్చింది.



**ఆఫర్లతో ఆకట్టుకుంటూ...** తాప్సీ బుల్లెట్ బండికి పానీపూరీ డబ్బాను తగిలించుకుని నగర వీధుల్లో తిరుగుతూ



పానీపూరీలు విక్రయిస్తుంటుంది. సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుగ్గా ఉంటుంది. వీటి ద్వారా పండగలు, ప్రత్యేక సందర్భాల్లో వివిధ ఆఫర్లు ప్రకటించడంతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలను తన అభిమానులతో పంచుకుంటోంది. తాప్సీ ఆరు పూరీలను 30 రూపాయలకు విక్రయిస్తోంది. అంతేకాదు. ప్రత్యేకించి బిటెక్ స్టూడెంట్స్ కోసం ఒక ఆఫర్ కూడా ప్రకటించింది. ఎవరైనా బిటెక్ విద్యార్థి తన ఐడి కార్డ్ చూపిస్తే 99 రూపాయలకే అపరిమిత పానీపూరీలను అందిస్తోంది. తాప్సీ ఒక వెబ్‌సైట్‌ను కూడా నడుపుతోంది. దీనిద్వారా ఫ్రాంచైజీలను ఆహ్వానిస్తూ తన వ్యాపారాన్ని మరింత విస్తరించే ప్రయత్నం చేస్తోంది. అలాగే ప్రత్యేకించి మరెంతోమంది అమ్మాయిలను సాధికారత దిశగా నడిపించాలనుకుంటోంది. ఈ క్రమంలో కేవలం పానీపూరీలు మాత్రమే కాకుండా మరిన్ని ఆహార పదార్థాలను ఆరోగ్యకరమైన రీతిలో వినియోగదారులకు అందించడమే తన ముందున్న లక్ష్యం అంటోంది. ఇటీవలే తాప్సీకి సంబంధించిన వీడియోని ఓ నెటిజన్ ఇన్‌స్టాగ్రామ్లో పోస్ట్ చేయగా నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తోంది. ఇందులో బాలీవుడ్ నటి తాప్సీ కూడా ఉన్నారు. ఆమె తాప్సీ ఉపాధ్యాయ్ ఫొటోను షేర్ చేస్తూ 'కేవలం పేరు మాత్రమే కాదు. డిగ్రీ కూడా మ్యాచ్ అయింది' అనే క్యాప్షన్‌ను జోడించింది. ఇప్పటివరకు ఈ వీడియోని దాదాపు 4 లక్షల మంది లైక్ చేశారు. ❑

# కనుబొమ్మలకూ అచ్చులు !

ఆకర్షించే కళ్లు, కనుబొమ్మలూ అందంగా కనిపించాలనే ప్రతి అమ్మాయీ కోరుకుంటుంది. అందుకే చాలామంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చక్కని కనుబొమ్మల ఆకారం కోసం ఐబ్రో పెన్సిల్ వాడుతుంటారు. కానీ దానివల్ల అనుకున్నంత అందం రాకపోవచ్చు. మరైతే ఇంకేం చేయొచ్చు. అనుకునేవారికోసమే ఇప్పుడు 'ఐబ్రో స్టాంప్ స్టెన్సిల్ కిట్ మార్కెట్లోకి వచ్చింది. దీంట్లో కనుబొమ్మల్ని నల్లగా కనిపించేలా చేసే ఐబ్రో స్టాంప్‌తో పాటూ రకరకాల ఆకారాల్లో ఉండే కనుబొమ్మల అచ్చులూ ఉంటాయి. వాటిని మన కనుబొమ్మల పైన అతికించి ఐబ్రో స్టాంప్‌తో



దిద్దుకున్నామంటే సరిగ్గా ఆ తీరులోనే కనుబొమ్మలు చక్కగా కనిపించేస్తాయి. కావాలంటే ఒక్కోసారి ఒక్కోలా చాలా సులువుగా నిమిషాల్లో మన కనుబొమ్మల రూపాన్నీ మార్చేసుకోవచ్చు. అందుకే మీ మేకప్ కిట్‌లో దీన్నీ చేర్చేసుకోండి! ❑

# వంకాయ బోండా



**కావలిసినవి :**
వంకాయ-10 (కాడలు తీయకుండా గుత్తివంకాయల్లా కట్ చేసుకుని, నూనెలో దోరగా వేయించి తీసుకోవాలి)
ఉల్లిపాయ-1 ముక్కలు కట్ చేసుకోవాలి.
నువ్వులు-2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర-అర టీ స్పూన్
నిమ్మరసం- 2 టేబుల్ స్పూన్లు, కారం - 1 టీ స్పూన్, ఉప్పు-తగినంత, శనగపిండి-1 కప్పు, బియ్యపిండి-పావుకప్పు, వాము-అరటీ స్పూన్, పసుపు-చిటికెడు, తినే సోడా-కొద్దిగా, నీళ్లు-సరిపడా, నూనె-డీప్ ఫ్రైకి చాలినంత.

**తయారీ :**
- ముందుగా నువ్వులు, ఉల్లిపాయ ముక్కలు, జీలకర్ర మెత్తగా మిక్సీ పట్టుకోవాలి.
- నిమ్మరసం, అర టీ స్పూన్ కారం, కొద్దిగా ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి.
- అనంతరం ఒక బౌల్ తీసుకుని అందులో శనగపిండి, బియ్యపిండి, వాము, పసుపు, అర టీ స్పూన్ కారం, తినేసోడా, కొద్దిగా ఉప్పు వేసుకుని బాగా కలియతిప్పాలి.
- కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ పలుచగా కలుపుకోవాలి.
- ఇప్పుడు చల్లారిన వంకాయల్లో ఉల్లిపాయ మిశ్రమం పెట్టుకుని.. వాటిని శనగపిండి మిశ్రమంలో బాగా ముంచి.. నూనెలో దోరగా వేయించుకోవాలి.
- వేడి వేడిగా ఉన్నప్పుడే ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర, టొమాటో కచప్ వంటివి జోడించి తింటే భలే రుచిగా ఉంటాయి ఈ బోండాలు. ❑

## చెలిచిట్కా



పావు కప్పు వైట్ వెనిగర్‌లో గ్యాస్ బర్నర్‌ను రాత్రంతా నానబెట్టి ఉదయం స్క్రబ్బర్‌తో తోమితే నలుపుదనమంతా పోయి కొత్తదానిలా మెరుస్తుంది. ❑

# రుచికరమైన స్పూను !



కొంతమందికి ఎంత రుచికరంగా వండి పెట్టినా ఉప్పు తక్కువైందనో కారం ఎక్కువైందనో తియ్యగా లేదనో అంటుంటారు. పోతే, కొందరు ఆరోగ్యరీత్యా కాస్త చప్పగా ఉండేవీ తీపి లేనివీ తినాల్సి ఉంటుంది. కానీ అవన్నీ తక్కువగా ఉండటంతో వాటిని సరిగ్గా తినలేరు. అలాంటివాళ్లకోసమే స్పూన్‌టెక్ అనే స్టార్టప్ కంపెనీ ఓ ప్రత్యేకమైన స్పూను రూపొందించింది. ఉదాహరణకు ఉప్మానో లేదా సూప్‌నో ఈ స్పూనుతో తిన్నా తాగినా.. దానిలోపల ఉన్న ఎలక్ట్రోడ్ నాలుకమీద ఉన్న రుచిమొగ్గల్ని ప్రేరేపిస్తుంది. దాంతో తినే ఆహారంలో ఉప్పు పులునూ లేకున్నా అవన్నీ ఉన్న ఫీల్ కలుగుతుంది. స్పూనులోంచి ఆ సంకేతం నాలుకకి వెళ్లిందీ లేనిదీ తెలుసుకునేందుకు గుర్తుగా అందులోని ఎల్ఈడీ వెలుగుతుందట. దీని ప్రేరణతో వీళ్లు గ్లాసుల్నీ తయారుచేయనున్నారట. అయితే పేస్‌మేకర్లు పెట్టుకున్నవాళ్లూ మూర్ఛరోగులూ దీన్ని వాడకూడదని హెచ్చరిస్తున్నారు. ❑

# ఇంటి కుసుమాల వనం బిళ్ల గన్నేరు

పూల మొక్కలు ఉంటే ఆ పరిసరాలు ఎంతందంగా ఉంటాయో అనుకోని వారుండరు. కాలమేదైనా, మన ఇంటిని కుసుమాల వనంగా మార్చగలిగే మొక్కల్లో వింకారోజ్ ఒకటి. దీన్నెలా పెంచాలో చూద్దామా!




- తళతళా మెరిసే ఆకుపచ్చని ఆకులూ, రంగు రంగుల పూలతో మురిపించే ఈ మొక్కని మన తెలుగు గిళ్లలో బిళ్ల గన్నేరుగా పిలుస్తారు. ఇది ఎలాంటి నేలలో అయినా సులువుగా నిలదొక్కుకుంటుంది. విత్తనాలు, వేళ్లను నాటి పెంచుకోవచ్చు.
- తెలుపు, గులాబీ, ఎరుపూ, పసుపూ వంటి ఎన్నో వర్ణాల్లో దొరికే ఇది కుండీల్లోనూ చక్కగా పెరుగుతుంది. తొట్టెల్లో పెట్టి బాల్కనీల్లోనూ వేలాడదీయొచ్చు. అలానే ఇంట్లో స్థలం కాస్త ఎక్కువ ఉంటే బోర్డరు, రాక్ గార్డెన్‌లానూ మలుచుకోవచ్చు.
- ఎంతటి ఎండనైనా తట్టుకోగల ఈ మొక్క నీటి ఎద్దడిని తట్టుకోగలదు. అయితే, మొక్కలు ఎక్కువగా పూలు పూయాలంటే ఎరువులు క్రమం తప్పక వేయాలి. ముఖ్యంగా నెలకోసారి ఎన్‌పికె సమాన నిష్పత్తిలో ఉండే ఎరువుని నీళ్లలో కలిపి అందిస్తే సరి. బోలెడు పూలు పూస్తాయి. ❑

# వారితో మెలిగే తీరును బట్టే ప్రవర్తన

కొంత మంది తల్లులు పక్కవారి పిల్లలను చూసి ఆశ్చర్యపోతుంది. తల్లిదండ్రులతో ఆ చిన్నారుల ప్రవర్తన చూడముచ్చటగా ఉంది. తమ పిల్లలు ఇందుకు భిన్నంగా ఉండటానికి కారణం తెలియక బాధపడతారు. చిన్నారులతో పెద్దవాళ్లు మెలిగే తీరుని బట్టే వారి ప్రవర్తన ఉంటుందంటున్నారు నిపుణులు. వారితో ఎలా ఉండకూడదో చెబుతున్నారు.

కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల బొమ్మలు కాస్త పాడైతే చాలు, వెంటనే కొత్తది కొనుక్కుందామని చెబుతారు. దీంతో ఆ చిన్నారులు తమ బొమ్మ కొంచెం విరిగినా చాలు. వెంటనే చెత్తబుట్టలోకి విసిరేసి, అమ్మా నాన్న మరొకటి కొనస్తారు కదా అనుకుంటారు. ఇది సరైన పద్ధతి కాదు. పిల్లలకు బొమ్మలిచ్చినప్పుడు జాగ్రత్తగా ఉంచుకోవాల్సిన బాధ్యత వారికే అప్పజెప్పాలి. ఆ బొమ్మ విలువ తెలియజెప్పాలి. ఆటల్లో కొంచెం విరిగినా దాన్ని తిరిగి సరిచేసుకోవడం నేర్పాలి. పాడైన వెంటనే కొత్తది లేదా నాలుగురోజులకే బోర్ కొట్టి కొత్త బొమ్మ అడిగే అలవాటును పిల్లలకు త్వరగా రానివ్వకూడదు.



**బాధ్యత వారిదే..** స్కూల్‌లో హోంవర్క్ మితిమీరి ఉందంటూ తల్లిదండ్రులు వాటిని పూర్తిచేయకూడదు. వీలైతే పక్కనే ఉండి పిల్లలను ప్రోత్సహిస్తూ వారి సందేహాలు తీర్చాలి. లేదంటే కష్టం నుంచి పొందే సత్ఫలితాల విలువ వారికి తెలియదు. అలాగే ఇంట్లో అందరూ కూర్చుని టివి చూస్తూ అక్కడే పిల్లలను హోంవర్క్ చేయడానికి అనుమతించకూడదు. ఏకాగ్రతగా చదివే అలవాటును వారు ఎప్పటికీ అలవరచుకోలేరు. దీంతోపాటు వారు ఇంట్లో ఏదోమూల నిర్లక్ష్యంగా విసిరేసిన స్కూల్ బెల్ట్, ఐడి కార్డు, పెన్సిల్ వంటి వస్తువులను తల్లిదండ్రులు వెతక్కూడదు. వారినే కనిపెట్టమనాలి. అప్పుడే తీసిన వస్తువు తీసిన చోట పెట్టే క్రమశిక్షణ వారికొస్తుంది.

**పోలికొద్దు...** తోటిపిల్లల బొమ్మలు, వస్తువులు, దుస్తులు వంటివి తమకూ కావాలని కొందరు మారాం చేస్తుంటారు. దాన్ని ప్రోత్సహించకూడదు. ఇతరులతో పోల్చి జీవించడం సరైనది కాదని చిన్నప్పటి నుంచి అవగాహన కలిగించాలి. ఎవరి స్థాయి వారిదనే ఆలోచన వారిలో ఉండాలి. నగదు వృథా చేయడంకన్నా, కనీస అవసరాలకు ప్రాముఖ్యతనిచ్చి, ఆ తర్వాత చేసే పొదుపు అత్యవసరానికి ఎలా ఉపయోగపడుతుందో చెప్పాలి. లేదంటే పిల్లల్లో పొదుపు గురించి అవగాహన పెరగదు. ❑

# మౌనం



భానుమతి, దుర్యోధనుని పట్ట మహిషి. భర్త అంటే అపూర్వ ప్రేమానురాగాలు కలది. భర్త ఏమి చెప్పినా చేయాలి అనే మానసత్వం కలది. ఆయన తప్పుచేస్తున్నాడా, తప్పుచేయలేదా అనేది పరిగణలోకి తీసుకోదు. రారాజు మాటకు విలువ ఇవ్వాలి అనుకునేది. మంచిదే కానీ భర్త చేసే కొన్ని పనులను వెనకేసుకు రావడం ఆమె చేసిన పెద్ద తప్పిదం. కురు, పాండవులు సరదాగా ఆడే జూదం లయ తప్పి ఆస్తులు పంచుకునే వరకు వెళ్లింది. అదే దుర్యోధనునికి కావాల్సింది. దీనికి తోడుగా శకుని జత కలవడంతో జూదం పరాకాష్టకు చేరింది. ఫలితమే పాండవులు జూదంలో ఓడిపోవడం. ఇంకా గెలవడానికి అవకాశం ఉంది అని శకుని చెబుతుండగా, ధర్మరాజు ఆశ్చర్యంగా చూశాడు. దుర్యోధనుడు మీసం మెలేశాడు. అదృష్టం ఏ రూపాన వస్తుందో చెప్పలేం అల్లుడు అంటూ గడ్డం దువ్వాడు పోయిన ఆస్తులు రావొచ్చు. ఇంకా విలువైనదే మీ దగ్గర ఉంది. పాండవులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. అదే అల్లుడు ద్రౌపదిని పణంగా పెట్టండి అన్నాడు. ఆవేశపడ్డారు పాండవులు ఆ సమయంలో దుర్యోధనుని చూడలేక సరే అని ద్రౌపదిని జూదంలో పణంగా పెట్టాడు ధర్మజుడు. ఎవరూ ఊహించని ఫలితం వచ్చింది. పాండవులు ఓడారు. కౌరవులు జయ జయ ధ్వనులు చేశారు. వెంటనే రారాజు, ఆమె జూదంలో ఓడింది. వెంటనే ఈ సభకు తీసుకురండీ అని దుషాసనుని అజ్ఞాపించాడు. వాడు మీసం మేలేసి వెళ్లాడు. ఆ సమయంలో ద్రౌపది. భానుమతితో సంభాషిస్తోంది. ఆమె బాగోగులు అడుగుతోంది. ఇద్దరూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో వచ్చిన దుషాసనుడు, భానుమతిని గౌరవించినా, అదే గౌరవం ద్రౌపదికి ఇవ్వలేదు రారాజు దుర్యోధనుడు నిన్ను సభకు రమ్మన్నాడు అని నిర్లక్షముగా జవాబుయిచ్చాడు. ఆ సమయంలో భానుమతి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం విచారకరం. అప్పుడు భానుమతి వాడిని నిలువరించి ఉంటే బాగుండేది. రారాజు దుర్యోధనుడు అనే మాట దగ్గర ఆగిపోయింది. అదే ఆమె చేసిన తప్పు అంటే భర్త చేసిన తప్పు ఆమె ఖండించ లేకపోయింది. సాటి స్త్రీ, మరియు బంధువు అయిన ద్రౌపది పక్షంగా భానుమతి నోరు మెదపలేదు. ఎంత భర్తపైన ప్రేమ ఉన్న దుర్యోధనుని నివారించపోవడం శోచనీయం అదే దుర్యోధనుని పతనానికి నాంది అయింది.

\- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# పంజాబ్‌కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు



## ఆరువికెట్ల తేడాతో కింగ్స్ ఓటమి

**మొహాలి:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా మొహాలిలో జరిగిన 16వ మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్యచివరి రెండు బంతులవరకూ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ చివరకు గుజరాత్‌టైటాన్స్‌దే పైచేయి అయింది. మ్యాచ్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 154 పరుగులుచేసి లక్ష్యం సాధించింది.ఆరువికెట్ల తేడాతో ఒక బంతి మిగిలి ఉండగానే గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ విజేతగా నిలిచింది. కాగా ఈసీజన్‌లో రెండోమ్యాచ్‌లో కూడా పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు నిరాశపరిచారు. పంజాబ్‌కింగ్స్‌టీమ్ 8 వికెట్లనష్టానికి 153పరుగులుచేసింది.

మాత్యూషార్ట్ 36పరుగులుచేసి టాప్ స్కోరరుగా నిలిచాడు. గుజరాత్ బైలర్లు మోహిత్‌శర్మ రెండు, మహ్మద్‌షమీ, జాషువా లిటిల్, అల్జారీజోసెఫ్, రషీద్‌ఖాన్‌లు తలోక వికెట్‌తీసారు. గుజరాత్ జట్టు ముందు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో పంజాబ్ బ్యాటింగ్‌చేపట్టింది. ఓపెనర్ ప్రభ సిమ్రాన్ వికెట్ ఆరంభంలోనే నష్టపోయింది. శిఖర్‌ధావన్ ఎనిమిది పరుగులకే ఔట్ అయ్యాడు .మాథ్యూషార్ట్, భానుక రాజపక్సె కాసేపు వికెట్లపతనాన్ని కట్టడిచేసారు. అయినా వేగం పెంచలేకపోయారు. తర్వాత వచ్చిన జితేశ్‌శర్మ 25, శామ్‌కరన్ 22, షారూక్‌ఖాన్ 22 కూడా చాలాసేపుక్రీజులో నిలిచినా నిలదొక్కుకోలేకపోయారు. దాంతో పంజాబ్‌టీమ్ 153పరుగులకే పరిమితం అయింది. ఇక గుజరాత్‌జట్టులో గిల్ 49 బంతుల్లో 67 పరుగులుచేసాడు.

వృద్ధిమాన్‌సాహా 19 బంతుల్లో 30 పరుగులుచేయగా సాయిసుదర్శన్ 20 బంతుల్లో 19 పరుగులుచేసాడు. డేవిడ్ మిల్లర్ 18 బంతుల్లో 17 పరుగులు నాటౌట్‌గారాణించారు. పంజాబ్‌బౌలర్లలో అర్షదీప్, కగిసో రబాడా, హార్‌ప్రీత్ తలా ఓ వికెట్‌తీసారు. గుజరాత్ టైటాన్స్‌కు ఇది మూడో విజయం అయితే పంజాబ్ కింగ్స్‌కు రెండో ఓటమి. చివరి ఓవర్‌లో శామ్‌కర్రన్ టెన్షన్ పెట్టినా రాహుల్ తెవాటియా అద్భుతబౌండరీతో గుజరాత్‌కు విజయం అందించాడు.



# సన్‌రైజర్స్ వర్సెస్ కెకెఆర్

## నేడు ఈడెన్ గార్డెన్స్‌లో ఆసక్తికరపోరు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023సీజన్‌లో రెండు వరుస ఓటముల తర్వాత తొలివిజయాన్ని అందుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. శుక్రవారం కోల్‌కత్తాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో పోటీపడుతోంది. పంజాబ్‌కింగ్స్‌తో గత మ్యాచ్‌లో మంచి విజయం సాధించింది. మరోవైపు ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్‌లను ఓడించిన కెకెఆర్ జట్టు రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. ఇరుజట్లమధ్య శుక్రవారం హోరాహోరీపోరు జరుగుతుంది. మరో థ్రిల్లింగ్ మ్యాచ్ అభిమానులను కనువిందుచేస్తోంది. ఈడెన్‌గార్డెన్స్ పిచ్ కండిషన్స్ ఆధారంగా సన్ రైజర్స్ హైదరాబాద్ కాంబినేషన్‌లో స్వల్పమార్పులుచోటుచేసుకున్నాయి. పంజాబ్‌కింగ్స్ మ్యాచ్‌లో నలుగురు పేసర్లతో దిగిన సన్‌రైజర్స్ కెకెఆర్‌తో మరో ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగనుంది. ఆదిల్ రషీద్‌జట్టులోకి రానున్నాడు. 13.5 కోట్లతో కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ నిరాశపరుస్తుండటంతో జట్టు పక్కనపెట్టే అవకాశం ఉంది. పేసర్లు మార్కో జాన్సెన్; నటరాజన్‌లలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. ఆదిల్‌రషీద్ జట్టులోకి వస్తాడు. అబ్దుల్ సమద్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడుకోనున్నారు. పంజాబ్‌తో అదరగొట్టిన మయాంక్ మార్కండే తన స్థానం నిలబెట్టుకోనున్నాడు. తుదిజట్టులో మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్/అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్‌క్రమ్, హెన్రీచ్ క్లాసెన్, వాషింగ్టన్‌సుందర్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ మార్కండే, అబ్దుల్ రషీద్, ఉమ్రాన్ మాలిక్,టి నటరాజన్/ మార్కో జాన్సెన్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్‌సమద్ నిలిచాడు.

# నా ఫేవరెట్ హీరో ధోనీ: సల్మాన్‌ఖాన్



**ముంబయి:** భారత్‌లోక్రికెట్‌కు ఉన్న కేజు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఫేవరేట్ క్రికెటర్‌ను దేవుడిలా కొలుస్తారు. నచ్చిన ఆటగాడు సిక్సర్‌కొడితే తామే బాదేసినట్లుగా ఫీల్ అవుతారు. అంతలా వాళ్లపై అభిమానాన్ని నరనరాన జీర్ణించుకుంటారు. క్రికెటర్లను ఆరాధించే వారిలో సినిమా స్టార్లూ తక్కువేమీ కాదు. మ్యాచ్‌జరుగుతుంటే మైదానంలో సందడిచేసిన సందర్భాలున్నాయి. తాజాగా బాలివుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ తన ఫేవరేట్ ఆటగాడు ఎంఎస్‌దోనీ అని చెప్పేసాడు. ఈవారం చివరిలో సల్మాన్ తన అభిమానులను ఎంటర్‌టైన్ చేయడానిక ఇస్టార్‌స్పోర్ట్స్ చానల్‌కు అతిథిగా వస్తున్నారంటూ సోషల్‌మీడియాలో విడియో వైరల్ అయింది. అందులో సల్మాన్‌ఖాన్ కొద్దిమంది చిన్నారులతో ముచ్చటిస్తున్నాడు. ఉత్తరభారతంనుంచి ఓవ్యక్తి దక్షిణభారత దేశానికి వచ్చి చెన్నై జట్టు కెప్టెన్‌గా చేస్తున్నాడు అని సల్మాన్ అన్నాడు. ఇంతలో అందులో ఓ అబ్బాయి ఎంఎస్‌దోనీ అంటూ అరిచాడు. దీనికి సమాధానం అవును అతడే నా ఫేవరేట్ అంటూ సమాధానమిచ్చాడు. కాగా చెన్నై చేపాక్‌లో జరిగిన మ్యాచ్‌లో విజయానికి చేరువగా వచ్చిన చెన్నై కేవలం మూడు పరుగుల తేడాతోనే ఓడిపోవడం ఆజట్టు అభిమానులను తీవ్ర భావోద్వేగానికి లోనయ్యేలాచేసింది. చివరి బంతివరకూ పోరాడిన ధోనీ చివరి బంతికి సిక్స్ కొట్టలేకపోవడంతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# పాకిస్థాన్‌లో నరకం అనుభవించా

## ఐపిఎల్ కామెంటేటర్ సైమన్ డౌల్



**ముంబయి:** పాకిస్థాన్‌లో ఉన్నంతకాలం జైలులో ఉన్నట్లు భావించానని, కనీసం ఫుడ్‌కూడా దొరికేది కాదని ప్రముఖ క్రికెట్ కామెంటేటర్ సైమన్‌డౌల్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లో కామెంటేటర్‌గా పనిచేసిన డౌల్ ఇపుడు ఐపిఎల్‌లో కూడా చేస్తున్నాడు. ఈక్రమంలోనే తనకు పాక్‌లో ఎదురైన భయంకరమైన అనుభవాలు గుర్తుచేసు కున్నాడు. పెషావర్ జల్మీ టీమ్‌కు పాక్‌స్టార్ క్రికెటర్ బాబర్ ఆజమ్ కెప్టెన్‌గా ఉన్నాడు. క్వెట్టా గ్లాడియేటర్స్‌తో జరిగినమ్యాచ్‌లో బాబర్ సెంచరీతో చెలరేగాడు. కానీ 83 పరుగులనుంచి 100 పరుగులకు చేరుకోడానికి 14 బంతులు తీసుకున్నాడు. దీన్నే కామెంటరీ చెపుతున్న డౌల్ ఎత్తిచూపిం చాడు. వ్యక్తిగత మైలురాళ్లకోసం ఆడటం కరెక్ట్‌కాదన్నాడు. దీనితో బాబర్ అభిమానులు డౌల్‌పై మండిపడ్డారు. డౌల్‌బసచేసిన హోటల్‌ముందు బాబర్‌ఫ్యాన్స్ కాపు కాసారని చెప్పాడు. దీనితో తాను బయటకేరాలేదని, పాకిస్థాన్‌లో బతకడం జైలు జీవితంలా అనిపించిం దన్నాడు. ఏదోజైల్‌లో ఉన్నట్లు ఫీలయ్యా. కొన్నిరోజులైతే ఏమీ తినకుండా గదిలోనే ఉండిపోవాల్సి వచ్చేది. మెంటల్‌గా టార్చర్ అనుభవించానని, దేవుడి దయవల్ల ఎలాగోలా అక్కడినుంచి తప్పించుకోగలిగానని డౌల్ అన్నాడు. టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లీని కూడా డౌల్ ఇలాగే విమర్శించిన సంగతి తెలిసిందే. సెంచరీలు గొప్పవే, గణాంకాలుకూడా మంచివే కానీ అన్నింటికన్నా ముందు జట్టుముఖ్యం కావాలని బాబర్‌కు చురకలువేయడంతో ఆతని ఫ్యాన్స్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. హోటల్‌వద్ద కాపుకాసి కొట్టాలని కూడా నిర్ణయించుకోవడంతో భారీ భద్రత ఏర్పాటుచేయాల్సి వచ్చింది.

# టీమిండియా క్రికెటర్లపై

# బీహార్‌కోర్టులో 'పిల్'!



**పాట్నా:** టీమిండియా క్రికెటర్లు రోహిత్‌శర్మ, హార్ధిక్ పాండ్యలతోపాటు బిసిసిఐ మాజీ బాస్ సౌరబ్‌గంగూలీ, బాలివుడ్‌నటుడు అమీర్‌ఖాన్ తదితరులపై బీహార్‌కు చెందిన సామాజిక కార్యకర్త హాష్మీ ముజఫరాపూర్ జిల్లా కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసాడు. వీరంతా ఐపిఎల్‌కు సంబందించిన ఆన్‌లైన్‌గేమ్‌ప్రమోషన్లలో పాల్గొనడం వల్ల గ్యాంబ్లింగ్‌ను ప్రోత్సహించినవారయ్యారని హాష్మీ ఆరోపించారు. ఈ సెలబ్రిటీలు ఆకర్షణీయమైన బహుమతులతో దేశంలోని యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనివల్ల ప్రజలుముఖ్యంగా యువత జూదానికి బానిసలైపోతున్నారని, హాష్మీ తన పిటిషన్‌లోపేర్కొన్నారు. ఎంతో బాధ్యతగా ఉంటూ దేశానికి ఆదర్శంగా ఉండాల్సినవీరు తమను తాము జూదంలో భాగంచేసుకుని యువతకు చెడు సందేశం పంపిస్తున్నారని వాదించారు. ఇలాచేయడంవల్ల దేశయువత భవిష్యత్తును నాశనంచేయడమేనని అన్నారు. హాష్మీదాఖలుచేసిన ఈపిల్‌పై కోర్టు ఈనెల 22న విచారణచేపట్టనుంది. హాష్మీ గతంలోకూడా పలువురుప్రముఖులపై పిల్‌లు దాఖలుచేసారు.

# క్రెడిట్ స్యూయిస్-యుబిఎస్ డీల్‌పై స్విస్ చట్టసభలో పోలింగ్



**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల ఏర్పడిన బ్యాంకింగ్ సంక్షోభం ప్రపంచాన్ని కుదిపేసిన విషయం విదితమే. ఈ ఆపద నుంచి గట్టెక్కడానికి ఇబ్బం దుల్లో ఉన్న క్రెడిట్ స్యూయిస్ బ్యాంకును యుబిఎస్‌లో విలీనం చేసేందుకు స్విస్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే తాజాగా ఈ వ్యవహారంపై ఆ దేశ పార్ల మెంటులో చర్చ జరిగింది. అందులో నిర్వహించిన ఓటింగ్ ఫలితాలు ఆర్థికవేత్తలను షాక్‌కి గురిచేశాయి. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న క్రెడిట్ స్యూయిస్‌ని యుబిఎస్ కొనుగోలు చేయడానికి స్విట్జర్లాంగ్ పార్లమెంట్ దిగువసభ తిరస్కరించింది. 100 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు విలువైన ప్రభుత్వ ఒప్పందాన్ని సభ్యులు వ్యతిరేకించారు. అయితే ప్రభుత్వం నిర్ణయం ఎమర్జెన్సీ యాక్టు ప్రకారం కుదిరిన ఒప్పందం కావడంతో ఈ ప్రక్రియ కేవలం లాంఛన ప్రాయంగా మిగలడం విశేషం. అత్యవసర చట్టం ద్వారా నగదు చెల్లించడానికి స్విస్ ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించింది. యార్చి 19న ఫైనల్ చేసిన క్రెడిట్ స్యూయిస్ టేకోవర్‌పై ఈ నిర్ణయం ఏమాత్రం ప్రభావం చూపదు అని ఓటింగ్ తర్వాత ఆ దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయాన్ని తిరస్కరిం చడం, మార్కెట్‌లో చెడు సంకేతాన్ని చూపుతుం దని పేర్కొంది. ఈ డీల్‌కు ఎగువసభ సవరణలు ప్రతిపాదించడంతో ప్రస్తుతం దిగువ సభకు వచ్చింది.

# 78% కొత్త కొలువులు తగ్గించిన టిసిఎస్

**ముంబై, ఏప్రిల్ 13:** దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన విషయం విదితమే. అయితే మార్కెట్ అంచనాలను ఐటి సంస్థ అందుకోలేకపోవడంతో గురువారం మార్కెట్లో షేర్లు నష్టాలను చవిచూశాయి. తాజాగా కంపెనీ విడుదల చేసిన వివరాల ప్రకారం, 2023 చివరి త్రైమాసికంలో 14.7శాతం పెరిగి రూ.11,392 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే కాలంలో నివేదించబడిన రూ.9,926



కోట్లతో పోలిస్తే లాభాలు పెరిగాయి. మూడో త్రైమాసికంలో లాభాలు 10,883 కోట్ల రూపాయల కంటే నాలుగో త్రైమాసికంలో 4.7శాతం అధికంగా నమోదైంది. 2023లో టిసిఎస్ 22,600 మంది ఉద్యోగులను చేర్చుకుంది. ఇది అంతకుముందు యేడాది నియామకాల కంటే చాలా తక్కువగా నమోదయ్యాయి. మార్చి 31, 2023 నాటికి కంపెనీ హెడ్‌కౌంట్, 6,14,795గా ఉంది. 2015 ఆర్థిక సంవత్సరం తర్వాత కొత్త నియామకాలు ఇంత భారీ సంఖ్యలో తక్కువగా నమోదు కావడం ఇదే తొలిసారి. 2021లో నికర ప్రాతిపదికన 40,185 మంది ఉద్యోగులను, 2020లో 24,179, 2019లో 29,287 మంది ఉద్యోగులను కంపెనీ నియమించుకుంది. దేశీయ ఐటి రంగంతో పాటు అంతర్జాతీయంగా కంపెనీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో టిసిఎస్ 35,209 మంది ఉద్యోగులను చేర్చుకుంది. టిసిఎస్ 2023లో 14,136 మంది ఉద్యోగులను, రెండవ త్రైమాసికంలో 9,840 మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంది. మూడవ త్రైమాసికంలో 2,197 మంది ఉద్యోగులు తగ్గగా, నాలుగవ త్రైమాసికంలో 821 మంది పెరిగారు. నాలుగో త్రైమాసికంలో అట్రిషన్ రేటు 20.1 శాతంగా నమోదైంది. దీనికి ముందు త్రైమాసికంలో ఉద్యోగుల రాజీనామాల రేటు 21.3శాతంగా ఉంది.

# వ్యాపారులకు కొత్త జిఎస్‌టి రూల్స్..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను విషయంలో కొత్త నిబంధనలను ప్రకటించింది. ప్రస్తుతం రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపారాలు తమ ఎలక్ట్రానిక్ ఇన్‌వాయిస్‌లను ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌కి మే 1 నుంచి ఏడు రోజుల్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. టాక్స్ పేయర్లకు జిఎస్‌టి నెట్‌వర్క్ తాజాగా నిబంధనలను మార్చింది. దీని ప్రకారం పాత ఇన్‌వాయిస్‌లను ఇ-ఇన్‌వాయిస్ ఐఆర్‌పి పోర్టల్‌లలో పన్ను చెల్లింపుల కోసం అప్‌లోడ్ చేసేందుకు కాల పరిమితి పెట్టాలని నిర్ణయించింది. అయితే ఈ రూల్స్ రూ.100 కోట్లు లేదా అంత కంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన వ్యాపారులకు వర్తించనున్నాయి. సకాలంలో ఇన్‌వాయిస్‌లను రిపోర్టింగ్ చేసేందుకు 7 రోజులను గడువుగా జిఎస్‌టిఎన్ నిర్ణయించినట్లు ప్రకటించింది. అంటే ఏడు రోజుల కంటే పాత ఇన్‌వాయిస్‌లను గడువు తర్వాత అప్‌లోడ్ చేయడం ఇకపై కుదరదని వ్యాపారులు గుర్తుంచుకోవాలి. ఈ కొత్త ఫార్మాట్ మే 1, 2023 నుంచి అమలు చేయబడుతుంది. అయితే డెబిట్/క్రెడిట్ నోట్‌లను నివేదించడంలో సమయ పరిమితి ఉండదు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం సమయంలో భారీ నష్టాలోకి జారుకున్నాయి. ఎట్టకేలకు కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో చివరికి సెన్సెక్స్ 38 పాయింట్లు లాభపడి 60,431 పాయింట్లకు చేరకోగా, నిఫ్టీ 16 పాయింట్లు పుంజుకొని 17,828 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఎనిమిది రోజుల వరుస లాభాలను ఇన్వెస్టర్లు గురువారం స్వీకరించారు. ఇండస్ ఇండ్ బ్యాంకు 3.15శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 1.74శాతం, యాక్సిస్ బ్యాంకు 1.62శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.46శాతం, కోటాక్ మహీంద్రా బ్యాంకు 1.41 శాతం చొప్పున పుంజుకున్నాయి. ఇన్ఫోసిస్ 2.79శాతం, టెక్ మహీంద్రా 2.13శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2.09శాతం, ఎన్‌టిపిసి 1.62శాతం, టిసిఎస్ 1.61శాతం చొప్పున క్షీణించాయి. మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను అవాంటెల్ ఈ రోజు ప్రకటించింది. నికర లాభాలు రూ.6.08 నుంచి 9.69 కోట్ల రూపాయలకు పెరిగాయి. దీంతో ఈ షేరు 6.76శాతం పెరిగి 496.00 రూపాయల వద్ద నిలిచింది. షేర్ల విభజనపై వరుణ్ బెవరేజెస్ మే 2న భేటీ కానుంది. దీంతో గురువారం ఈ షేరు 1.48శాతం క్షీణించి 1,426 రూపాయల వద్ద ముగిసింది.




# టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్

**ముంబై, ఏప్రిల్ 13:** గడచిన ఆర్థిక సంవత్సరం దేశంలో ప్యాసింజర్ వాహనాల విక్రయాల్లో మంచి వృద్ధి నమోదైంది. ఈ రంగంలోని కంపెనీలను వేధించిన చిప్ కొరత తగ్గడం, స్పోర్ట్ యుటిలిటీ వెహికల్స్ కోసం డిమాండ్ పెరగడం ప్రధాన కారణంగా ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటో మొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ డేటా వెల్లడించింది. ఈ కారణంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు ఏకంగా 26.7 శాతం పెరిగాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో హోల్‌సేల్ ప్యాసింజర్ వాహనాల వాల్యూమ్ 3.9మిలియన్ యూనిట్లుగా నమోదయ్యాయి. ఈ సంఖ్య గత యేడాది 3.1 మిలియన్ యూనిట్లుగా ఉన్నాయి. ఈ క్రమంలో మార్చిలో 3.61లక్షల యూనిట్లు తయారు కాగా, వాటిలో 2.92 లక్షల యూనిట్లు దేశీయంగానే మార్చిలో అమ్ముడయ్యాయి. ప్రధానంగా దేశీయ మార్కెట్లో



మారుతీసుజుకీ, హ్యుండాయ్, టాటా మోటార్స్ కంపెనీలు అత్యధికంగా కార్లను సప్లై చేశాయి. అమ్మకాలపరంగా మారుతీసుజుకీ, హ్యుండాయ్ కంపెనీలు మొదటి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఎఫ్ఎడిఎ డేటా ప్రకారం టూవీలర్లు 12శాతం, త్రీవీలర్లు 69శాతం, ప్యాసింజర్ వాహనాలు 14శాతం, వాణిజ్య వాహనాలు 10 శాతం చొప్పున అమ్మకాల వృద్ధిని నమోదుచేశాయి. ట్రాక్టర్లు మాత్రమే 4శాతం అమ్మకాల వృద్ధిని నమోదు చేశాయి.

# గూగుల్‌లో మరిన్ని తొలగింపులు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఖర్చుల్ని తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించడం అనివార్యమవుతోంది. ఇప్పటికే టెక్ దిగ్గజం గూగుల్ 12వేల మందిని జనవరిలో ఇంటికి పంపింది. అయినా పరిస్థితులు ఇంకా చక్కబడిన సూచనలు కనిపించడం లేదు. దీంతో మరింత మంది ఉద్యోగులను తీసివేసేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా కంపెనీ సిఇఒ సుందర్ పిచాయ్ ఒక ఇంటర్వ్యూలో ఆ దిశగా సంకేతాలిచ్చారు. కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్ బార్డ్, జీమెయిల్, గూగుల్ డాక్స్‌పై కీలక ప్రాజెక్టులు కొనసాగుతున్నట్లు పిచాయ్ తెలిపారు. వీటిలో ఇంకా చాలా పని చేయాల్సి ఉందన్నారు. వాటిలో ఉన్న అవకాశాలకు తాము ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే తమ సిబ్బందిని అధిక ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్టుల్లోకి తరలిస్తు న్నామని పేర్కొన్నారు. కంపెనీ లో జరుగుతున్న ప్రతి పనిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఖర్చులను పునఃసమీక్షించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ఫలితంగా



కంపెనీ సామర్థ్యాన్ని మరో 20 శాతం పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన వ్యాఖ్యల్ని బట్టి చూస్తే త్వరలో గూగుల్ మరికొంత మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కంపెనీ ఉద్యోగుల్లో ఆరు శాతానికి సమానమైన 12వేల మందిని గూగుల్ జనవరిలో తొలగించింది. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో సుందర్ పిచాయ్ వెల్లడించారు.

# వాణిజ్యం

## సెబీకి ఇకపై కొత్త లోగో

**ముంబై, ఏప్రిల్ 13:** దేశవ్యాప్తంగాఉన్న పలు ఆర్థిక మార్కెట్లను నియంత్రించే సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి). పెట్టుబడిదారుల సంపదను పరిరక్షించడం, మార్కెట్ల నిర్వహణ సవ్యంగా సాగేలా చేయడం దీని విధి. ఏప్రిల్ 12, 1988న సెక్యూరిటీస్, కమోడిటీస్‌ను నియంత్రించడానికి సెబీని ఏర్పాటు చేశారు. ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలో కార్యకలాపాలు నిర్వహి

SEBI
भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

స్తూ ఉంటుంది. 35వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశీయ కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ తన కొత్త లోగోను ఆవిష్కరించింది. ముంబైలోని దాని ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. సంస్థకు చెందిన మాజీ చైర్మన్లు, సభ్యులతో పాటు ప్రస్తుత సిబ్బంది సమక్షంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. సెబి చైర్ పర్సన్ శ్రీమతి మధబి పూరీ బుచ్ చేతుల మీదుగా లోగో విడుదలైంది. సెబి సంప్రదాయాలు, న్యూ డేటా, సాంకేతిక ఆధారిత విధానాల విశిష్ట కలయికతో కొత్తలోగోను రూపొందించినట్లు చైర్‌పర్సన్ మధబి పూరీ బుచ్ తెలిపారు. అభివృద్ధి, సెక్యూరిటీస్ మార్కెట్, పెట్టుబడిదారుల భద్రతకు సమాన ప్రాతినిధ్యం ఇస్తూ, సంస్థ విధానాన్ని ప్రతిబింబించేలా చూస్తుందని వెల్లడించారు. సంప్రదాయ నీలి రంగులు పాలెట్‌తో, ఆధునిక భారత్ ఆకాంక్షకు ప్రాముఖ్యత ఇచ్చేలా ఉంటుందన్నారు. మూలధన నిర్మాణం, నిర్వహణ ద్వారా ఆర్థికవృద్ధికి ఊతమివ్వడం తన ప్రథమ కర్తవ్యమని సెబి ఓ ప్రకటనలో తెలిపింది. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం నిరంతరం నిబద్ధతతో పనిచేస్తున్నట్లుచెప్పింది. డేటా పవర్‌ని గుర్తిస్తూ, విధాన రూపకల్పనలో మెరుగ్గా వినియోగించు కోవడానికి యత్నిస్తున్నట్లు వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.